01-08-2026 శనివారం

ESTD: 1999 www.voodayam.com





# వుదయం





ఖమ్మం 24-08-2026 సోమవారం సంపుటి : 13 | సంచిక : 268 SINCE 27 YEARS CIRCULATED TELUGU DAILY రూ. 1.00 | పేజీలు : 12 VOODAYAM Telugu DAily

Simultaneously published from Khammam, Hyderabad, Adilabad, Karimnagar, Guntur & Warangal Follow us on

# తెలంగాణ అభివృద్ధిని ప్రపంచానికి చాటండి




**లండన్:** రాష్ట్ర అభివృద్ధిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'తెలంగాణ రైజింగ్' లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు ప్రవాసులకు పిలుపునిచ్చారు. లండన్ పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం స్థానిక తెలుగు సంఘాల ప్రతినిధులు, ఎన్ఆర్ఐలతో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ భవిష్యత్ ప్రగతి ప్రణాళికలు, రాష్ట్రంలో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రవాసులతో వారు సుదీర్ఘంగా చర్చించారు. తెలుగు సమాజ ప్రతినిధులతో ఎంతో ఆత్మీయంగా ముచ్చటించిన ముఖ్యమంత్రి, రాష్ట్ర పురోగతిలో ఎన్ఆర్ఐలు క్రియాశీలక భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. 'తెలంగాణ రైజింగ్' ఆశయాలను విదేశాల్లో బలంగా తీసుకెళ్తూ, మన రాష్ట్రానికి ప్రతినిధులుగా, బ్రాండ్ అంబాసిడర్లుగా నిలవాలని ఈ సందర్భంగా సీఎం కోరారు.

## అధికారుల బృందం పయనం

**హైదరాబాద్, ఆగస్టు 23 (వుదయం) :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు కేంద్ర విదేశాంగ శాఖ అనుమతి నిరాకరించడం రాజకీయంగా పెద్ద దుమారమే రేపుతోంది. ముఖ్యమంత్రి హోదాకు, పర్యటన ఉద్దేశానికి తగిన రీతిలో ప్రణాళికలు లేవన్న కారణంతో కేంద్రం రాజకీయ అనుమతి నిరాకరించడంతో ఈ పర్యటన రద్దయింది. విదేశీ విద్యాసంస్థలతో భాగస్వామ్యాలు, పెట్టుబడుల సేకరణే లక్ష్యంగా ప్రతిష్టాత్మక హార్వర్డ్, ఎంఐటీ, నార్త్‌ఈస్టర్న్, వర్జీనియా టెక్ వర్సిటీల ప్రతినిధులతో నిర్వహించాల్సిన సమావేశాలు సీఎం పర్యటన రద్దుతో నిలిచిపోయాయి. అయితే, ఇదివరకే ఖరారైన షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర అధికారుల ఉన్నతస్థాయి బృందం మాత్రం ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అమెరికా వెళ్లనుంది. కాగా, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (IOC) అమెరికా విభాగం తీవ్రంగా ఖండించింది. బిజెపి పాలిత గుజరాత్ ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, తెలంగాణ సీఎంకు అనుమతి నిరాకరించడం కేంద్రం యొక్క స్పష్టమైన ద్వంద్వ వైఖరికి నిదర్శనమని మండిపడింది. రాష్ట్ర ప్రగతి, యువత భవిష్యత్తు, విద్యా ఆవిష్కరణలు మరియు పెట్టుబడులకు సంబంధించిన పర్యటనలను రాజకీయ కోణంలో చూడటం సరైన పద్ధతి కాదని హితవు పలికింది. ఇటువంటి నిర్ణయాలు తెలంగాణకు వచ్చే అంతర్జాతీయ పెట్టుబడులపై, విద్యా భాగస్వామ్య అవకాశాలపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఐఓసీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది.

# భారత అంతరిక్ష విప్లవంలో ప్రైవేట్ భాగస్వామ్యం

### భారత్‌ను గ్లోబల్ స్పేస్ క్యారిక్యులమ్ హబ్‌గా మార్చండి
### అంతరిక్ష రంగంలో టాలెంట్, మేధస్సుకు కొదవలేదు
### నయా రికార్డుల దిశగా మన స్టార్టప్‌లు
### స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలతో ప్రధాని కీలక భేటీ



**న్యూఢిల్లీ, ఆగస్టు 23 (ఎఎంఎస్) :** అంతరిక్ష రంగంలో కెరీర్ నిర్మించుకోవాలనుకునే ప్రపంచవ్యాప్త యువతకు భారతదేశం ప్రధాన గమ్యస్థానంగా మారాలని ప్రధాని నరేంద్ర మోదీ స్పేస్ స్టార్టప్ వ్యవస్థాపకులకు పిలుపునిచ్చారు. అంతరిక్ష రంగంలో భారత్‌కు ఉన్న తక్కువ ఖర్చు, అపారమైన మానవ వనరులు, స్థిరమైన విధానాలను ఉపయోగించుకుని ప్రపంచ స్థాయి నాయకత్వాన్ని సాధించాలని ఆకాంక్షించారు. దాదాపు 20 ప్రముఖ ప్రైవేట్ స్పేస్ స్టార్టప్‌ల సీఈఓలు, వ్యవస్థాపకులతో నిర్వహించిన సమావేశంలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఉన్న టాలెంట్ పూల్, రిస్క్ తీసుకునే నైజం అంతరిక్ష పరిశ్రమలో వేగంగా అగ్రస్థానాన్ని చేరుకోవడానికి దోహదపడతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**విదేశాల నుంచి స్వదేశానికి తిరిగొస్తున్న ప్రతిభ**

అంతరిక్ష రంగాన్ని ప్రైవేట్ భాగస్వామ్యానికి తెరిచిన తర్వాత ఒక సానుకూల మార్పు ప్రారంభమైందని ఒక స్టార్టప్ సీఈఓ ప్రధానికి వివరించారు. అమెరికా, ఐరోపా దేశాల్లో స్థిరపడిన అనేక మంది భారతీయ నిపుణులు ఇప్పుడు తిరిగి స్వదేశానికి వచ్చి పనిచేసేందుకు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. దీనిపై స్పందించిన ప్రధాని, విదేశాల్లో ఉన్న భారతీయ ప్రతిభను ఆకర్షించే ఒక గొప్ప వాతావరణాన్ని మన దేశంలో సృష్టించాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్ రంగం చూపిస్తున్న ప్రతిభ ద్వారా ప్రపంచవ్యాప్త మేధావులను ఒక అయస్కాంతంలా భారత్ వైపు ఆకర్షించవచ్చని ప్రధాని విశ్వాసం వ్యక్తం చేశారు.

**పాలసీల స్థిరత్వం, ప్రభుత్వ పూర్తి మద్దతు**

ప్రభుత్వ ప్రకటనలను విశ్వసించి కొత్త రంగంలోకి అడుగుపెట్టిన స్టార్టప్ నిర్వాహకులను ప్రధాని అభినందించారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల్లో స్థిరత్వం ఉండాలని, తరచూ విధానాలు మార్చకూడదనేది తమ నమ్మకమని పేర్కొన్నారు. వ్యాపారంలో రిస్క్ తీసుకునే వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుందనే నమ్మకాన్ని కలిగించడమే తమ ప్రాథమిక ప్రయత్నమని స్పష్టం చేశారు. ఆవిష్కరణలు జరిగినప్పుడు ప్రపంచం దృష్టి చాలా వేగంగా భారత్ వైపు మళ్లుతుందని, ఇక్కడి తక్కువ వ్యయం, అపారమైన నైపుణ్యాలు భారత్‌ను అంతర్జాతీయంగా ముందంజలో నిలుపుతాయని తెలిపారు.

**నెలకు ఒక రాకెట్ తయారీ లక్ష్యం**

ఈ సమావేశంలో పాల్గొన్న సీఈఓలు తమ భవిష్యత్ ప్రణాళికలను ప్రధానికి వివరించారు. భారత్‌కు చెందిన మొదటి స్పేస్‌టెక్ యూనికాన్ స్కైరూట్ ఏరోస్పేస్ ఇప్పటికే మొదటి ప్రైవేట్ రాకెట్‌ను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిందని, ఇది ఒక ఆరంభం మాత్రమేనని తెలిపారు. నెలకు ఒక రాకెట్ తయారుచేసే సామర్థ్యంతో ప్లాంట్లను నిర్మించామని, 2027 నాటికి నెలకు ఒక రాకెట్ ప్రయోగాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు. భవిష్యత్తులో వారానికి ఒకటి, ఆ తర్వాత రోజుకు పలు ప్రయోగాలు చేసే స్థాయికి ఎదగడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు.

# క్రమశిక్షణ దాటితే సహించేది లేదు



**హైదరాబాద్, ఆగస్టు 23 (వుదయం) :** హైదరాబాద్: కాంగ్రెస్ నేతలు ఎవరైనా పార్టీ నియమావళికి భంగం కలిగిస్తే సహించేది లేదని, ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. నేతలకు ఏవైనా అభిప్రాయభేదాలు లేదా సమస్యలు ఉంటే వేదికలపై బహిరంగ విమర్శలు చేయకుండా అంతర్గతంగా చర్చించుకోవాలని హితవు పలికారు. పార్టీకి సంబంధించిన వివిధ కమిటీల్లో లేదా అవసరమైతే ఢిల్లీ వేదికగా ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లవచ్చని సూచించారు. మంత్రి కొండా సురేఖ వ్యవహారానికి సంబంధించి ఏఐసీసీ క్రమశిక్షణా కమిటీ సమగ్ర పరిశీలన పూర్తి చేసిన అనంతరమే నిర్ణయం ఉంటుందని తెలిపారు. తమది బీఆర్ఎస్, బీజేపీ లాంటి నియంతృత్వ పార్టీ కాదని, అంతర్గత ప్రజాస్వామ్య స్వేచ్ఛ ఉంటుందని, అయితే స్వేచ్ఛను ఆసరాగా చేసుకుని ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. మరోవైపు మంత్రి కొండా సురేఖ కుమార్తె చేసిన వ్యాఖ్యల వల్ల పార్టీకి తీవ్ర నష్టం జరుగుతోందని మంత్రి వాకిటి శ్రీహరి ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తుల కంటే పార్టీయే అత్యున్నతమైనదని, పార్టీ ప్రయోజనాలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. నేతలు బహిరంగంగా గీత దాటడం వల్ల పార్టీ అంతర్గత వ్యవహారాలు ప్రతిపక్షాలకు రాజకీయ ఆయుధంగా మారుతున్నాయని విమర్శించారు. కొండా సురేఖపై ఎవరూ కుట్రలు చేయాల్సిన అవసరం లేదని, సీనియర్ నేత చిన్నారెడ్డికి కూడా నోటీసులు జారీ అయిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ వ్యవహారంలో అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా దానికి అందరూ కట్టుబడి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.

# ఆటోల సమ్మెకు రవాణా శాఖ మంత్రి బ్రేక్



**కోహెడ, ఆగస్టు 23 (వుదయం)** రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులు అర్ధరాత్రి నుంచి సమ్మెకు పిలుపునిచ్చిన నేపథ్యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం శనిగరంలో నిర్వహించిన 'పల్లె పల్లెకు పొన్నం అన్న, పల్లె పల్లెల్లో ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వెంటనే సమ్మె నిర్ణయాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆటో డ్రైవర్ల భద్రత, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని త్వరలోనే ఆటో కార్మికుల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. 2015 తర్వాత రాష్ట్రంలో ఆటో ఛార్జీలను పెంచలేదని, ప్రస్తుత జీవన వ్యయం మరియు ఇంధన ధరల పెంపును దృష్టిలో ఉంచుకుని నూతన ఛార్జీల నిర్ణయానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కమిటీలో రవాణా శాఖ అధికారులతో పాటు ఆటో కార్మిక సంఘాల ప్రతినిధులకు కూడా స్థానం కల్పిస్తామని తెలిపారు. అలాగే, పాత వాహనాలను స్క్రాప్ చేసి నూతన ఎలక్ట్రిక్ ఆటోలను కొనుగోలు చేసే కార్మికులకు ప్రభుత్వం తగిన ఆర్థిక సహకారం అందిస్తుందని, దశలవారీగా పర్యావరణ రహిత ఈఆటోలను ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పాత డీజిల్, పెట్రోల్ ఆటోలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు (రెట్రోఫిట్‌మెంట్) ప్రత్యేక పథకాన్ని అందుబాటులోకి తెస్తామని, గ్రామీణ ప్రాంతాల్లోని ఆటో కార్మికుల సమస్యలను కూడా ప్రత్యేకంగా పరిశీలించి పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ చూపించేది ఒకటి.. చేసేది మరొకటి



**న్యూఢిల్లీ, ఆగస్టు 23 (ఎఎంఎస్) :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మహిళా సాధికారతపై మాటల్లో ఒకలా, చేతల్లో మరొకలా ప్రవర్తిస్తున్నారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పురుషాధిక్యతపై రాహుల్ గాంధీ చేసే విమర్శలకు, మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో ఆయన తీసుకున్న వైఖరికి అస్సలు పొంతన లేదని ఆరోపించారు. మహారాష్ట్రలోని పూణేలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో విద్యార్థినులతో మాట్లాడిన రాహుల్ గాంధీ, సమాజంలో పురుషాధిక్య భావజాలాన్ని రూపుమాపాలని పిలుపునివ్వడంపై ఫడ్నవీస్ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ తీవ్రంగా స్పందించారు.

**మహిళా రిజర్వేషన్ బిల్లుపై రాహుల్ సమాధానం చెప్పాలి**

దేశంలో అత్యున్నత రాజ్యాంగ వేదికైన పార్లమెంటులో మహిళలకు 33 శాతం స్థానాలు కల్పించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని ఫడ్నవీస్ గుర్తుచేశారు. మహిళా ప్రజాప్రతినిధులకు నిజమైన అధికారాన్ని కట్టబెట్టే ఆ బిల్లును వ్యతిరేకించిన రాహుల్ గాంధీ, ఇప్పుడు పూణే వచ్చి మహిళా సాధికారత గురించి మాట్లాడటం ఆయన కపటత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై రాహుల్ గాంధీ తన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని బిజెపి నాయకురాలు చిత్రా వాగ్ లేవనెత్తిన ప్రశ్నకు ముందుగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ మాటలకు, ఆయన చేసే పనులకు ఎక్కడా సంబంధం ఉండదని విమర్శించారు.

**దిశా నిర్దేశం లేని కాంగ్రెస్ పార్టీ**

ప్రజల్లో పట్టు కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ, కేవలం వార్తల్లో నిలిచేందుకు టీవీ ప్రకటనలు, ప్రసంగాలపైనే ఆధారపడుతోందని ఫడ్నవీస్ ఎద్దేవా చేశారు. క్షేత్రస్థాయి సమస్యలను గాలికి వదిలేసి, రోజూ ఆర్భాటంగా ప్రసంగాలు దంచడమే ఆ పార్టీ పనిగా పెట్టుకుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఎలాంటి స్పష్టమైన దిశానౌక లేని, కేవలం ఆర్భాటాలు, మాటల గారడీకే పరిమితమైన పార్టీగా మారిపోయిందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

## తల్లీకుమారుల ఘోర కలికలం

**ఛత్రపతి:** మహారాష్ట్రలోని ఛత్రపతి సంభాజీనగర్ జిల్లాలో ఐఫోన్ ఈఎంఐ వివాదం కాస్తా ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురి ప్రాణాలను బలిగొన్న ఘటన తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిన సంగతి తెలిసిందే. కాగా, ఈ హృదయవిదారక ఘోరానికి సరిగ్గా ఒక్క రోజు ముందు మృతురాలు సంగీత తన యూట్యూబ్ ఛానల్‌లో పోస్ట్ చేసిన ఒక మోటివేషనల్ వీడియో ప్రస్తుతం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మానవ సంబంధాలు, కుటుంబ బంధాల ప్రాముఖ్యతపై ఆమె చేసిన వ్యాఖ్యలు స్థానికులను కంటతడి పెట్టిస్తున్నాయి. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే సంగీతకు తన యూట్యూబ్ ఛానల్‌లో దాదాపు 29 వేల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఆమె తరచూ తన కుమారుడితో కలిసి ప్రేరణాత్మక వీడియోలు, షార్ట్‌లను రూపొందిస్తుండేవారు. తన చివరి వీడియోలో కుటుంబ బంధాల విలువలను వివరిస్తూ.. మన ప్రేమను గౌరవించే వ్యక్తుల కోసమే మనస్ఫూర్తిగా ఏదైనా చేయాలని, విలువ ఇవ్వని వారి కోసం ఎంత పరిగెత్తినా ప్రయోజనం ఉండదని పేర్కొన్నారు.

## రష్యా పోరు వేళ ఎన్నికల నిర్వహణ అసాధ్యం

**కీవ్:** రష్యా దురాక్రమణకు వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటం సాగిస్తున్న ప్రస్తుత క్లిష్ట తరుణంలో ఉక్రెయిన్‌లో ఎన్నికలు నిర్వహించడం అత్యంత ప్రమాదకరమని ఆ దేశ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ స్పష్టం చేశారు.


## ఇంతే కదా...!




# సిటీ సివిల్ కోర్ట్స్ సొసైటీ నూతన డైరెక్టర్లు చంద్రకాంత్, హాజీ ఖాన్, శ్రీనిధి




**హైదరాబాద్, ఆగస్టు 23 (వుదయం) :** సిటీ సివిల్ కోర్ట్స్ ఎంప్లాయీస్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ డైరెక్టర్ల ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. మొత్తం మూడు డైరెక్టర్ పదవుల కోసం తొమ్మిది మంది అభ్యర్థులు తీవ్ర పోటీ పడగా, పోలింగ్ అనంతరం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో అత్యధిక మెజార్టీ సాధించిన ముగ్గురు అభ్యర్థులను డైరెక్టర్లుగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అధికారికంగా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో శ్రీ వి. చంద్రకాంత్, శ్రీ ఎండి. హాజీ ఖాన్ మరియు శ్రీమతి కె. శ్రీనిధి శ్రీనిధి విజయం సాధించి నూతన డైరెక్టర్లుగా బాధ్యతలు చేపట్టనున్నారు. అత్యంత ప్రజాస్వామ్యబద్ధంగా, సౌహార్దపూర్వక వాతావరణంలో ఎన్నికలను విజయవంతం చేసినందుకు ప్రాథమిక సభ్యులకు, ఎన్నికల అధికారులకు మరియు సహకరించిన ప్రతీ ఒక్కరికీ సొసైటీ వర్గాలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లకు పలువురు సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు. సొసైటీ ప్రగతితో పాటు సభ్యుల సంక్షేమమే ధ్యేయంగా, పారదర్శకమైన పాలన అందిస్తూ నూతన పాలకవర్గం ముందుకు సాగుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.



# 2BHK లో పార్క్ సర్వ నాశనం

- ఓపెనింగ్ అదుర్స్, తరువాత బెదుర్స్
- కోట్ల రూపాయల ప్రజాధనం వృథా




వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి(ఆగస్టు 23)

రామచంద్రాపురం మండలం తెల్లాపూర్ డివిజన్ కేసీఆర్ నగర్ ఫేజ్-02లోని 2BHK కాలనీలో పార్కుల నిర్వహణ లేక అధ్వానంగా మారాయి. ప్రారంభ సమయంలో హంగామాగా కనిపించిన పార్కులు ప్రస్తుతం పట్టించుకునే నాథుడే లేక "ఓపెనింగ్ అదుర్స్.. ఆ తర్వాత బెదుర్స్" అన్న చందంగా మారాయని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్కుల సుందరీకరణ కోసం గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు కేటాయించి నప్పటికీ, ప్రస్తుతం వాటి నిర్వహణపై అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించకపోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పార్కుల్లో చెత్త పేరుకుపోవడంతో పాటు పచ్చదనం, వాకింగ్ ట్రాక్‌లు, ఇతర వసతులు సైతం నిర్వహణకు నోచుకోవడం లేదని చెబుతున్నారు. కనీసం సెక్యూరిటీ గార్డు కూడా లేకపోవడంతో పార్కుల పరిస్థితి మరింత దారుణంగా మారిందని వాపోతున్నారు.తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఈ పార్కుల పై అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నా ప్రభుత్వం, అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం బాధాకరమని అంటున్నారు.అసెంబ్లీలో ట్లో పార్కుల సుందరీకరణ, అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు కేటాయిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం.. క్షేత్రస్థాయిలో మాత్రం పార్కుల నిర్వహణను గాలికి వదిలేయడం ఏమిటని స్థానికులు నిలదీస్తున్నారు. కోట్లాది ప్రజాధనం ఖర్చు చేసిన పార్కులు ఇలా నిర్లక్ష్యానికి గురికావడానికి బాధ్యులు ఎవ్వరు ఉంటో అధికారులు గుర్తించి, వెంటనే పార్కులను శుభ్రపరిచి, సుందరీకరించి, నిరంతర నిర్వహణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి, పార్క్ అభివృద్ధి చేస్తామని, స్థానిక అధికారులు అంటున్నారు. మరి పార్క్ అభివృద్ధికి మోక్షం ఎప్పుడు కలుగుతుందో చూడాల్సిందే.

# బడం పేట శ్రీ రాచన్న స్వామి ఆలయంలో ఘనంగా లక్ష బిల్వార్చన

సంగారెడ్డి వుదయం



శ్రావణ మాస పర్వదినాన్ని పురస్కరించుకుని బడం పేట శ్రీ రాచన్న స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి బిల్వదళాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకాలు, అర్చనలు చేసి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ పవిత్ర కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ రాచన్న స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబసభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో లక్ష బిల్వార్చనలో పాల్గొన్నారు.అనంతరం ఆలయ అర్చకులు ఇప్పపల్లి నరసింహులు, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. శ్రావణ మాసంలో స్వామివారి దర్శనం, లక్ష బిల్వార్చనలో పాల్గొనడం ఎంతో పుణ్యప్రదమని అర్చకులు తెలిపారు.ఈ సందర్భంగా ఇప్పపల్లి నరసింహులు మాట్లాడుతూ.. శ్రావణ మాసంలో శ్రీ రాచన్న స్వామి వారిని దర్శించుకోవడం, లక్ష బిల్వార్చనలో పాల్గొనడం ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్ని కలిగించిందని, ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని ఆయన కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.



# నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీ ఎన్నిక

- "గ్రామాభివృద్ధి, పార్టీ బలోపేతమే లక్ష్యం"
- "కాంగ్రెస్ పార్టీ కోహీర్ మండల అధ్యక్షులు టి. సువర్ణ మల్లన్న పాటిల్ "

కోహీర్, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి):

కోహీర్ మండలం కవేల్లి చౌరస్తాలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మద్రి గ్రామ నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీని. ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సువర్ణ మల్లన్న పటేల్, సర్పంచ్ వసంత అనిల్ ఆధ్వర్యంలో ఈ కమిటీ ఎంపిక ప్రక్రియ కొనసాగింది.నూతన కమిటీ అధ్యక్షుడిగా కిషోర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా పారుక్ పటేల్ ను ఎన్నుకోగా, మరో 11 మందిని కమిటీ సభ్యులుగా నియమించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సువర్ణ మల్లన్న పటేల్ మాట్లాడుతూ, మద్రి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు నూతన కమిటీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను మరియు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు. గ్రామాభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాబోయే రోజుల్లో ప్రతి వార్డులోనూ పార్టీ జెండాను ఎగరవేసి, నూతన ఉత్సాహంతో పార్టీ శ్రేణులను సిద్ధం చేయాలని నాయకులు స్పష్టం చేశారు. స్థానిక ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ నాయకులు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఏ చిన్న సమస్య వచ్చినా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు , స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత సొసైటీ అవినీతిపై కలెక్టర్ విచారణ జరిపించాలి

- సొసైటీలో వారసత్వ సభ్యత్వం కల్పించాలి ---చేనేతకార్మికుల సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 9న కలెక్టరేట్ ముందు ధర్నా
- నారాయణపేట అఖిలపక్ష నిర్ణయం



నారాయణపేట ఆగస్టు23 (వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా చేనేత సొసైటీ సంఘంలో 51 కోట్ల అక్రమ లావాదేవీలు జరిగాయని వాటిపైన జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపించాలని నారాయణపేట అఖిలపక్ష సంఘం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ భవన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ సొసైటీ (హెచ్ డబ్ల్యూ సి ఎస్),సరాఫ్ బజార్ లక్ష్మీ సొసైటీ, చిన్న జట్రం (ఎం ఎఫ్ హెచ్ డబ్ల్యూ సి ఎస్), పేరపళ్ల సొసైటీలలో 2009 నుండి 2026 వరకు 51 కోట్ల అక్రమ లావాదేవీలు జరిగాయని వీటి పైన నేటి వరకు ఎలాంటి విచారణ చేపట్టలేదని కనీసం జిల్లా కలెక్టర్ అయిన స్పందించి ఇప్పటికైనా వీటిపైన విచారణ చేపట్టి తప్పు చేసిన వారిని చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గాంధీనగర్ సహకార సంఘం లో 40 కోట్ల లావాదేవీలు, సరాఫ్ బజార్ లక్ష్మీ సొసైటీలో 6 కోట్లు, చిన్న జట్రం చేనేత సొసైటీలో7 కోట్లు మొత్తం 51 కోట్ల లావాదేవీలు అవినీతి జరిగిందని వీటిపైన వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. నారాయణపేట చేనేత సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు జిల్లా జౌళి శాఖ అధికారులు సిండికేట్ గా ఏర్పడి మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్ తదితర రాష్ట్రాలలో పవర్లూమ్స్ పైన తయారైన బట్టలను చీరలు అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి సొసైటీ ఉత్పత్తులు అంటూ టెస్కో ఫ్యాబ్రిక్స్ హైదరాబాద్ వారికి లక్షల మీటర్లు బట్ట చీరలు అమ్మేస్తున్నారని దీనిని సైతం అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాల నుండి బత్తుల వెంకటనారాయణ, బత్తుల సతీష్ కు మాత్రమే చేనేత సొసైటీలో సభ్యత్వాన్ని ఇప్పు మిగతా కార్మికులకు అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు. ఒకే కుటుంబానికి సభ్యత్వాలు ఇవ్వడం పట్ల వారు తప్పు పట్టారు. సొసైటీని ఉన్నత స్థానంలో నిలిపిన దగే కిష్టప్ప, చింత నరసింహులు, బండారు సాయిబన్న, శంభు వీరన్న, మిట్టి చంద్రప్ప, సాలె సాయన్నలతో పాటు తదితరులను ప్రస్తుత అధ్యక్ష కార్యదర్శులు వీరిని మర్చిపోయి వారి సేవలను గుర్తించడం లేదన్నారు. అంతేకాక జియో ట్యాగింగ్ నేతన్న చేయూత భీమా పథకంలో సైతం అవకతవకలు అరికట్టాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఎంపీ, ఎమ్మెల్యే ఇళ్లను ముట్టడిస్తామని, సెప్టెంబర్ 9న కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అఖిలపక్ష నాయకులు టీడీపీ రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్, టీడీపీ పాలమూరు పార్లమెంటరీ మాజీ కార్యదర్శి రాఘవా చౌదరి,సీఐటీయు జిల్లా కార్యదర్శి బలరాం ,చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కెంచి నారాయణ,బీఎస్పీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు కృష్ణ మదిరాజ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గవినోళ్ల శ్రీనివాస్ ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, ఎంఐఎం జిల్లా కార్యదర్శి తహెర్, బీఎస్పీ నాయకులు అశోక్ ,తుల్జారామ్, యాబన్న చౌదరి, వడ్డే నారాయణనాతో పాటు తదితరులు హాజరయ్యారు. అనంతరం సెప్టెంబర్ 9న చేయనున్న కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం కరపత్రాన్ని విడుదల చేశారు.

# బడం పేట శ్రీ రాచన్న స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన

సదాశివపేట వుదయం :



శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని కోహీర్ మండలం బడం పేట గ్రామంలోని శ్రీ రాచన్న స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం సంగారెడ్డి జిల్లా సామాజిక కార్యకర్త అనిమిశెట్టి జయప్రకాశ్, లత జయప్రకాశ్ కుటుంబ సమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జగదీశ్వర్ స్వామి, చిన్న వీరయ్య వారిని ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా అనిమిశెట్టి జయప్రకాశ్ మాట్లాడుతూ సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలు పుష్కలంగా పండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని శ్రీ రాచన్న స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.

# యూరియా అడిగిన రైతుపై దాడి

- దౌల్తాబాద్ జ్యోతి ట్రేడర్స్‌లో ఘటన..
- యూరియా బుక్ చేసుకున్నా ఇవ్వకపోవడంతో ప్రశ్నించిన రైతు



దౌల్తాబాద్, ఆగస్టు 23 (వుదయం):

యూరియా కోసం బుక్ చేసుకున్న రైతు తనకు ఎరువులు ఇవ్వాలని కోరగా దౌల్తాబాద్‌లోని జ్యోతి ట్రేడర్స్ యజమాని కుమారుడు తనపై దాడి చేసినట్లు భూంపల్లి మండలం కూడవెల్లి గ్రామానికి చెందిన రైతు ఎనగంటి తరుణ్ ఆరోపించాడు. ఈ ఘటనపై బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు.వ్యవసాయ అవసరాల కోసం జ్యోతి ట్రేడర్స్‌లో యూరియాను బుక్ చేసుకున్న తరుణ్.. బుక్ చేసుకున్న ఎరువులను తీసుకునేందుకు శనివారం దుకాణానికి వెళ్లాడు. తనకు యూరియా ఇవ్వాలని కోరిన సమయంలో మాటామాటా పెరిగిందని, ఈ క్రమంలో దుకాణ యజమాని కుమారుడు తనపై దాడి చేసి కొట్టినట్లు రైతు ఆరోపించాడు. యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న సమయంలో, తాను బుక్ చేసుకున్న ఎరువులు ఇవ్వాలని అడిగినందుకు తనపై దాడి చేయడం ఏమిటని తరుణ్ ప్రశ్నించాడు.అధికారులు స్పందించాలి ఈ ఘటనపై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని రైతులు కోరుతున్నారు. యూరియా బుకింగ్, నిల్వలు, సరఫరా వివరాలతో పాటు రైతుపై దాడి జరిగిందన్న ఆరోపణలపైనా సమగ్ర విచారణ చేపట్టి, వాస్తవాలు నిర్ధారించిన అనంతరం బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వ్యవసాయ సీజన్‌లో రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా అధికారులు పర్యవేక్షణను మరింత పెంచాలని కోరుతున్నారు.

# నేడు ఫీజు బకాయిల పై బీజేపీ లడాయి

బొంరాస్ పేట, ఆగష్టు 22;(వుదయం):



నేడు రాష్ట్ర బీజేపీ అధిష్టానం చేపడుతున్న ఫీజు బకాయి బీజేపీ లడాయి కార్యక్రమానికి , మద్దతుగా మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో చేపడుతున్న దీక్ష కార్యక్రమానికి మండల పరిధిలోని బీజేపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆ పార్టీ మండలాద్యక్షుడు ఉప్పరి జగదీష్ సాగర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ రాష్ట్రం లో సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు అందాల్సిన 15 వేల కోట్ల ఫీజు బకాయిలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ" ఫీజు బకాయి బీజేపీ లడాయి" పేరిట రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు 48 గంటల దీక్ష చేపట్టనున్నట్టు ఆయన తెలిపారు.తమ అది నాయకుడు చేపట్టిన దీక్షకు మద్దతుగా నేడు మండల కేంద్రం లో మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో సైతం దీక్షా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందుకు గాను మండల పరిధిలోని బీజేపీ నాయకులు , కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని దీక్షను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

సంగారెడ్డివుదయం :



శబరిమల అయ్యప్ప సేవా సమాజం (SASS) సంగారెడ్డి జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి సెంట్రల్ సెక్రటరీ నాయిని బుచ్చిరెడ్డి గురుస్వామి, రాష్ట్ర సెక్రటరీ చంద్రశేఖర్ గురుస్వామి, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కాజు గురుస్వామి, స్టేట్ సెక్రటరీ సుధాకర్ గౌడ్ గురుస్వామి, జిల్లా ఇంచార్జ్ వీరేశ్ గురుస్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా జనప్రియ రాజు గురుస్వామి, అధ్యక్షులుగా గోనె శంకర్ గురుస్వామి, జనరల్ సెక్రటరీగా మద్దూర్ పటేల్ శివశంకర్, ఆర్గనైజేషన్ సెక్రటరీలుగా సాహితి రాము గురుస్వామి, బలవంత రావు గురుస్వామి, వైస్ ప్రెసిడెంట్‌గా దేవేందర్ రెడ్డి గురుస్వామి, జాయింట్ సెక్రటరీగా పరమేశ్వర గౌడ్ గురుస్వామి, ట్రెజరర్‌గా ముప్పాడి సంతోష్ గురుస్వామి ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. SASS సేవా కార్యక్రమాల ద్వారా మానవ సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని సెంట్రల్ సెక్రటరీ నాయిని బుచ్చిరెడ్డి గురుస్వామి సూచించారు.కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, గురుస్వాములు, నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గద్వాల కాంగ్రెస్‌లో కదనోత్సాహం

- క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం
- గాంధీభవన్ వేదికగా జిల్లా కాంగ్రెస్ నేతలకు స్పష్టమైన దిశానిర్దేశం



గద్వాల ఆగస్టు 23 (వుదయం బ్యూరో)

జోగులాంబ గద్వాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేలా పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయాలని నాయకత్వం స్పష్టం చేసింది. హైదరాబాద్ గాంధీభవన్‌లో జరిగిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో జోగులాంబ గద్వాల జిల్లాలో పార్టీ పరిస్థితి, సంస్థాగత బలోపేతం, రాబోయే రాజకీయ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. గ్రామం నుంచే గర్జన.. గద్వాలపై ప్రత్యేక దృష్టి కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచే బలోపేతం చేయాలని సమావేశంలో స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు చురుగ్గా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. నాయకులు ఒకతాటిపైకి వచ్చి, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితేనే పార్టీకి క్షేత్రస్థాయిలో మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై వెనక్కి తగ్గొద్దుప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాలని నాయకత్వం సూచించింది. ప్రజల గొంతుకగా నిలుస్తూ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, అవసరమైన చోట ప్రజల తరఫున గళమెత్తాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. నాయకులు ఒక్కటై.. కార్యకర్తలకు అండగా జిల్లాలో నాయకత్వం మధ్య సమన్వయం మరింత పెరగాలని, కార్యకర్తలకు అన్ని విధాలా అండగా నిలవాలని సమావేశంలో సూచించారు. వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా పార్టీ ప్రయోజనాలను ముందు పెట్టి పనిచేయాలని, ప్రతి నాయకుడు కార్యకర్తలతో మమేకమై పార్టీని బలోపేతం చేయాలని స్పష్టం చేశారు.

రానున్న కార్యక్రమాలకు కార్యాచరణ రాబోయే రోజుల్లో నిర్వహించనున్న రాజకీయ, ప్రజా కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు కార్యాచరణపై చర్చించారు. పార్టీకి చెందిన అన్ని విభాగాలను సమన్వయం చేస్తూ ప్రజల్లో విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ప్రముఖుల హాజరు సమావేశంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి, అలంపూర్ మాజీ శాసనసభ్యుడు సంపత్ కుమార్, తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి సంస్థ చైర్మన్ సరిత తిరుపతయ్య, జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, జిల్లా సమన్వయకర్త ఎం.సి. నల్లారెడ్డి, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు రాజేంద్ర, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు నాగ శిరోమణి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు. ఐక్యతతో ముందుకు.. ప్రత్యర్థులకు దీటుగాజోగులాంబ గద్వాల జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కదలాలని సమావేశం పిలుపునిచ్చింది. ఐక్యత, క్రమశిక్షణ, ప్రజాసేవను ఆయుధాలుగా చేసుకుని క్షేత్రస్థాయిలో పార్టీకి తిరుగులేని బలం చేకూర్చాలని నాయకత్వం స్పష్టం చేసింది.



# ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం

వుదయం, సిద్దిపేట టౌన్

.ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తొలిసారిగా తెలంగాణ ఉద్యమ కళాకారులను భాగస్వామ్యం చేయడం ఆనందంగా ఉందని ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ అనుమోజు వెంకటేశం, జిల్లా అధ్యక్షుడు ఎర్రవెల్లి శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి దుద్దిమల్లారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు కళాకారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎర్రవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కళాకారులు సిద్దిపేటకు తరలివచ్చారని తెలిపారు. ఈసారి అన్ని వర్గాల కళాకారులను భాగస్వామ్యం చేసి ప్రపంచ జానపద దినోత్సవాన్ని కలిసికట్టుగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ నకిరేకంటి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజవెల్లి ప్రతాప్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జవ్వాజి ప్రవీణ్, రాష్ట్ర కార్యదర్శి దాసు పిన్నింటి, రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమాపతి, కుంచం శ్రీనివాస్, పిల్లిట్ల భుజంగం, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్, ప్రచార కార్యదర్శి రాజు, గౌరవ అధ్యక్షుడు శ్యామ్‌సుందర్, ఉపాధ్యక్షులు పాకాల భూపతి, రాజు, సంయుక్త కార్యదర్శులు ధనరేఖ బొల్లం, రాజేష్, సలహాదారులు ఇనుప సురేష్, శశిధర్, కోశాధికారి కందకట్ల రాజుతో పాటు పలువురు కళాకారులు పాల్గొన్నారు.

# పేట జిల్లా మహిళా కబడ్డీ జట్ల ఎంపిక

నారాయణపేట టౌన్ ఆగస్టు23 (వుదయం ప్రతినిధి)



నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యం లో జిల్లా మహిళా కబడ్డీ జట్ల ఎంపికలు ఆదివారం నారాయణపేట స్టేడియం గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ ఎంపిక పోటీలకు జిల్లా నలుమూల ల నుంచి సుమారు 500 మంది మహిళా క్రీడాకారిణులు ఉత్సాహంగా హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు.ప్రతిభావంతులైన క్రీడాకారిణులను ఎంపిక చేసి జిల్లా జట్లకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కల్పించనున్నారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ చెన్నారం వెంకటప్ప ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట 320 ఏ మల్టిపుల్ కౌన్సిల్ మెంబర్ లయన్ డాక్టర్ హరి నారా యణ భట్టడ్ క్రీడాకారిణు లను పరిచయం చేసుకొని, వారితో మాట్లాడి వారి భవిష్యత్ క్రీడా ప్రయాణా నికి ఆల్ ది బెస్ట్ తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ నాగేశ్వర్ రెడ్డి, రిటైర్డ్ పి ఇ టి నరసింహులు, లయన్ బి. సాయినాథ్ ,పాస్ట్ సెక్రటరీ, వారియర్స్ డిఫెన్స్ అకాడ మీ డైరెక్టర్ లయన్ శాంత , లయన్ ఎస్. చక్రవర్తి , వ్యాయామ ఉపాధ్యా యులు అనంతసేన, బాలరాజు, వేణు, శేఖర్ , భీమ్ రెడ్డి గారు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా మహిళా క్రీడాకారిణులకు కబడ్డీలో మంచి అవకాశాలు కల్పిస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహిస్తున్న నారాయణపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్‌కు అభినందించారు.

# ఎర్రవల్లి కాంగ్రెస్‌కు భాస్కర్ రెడ్డి బిగ్ షాట్

- మండల పగ్గాలు చేపట్టిన నర్సిరెడ్డి

ఎర్రవల్లి ఆగస్టు 23 (వుదయం కరస్పాండెంట్)



ఎర్రవల్లి మండల కాంగ్రెస్‌లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ సీనియర్ నాయకుడు షేక్‌పల్లి నర్సిరెడ్డి భాస్కర్ రెడ్డికి మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు.దీంతో మండల కాంగ్రెస్‌లో కొత్త నాయకత్వానికి తెరలేచింది. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్ఠం చేయడంతో పాటు.. ప్రజా సమస్యలపై గళమెత్తి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడమే తన లక్ష్యమని భాస్కర్ రెడ్డి స్పష్టం చేశారు.

**పగ్గాలు చేతిలో.. పార్టీ బలోపేతమే లక్ష్యం**

మండల అధ్యక్షుడిగా తనను నియమించినందుకు అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్.ఏ. సంపత్ కుమార్కు భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. గ్రామస్థాయిలో కాంగ్రెస్ శ్రేణులను సమన్వయం చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని చెప్పారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా అందు బాటులో ఉంటూ, వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సహకారంతో మండలం లోని ప్రజా సమస్యలు, మౌలిక వసతుల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెడతానన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలుస్తూ.. గ్రామస్థా యిలో పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు. పదవి కోసం కాదు.. ప్రజల కోసం పనిచేస్తా అన్న రీతిలో భాస్కర్ రెడ్డి తన కార్యాచరణను స్పష్టం చేశారు. నాయకు లు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతూ ఎర్రవల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలమైన పునాది వేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# బాధిత కుటుంబానికి బహుజన మిత్రులు ఆర్థిక సహాయం

అక్బర్ పేట భూంపల్లి 23 ఆగస్టు (వుదయం ప్రతినిధి)

అక్బర్ పేట భూంపల్లి మండలం, భూంపల్లి గ్రామానికి చెందిన కుంట రేఖను గత మూడునెలల క్రితం చంపి దుబ్బాక మండలం అచ్చుమాయపల్లె అడివిలో అమానుషంగా కాల్చివేయబడిన కుంట రేఖ కుటుంబాన్ని, బహుజన మిత్రుల బృందం పరామర్శించి రేఖ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతురాలు రేఖకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వారికి అండగా చేయూత కోసం బహుజన మిత్రులు రూ..11 వేలు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బహుజన మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.



# బాలలతో పనులు చేయిస్తే ఊరుకునేది లేదు!

- 6–14 ఏళ్ల పిల్లలను కూలీలుగా మార్చొద్దు.. పెంచికలపాడులో సర్పంచ్ ఆంజనేయులు గట్టి హెచ్చరిక
- పత్తి చేన్లకు, పశువుల కాపలాకు పంపితే చర్యలు తప్పవు.. బడి బయట పిల్లలపై ప్రత్యేక నిఘా

గట్టు ఆగస్టు 23 (వుదయం బ్యూరో)



జోగులాంబ గద్వాల జిల్లా.గట్టు మండలం,పెంచికలపాడు గ్రామంలో చిన్న చేతులకు పుస్తకాలు ఉండాలి.. కూలీ పనిముట్లు కాదు! బాల్యం బడిలోనే గడవాలి.. కూలీ పనుల్లో కాదు! అంటూ పెంచికలపాడు గ్రామపంచాయతీ బాల కార్మికత్వంపై కొరడా ఝుళిపించింది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా బడి బయట ఉన్న, చదువుకు దూరమైన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు గట్టిగా అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ ఆంజనేయులు స్వయంగా రంగంలోకి దిగి పిల్లలను పనులకు పంపిస్తున్న తల్లిదండ్రులు, ఆటో డ్రైవర్లతో మాట్లాడారు. పిల్లలను పనులకు పంపితే చర్యలు గ్రామంలో కూలీ పనులకు వెళ్తున్న పిల్లలను గుర్తించిన సర్పంచ్.. ఆటోలను ఆపి డ్రైవర్లు, పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. 6 నుంచి 14 సంవత్సరాల పిల్లలను కూలీ పనులకు తీసుకెళ్లడం, పనుల్లో పెట్టుకోవడం చట్టపరంగా తీవ్ర పరిణామాలకు దారితీస్తుందని హెచ్చరించారు. బడి బయట ఒక్క బిడ్డా ఉండకూడదు 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారి పాఠశాలలోనే ఉండాలి. ఒక్క బిడ్డ కూడా బడి బయట కనిపించకూడదు" అనే లక్ష్యంతో గ్రామంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు సర్పంచ్ ఆంజనేయులు తెలిపారు. బడి మానేసిన పిల్లలను గుర్తించి, వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. పిల్లల విద్య విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఇంటింటికీ అవగాహన.. పిల్లలపై ప్రత్యేక దృష్టి ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా పిల్లల పరిస్థితిపై ఆరా తీస్తూ, తల్లిదండ్రులకు బాలల విద్య, బాల కార్మికత్వ నిర్మూలనపై అవగాహన కల్పించారు. పిల్లలు చదువుకు దూరం కాకుండా గ్రామస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎం.వి.ఎఫ్. కార్యకర్తలు పాల్గొని బడి బయట ఉన్న పిల్లలను గుర్తించడం, వారిని తిరిగి విద్యాబాట పట్టించడం, బాల కార్మికత్వాన్ని అరికట్టడం తదితర అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాల్యం పనుల్లో కాదు.. బడిలో ఉండాలి పిల్లల చేతుల్లో పుస్తకాలు ఉండేలా చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతని సర్పంచ్ ఆంజనేయులు పేర్కొన్నారు. బాలల హక్కులను కాపాడుతూ, ప్రతి చిన్నారిని పాఠశాలకు చేర్చడమే గ్రామపంచాయతీ లక్ష్యమని స్పష్టం చేశారు.



# గ్రేటర్ హైదరాబాద్





## రక్తదానం ఆపదలో ఉన్న మరొకరికి ప్రాణదానం

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఆగష్టు 23, (వుదయం ప్రతినిధి ),**

సిఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి ప్రగతి నగర్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో మదీనాగూడ ఆదిత్య బ్లడ్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించిన మెగా రక్తదాన, ఉచిత వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో 150 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం ఆపదలో ఉన్న మరొకరికీ ప్రాణ ధానమని అన్నారు. ఆరోగ్యంతో ఉన్న ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సర్కిల్ బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ఎన్ఎంసి మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, ఐ వి ఎఫ్ ప్రగతి నగర్ సభ్యులు చిట్టుమల్ల అజయ్ కుమార్, సంతోష్ కుమార్, భార్గవ, సతీష్ కుమార్,సనత్ కుమార్, రాంబాబు, సప్తగిరి, భరత్ కుమార్, పవన్ కుమార్, మనీష్ కుమార్, నికేష్ కుమార్, హరికృష్ణ, పూర్ణ చందర్, బీఆర్ఎస్ మహిళానాయకురాలు కృష్ణ మంజరి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమీన్పూర్ ప్రభుత్వ విద్యారంగానికి మహర్ధశ

- 100 కోట్ల రూపాయలతో రెండు నూతన పాఠశాలలు, భవనాల ఆధునీకరణ, అదనపు తరగతి గదులు..
- ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య..పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..

**అమీనాపూర్ ,ఆగష్టు 23 వుదయం :**

అమీన్పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ, అమీన్పూర్ డివిజన్లలో గల పేద మధ్యతరగతి విద్యార్థులకు అతి త్వరలో అత్యధిక వసతులతో కూడిన క్యూర్ అర్బన్ రీజియన్ పాఠశాలలు అందుబాటులోకి రానున్నాయని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.100 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో అమీన్పూర్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం, నవ్య రోడ్డులో నూతన పాఠశాలలకు, కిష్టారెడ్డిపేటలో ఉన్నత పాఠశాల నవీనీకరణ పనులకు ఆదివారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు



ఉచితంగా కార్పోరేట్ స్థాయి విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం క్యూర్ అర్బన్ రీజియన్ (CURE) పరిధిలో ఆధునిక వసతులతో క్యూర్ అర్బన్ స్కూల్స్ నిర్మిస్తోందని తెలిపారు.వీటి నిర్మాణం ద్వారా ఒకే ప్రాంగణంలో ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచితంగా కార్పోరేట్ స్థాయి విద్యను అందించిన సాధ్యమవుతుందని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఆటస్థలాలు, డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, అత్యాధునిక ల్యాబ్‌లు, లైబ్రరీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అతి త్వరలో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నూతన పాఠశాలలు ఎంతగానో ఉపకరిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్దేశిత గడువులోగా నిర్మాణ పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణ, TGEWDIC ఈఈ శ్రీనివాస్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సుధాకర్, సీనియర్ నాయకులు



గోపాల్, కృష్ణ, జగదీష్, సునీత, శ్రీనివాస్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ సంస్కృతీ సంప్రదాయనికి ప్రతీక బోనాల పండుగ



- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

**బాచుపల్లి, ఆగష్టు 23 ,(వుదయం ప్రతినిధి ),**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ పరిధిలో రాజీవ్ గాంధీ నగర్ ప్రాంతాల్లోని శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ, శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని, నియోజకవర్గంలో శాంతి, అభివృద్ధి, సౌభ్రాతృత్వం మరింతగా వెల్లివిరియాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అమ్మవారిని ప్రార్థించారు. ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ఘనమైన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పవిత్ర పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు,

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇళ్లతో నిరుపేద కుటుంబాలకు భరోసా

చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్

**చేవెళ్ల,ఆగస్టు23 (వుదయం)**

పేదల సొంతింటి కలను సాకారం చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందని ఆయన పేర్కొన్నారు.మొయినాబాద్ మండల పరిధిలోని ఆదివారం ఎల్కగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తికావడంతో లబ్ధిదారులు దామరపల్లి రాజు,మాజిదా బేగం నూతన గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పామేన భీమ్ భరత్ నూతన గృహాలను ప్రారంభించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పామేన భీమ్ భరత్ మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు కేవలం ఒక నిర్మాణం మాత్రమే కాదని, వారి జీవితాల్లో కొత్త వెలుగును నింపే భరోసా అని అన్నారు. సొంతింటిలో గృహప్రవేశం చేయడం ప్రతి కుటుంబానికి జీవితాంతం గుర్తుండిపోయే



మధురమైన ఘట్టమని, ఆ ఆనందాన్ని లబ్ధిదారులతో కలిసి పంచుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ అర్హులైన నిరుపేదలకు సొంతింటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా చేవెళ్ల నియోజకవర్గంలోని మరింత మంది పేద కుటుంబాలకు ప్రయోజనం చేకూరాలని ఆకాంక్షించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తిచేసుకుని నూతన గృహప్రవేశం చేసిన లబ్ధిదారులకు ఈ సందర్భంగా ఆయన మరొసారి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు సహకరిస్తున్న ప్రజలకు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చేవెళ్ల నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్, మొయినాబాద్ మండల మాజీ అధ్యక్షుడు మానయ్య, మండల పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ,బిక్షపతి, చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ (INTUC) ప్రధాన కార్యదర్శి భానూరి శివశంకర్ గౌడ్, మినజుద్దీన్, అల్తాఫ్, కుద్బుద్దీన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేరాజ్, విజయ్ కుమార్, జి. ప్రభాకర్, కె. భిక్షపతి, తోలుకట్ట యాదయ్య, నిసర్ అలీ, షమీ, ఎ. యాదయ్యతో పాటు పలువురు సీనియర్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లిలో శ్రీ పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన



**శంకర్ పల్లి ఆగస్టు 23 (వుదయం)**

శంకర్‌పల్లి మునిసిపల్ లోని హైదరాబాద్ రోడ్, బీ డీ ఎల్ చౌరస్తా వద్ద శ్రీ పోచమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే ను సన్మానించారు. శ్రీ పోచమ్మ దేవి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. శంకర్ పల్లి మునిసిపల్ మునిసిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్ పర్సన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మడపతి చంద్రమౌళి, కౌన్సిలర్లు గణేష్, ఆనంద్, అశోక్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ చేకూర్తి గోపాల్ రెడ్డి, పిల్లిగుండ్ల గ్రామ సర్పంచ్ స్వాతి కాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రశాంత్, భాస్కర్ రెడ్డి, నాయకులు రఘునందన్ రెడ్డి, శ్రీకాంత్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఒకటో వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కౌన్సిలర్



**జిన్నారం ఆగష్టు 23 (వుదయం ప్రతినిధి )**

జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు మంగంపేటలో కౌన్సిలర్ మానస రఘు సిసి రోడ్ల నిర్మాణ పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మానస రఘు మాట్లాడుతూ... ప్రణాళిక బద్దంగా వార్డులో మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధిని చేపడుతున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయప్రకాష్ నారాయణ స్థానిక నాయకులు దిలీప్ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు సంపూర్ణ సహకారం

సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం అభినందనీయం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**రామచంద్రాపురం ఆగస్టు 23 (ఉదయం)**

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.తెల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఉస్మాన్ నగర్ బిమ్యాక్ సొసైటీలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి ఉమేష్ సొంత నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బిమ్యాక్ సొసైటీ కాలనీ ప్రజల సంక్షేమానికి అన్ని విధాలుగా అండగా ఉంటున్నామని తెలిపారు. కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను ఇప్పటికే పరిష్కరించామని పేర్కొన్నారు. ప్రజల



సౌకర్యార్థం సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి ముందుకు వచ్చిన చిట్టి ఉమేష్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కాలనీల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ వాసులు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దేవేందర్ యాదవ్, రవీందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, శ్రీశైలం,

శ్రీపాల్ రెడ్డి, సాగర్, కాలనీ అధ్యక్షుడు సంజీవ్ ప్రసాద్, మాధవరావు, ఏడుకొండలు, ప్రభాకర్ రెడ్డి, వాసుదేవరావు, శివ నారాయణ, గోవర్ధన్, సందీప్ రెడ్డి, సూర్య తదితరులు పాల్గొన్నారు.



## దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**మేడ్చల్, ఆగష్టు 23, (వుదయం ప్రతినిధి ),**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లోని పెద్ద చెరువు కట్ట మైసమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం, ఇందిరమ్మ కాలనీలోని నడిగడ్డ నాగులమ్మ ఎల్లమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో వరి నాట్లు ముమ్మరం

**జిన్నారం ఆగష్టు 23 (వుదయం ప్రతినిధి)**

ఉమ్మడి జిన్నారం గుమ్మడిదల మండలాల్లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతుంది. దీంతో రైతులు పొలం పనుల్లో బిజీగా మారారు. ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు ఏకధాటిగా కురిసిన వర్షంతో వరి నాట్లు ఊపందుకు ఉన్నాయి.

w ఓవైపు ఎల్ నినో ప్రభావంతో వర్షాలు మందగించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాగా మరోసారి వాతావరణం లో మార్పుల కారణంగా వర్షాలు కురుస్తుండడంతో



పొలాల బాట పట్టారు. దీంతో వరి నాట్లు ముమ్మరం చేశారు. సమృద్ధిగా వర్షాలు కురవాలని వరుణ దేవుని రైతన్నలు వేడుకుంటున్నారు.

## శ్రీ శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు

**ముషీరాబాద్,ఆగస్టు 23(వుదయం)**

కవాడిగూడ చిత్రల్‌నగర్‌లోని శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షుడు బి. యాదగిరి ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు.కార్యక్రమంలో టీజీబీసీఎల్ ఐఎంఎఫ్ఎల్ డిపో యాదాద్రి డిపో మేనేజర్ జి. సురేంద్ర కుటుంబ సభ్యులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు వారికి స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో ప్రసాద్, శ్రవణ్, కార్తీక్, సాయి కుమార్, సాయి, టింకు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.

## అమ్మ అనుగ్రహంతో ప్రజలందరు సంతోషంగా ఉండాలి



- తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్

**బాచుపల్లి, ఆగష్టు 23, (వుదయం ప్రతినిధి ),**

శ్రావణమాస భోనాలను పురస్కరించుకొని బాచుపల్లి,

రాజీవ్ గాంధీ నగర్ లో నిర్వహించిన బోనాల వేడుకలకు తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లేనని, నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ తల్లుల దీవెనలు ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలని, అమ్మ అనుగ్రహంతో ప్రజలందరు సుఖ, సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి మాజీ కార్పొరేటర్లు కాసాని సుధాకర్, కాసాని శిరీష ముదిరాజ్, మాజీ కోఆప్షన్ చంద్రగిరి సతీష్, చంద్రహస్, సురేందర్, లాలయ్యా తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM VI ADD. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS MEDCHAL MALKAJGIRI DISTRICT. AT:MEDIPALLY**
**S.O.P. No. 586 of 2026**

**Between :**
Pinnoji Jayalakshmi and others .....Plaintiffs
**AND**
Tahsildar Uppal Mandal and all concerned ......Defendants
**To:**
All Concern
Please take notice that Pinnoji Jayalakshmi, Pinnoji Goutham, Pinnoji Prashanth, and Pinnoji Divya have filed suit to declare them, the legal heirs of Late Pinnoji Chandrakanth resident of H.No. 11-7-8/270, Ambedkar Nagar Colony, Huda Complex, Saroornagar Ranga Reddy Dist., Taking note of the same, the Hon'ble Court issued notice to all concerned by way of paper publication. Therefore, as per order of the Hon'ble Court, this notice is published, inviting all concerned, if anyone is interested, appear in the above Court on 9-10-2026 at 10:30 am, in case no one is appear in person, or through an Advocate, the said case will be heard and decided by setting you exparte.
(By Order Of The Court)
**Sd/- R. M. Vishwakarma, Advocate Office 12-1-368/2, Road No. 2, Indraprastha Colony, GSI, Anand Nagar GSI, Bandlaguda, Nagole, Hyderabad-68.**

# ఉష
వుదయం సాహిత్యం

# గతం.. వర్తమానం.. భవిష్యత్...

మనిషి సంఘజీవి అంటారు ఓ ప్రముఖ తత్వవేత్త. కాలగమనంలో బతకడానికి, తాను అనుకున్నట్టు జీవించడానికి ప్రతి మనిషి నిత్య సమరం చేస్తూనే ఉంటాడు. గతాన్ని నెమరువేసుకుంటూ, వర్తమానంలో జీవిస్తూ, భవిష్యత్తుపై ఆశావహ దృక్పథాన్ని అలవర్చుకుంటాడు. అందుకే ప్రతి జీవితంలో సమాజంతో ముడిపడిన ఓ బతుకుకథ ఉంటుంది. ఆ జీవనగమనాన్ని తన దృక్కోణంలో ఆవిష్కరించే ప్రయత్నమే ఆత్మకథ. ప్రముఖ కవి, రచయిత దుగ్గినపల్లి ఎజ్రా శాస్త్రి తన జీవన అనుభవాలను 'మా ఊరి పొలిమేర దాటినంక!' పేరుతో అక్షరబద్ధం చేశారు. ఇది కేవలం వ్యక్తిగత జీవితం కాదు; ఆరు పదుల జీవిత ప్రయాణంలో ఎదురైన సాంఘిక దురాచారాలు, సామాజిక సమస్యలు, ఓ చిన్న గ్రామం నుంచి ప్రభుత్వ ఉద్యోగిగా ఎదిగిన ప్రస్థానాన్ని ఆవిష్కరించే గ్రంథం. ఆత్మకథ రాయాలంటే అసాధారణ జీవితం ఉండాల్సిన అవసరం లేదని ఎజ్రా శాస్త్రి నిరూపించారు. బాల్యం నుంచి నేటి వరకు జరిగిన సంఘటనలను ఉత్తమ పురుషలో చెప్పడంతో పాటు తన జీవితానికి ముడిపడిన సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలను సహజంగా మేళవించారు. కరువు, వలస జీవితం, నాగార్జున సాగర్ డ్యామ్ నిర్మాణ నేపథ్యంతో కథ మొదలవుతుంది. ఐదుగురు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్న పేద కుటుంబంలో జన్మించిన రచయిత చిన్నప్పటి నుంచే వివక్షను, అవమానాలను అనుభవించిన తీరు పాఠకుడిని కదిలిస్తుంది. వీధిలైటు కింద చదువుకున్న రోజులను గుర్తుచేస్తూ సమాజంలో సమాన విద్య, వైద్యం అందాలంటే చదువే మార్గమని రచయిత బలంగా విశ్వసిస్తారు.




ఆచార్య పి.సి. వెంకటేశ్వర్లు ముందు మాటలో ఈ ఆత్మకథ తనను మూడు కోణాల్లో కదిలించదని చెబుతారు. రచయిత హాస్టల్ జీవితం, పల్లెల్లో బహుజనుల బతుకులు, ఎరుపునీలి భావాల సమ్మేళనాన్ని కోరుకునే దృక్పథం ఈ గ్రంథానికి ప్రత్యేకత అని పేర్కొంటారు. హోటల్‌లో పని చేయడం, లాడ్జి బాయ్‌గా జీవించడం, టికెట్ లేకుండా ప్రయాణాలు, నిక్కరు వేసుకుని కూలీ పనులు చేసిన అనుభవాలు రచయిత జీవిత పోరాటాన్ని సజీవంగా ఆవిష్కరిస్తాయి. ఈ పుస్తకం అంతా రచయిత నిక్కచ్చితనమే కనిపిస్తుంది. మతం కంటే మానవత్వమే గొప్పదని విశ్వసిస్తూ, పిల్లలను ఉన్నత చదువులు చదివించి మంచి వ్యక్తిత్వంతో ఎదగాలని ప్రోత్సహించారు. ఎన్నో అవరోధాలను అధిగమించి జూనియర్ టెక్నికల్ ఆఫీసర్‌గా ఉద్యోగ జీవితాన్ని విజయవంతంగా ముగించారు. శ్రీశ్రీ, గద్దర్, జాషువా, శివసాగర్ వంటి సాహితీ దిగ్గజాల ప్రభావం తన జీవితాన్ని తేజోవంతం చేసిందని చెబుతారు. కర్ర ముక్క, నిప్పులో నడిచే తప్పెట, ఏరువాకై తిరిగి లేస్తా, పంచ మాగ్ని, ఉత్తర, ఇంకెంత దూరం, మా ఎర్ర ఓబనపల్లె, ధనస్సు, చంద్రవంక, గంగ జాతర వంటి రచనల తర్వాత వచ్చిన ఈ ఆత్మకథ కూడా ఎజ్రా శాస్త్రి రచనల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. సహజమైన భాషలో సాగుతూ, అస్పృశ్యత, వివక్ష, అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను ప్రశ్నిస్తుంది. ఈ పుస్తకం చదివిన తర్వాత ఇది ఒక్క ఎజ్రా శాస్త్రి జీవితకథ కాదని, ఈ దేశంలోని లక్షలాది అణగారిన జీవితాల సామూహిక ఆత్మకథ అని అనిపిస్తుంది.

## తీరానికి తెలియని లోతు

ఆమె ఓ సముద్రం...
తనలో
లావాలా మరిగే బాధను
దాచుకుని
పైకి మాత్రం
అలల అల్లరిలా
నవ్వుతుంది.
ఆమె నవ్వు
తీరాన్ని తాకే
కెరటంలాంటిది...
చూసేవారికి ఆనందమే
కనిపిస్తుంది.
కానీ ఆ నవ్వు వెనుక
దాగిన బాధ
సముద్రపు లోతుల్లా
ఎవరికీ కనిపించదు.
ఆమె మౌనం
నిశ్శబ్ద
సముద్రంలాంటిది...
పైకి ప్రశాంతంగా
కనిపించినా,
లోపల మాత్రం
ఎన్నో అలజడులని
దాచుకుంటుంది.
ఆమె కోపం
ఒక్కసారిగా ఎగిసే
తుఫానులాంటిది...
ఎన్నాళ్లుగానో దాచుకున్న
ఆవేదన
అలలై తీరాన్ని తాకుతుంది.
తుఫాను తగ్గిన తర్వాత
సముద్రం మళ్లీ
ప్రశాంతమవుతుంది...
ఆమె కూడా
తన కన్నీళ్లను
తుడుచుకుని
మళ్లీ చిరునవ్వుతుంది.
ఎందరో
ఆమె జీవితంలోకి
వస్తారు...
తీరాన్ని తాకి వెళ్లిపోయే
కెరటాల్లా.
వాళ్లు వదిలిన జ్ఞాపకాలు
ఇసుకపై అడుగుజాడల్లా
కొంతకాలం కనిపించి
కాలంతో చెరిగిపోతాయి.
కానీ ఆమె లోతు మాత్రం
ఎవరి రాకతోనూ,
ఎవరి వెళ్లిపోవడంతోనూ
మారదు.
ఆమె కన్నీళ్లలో
కేవలం బాధ ఉండదు...
మునిగిపోయిన కలలు,
చెప్పుకోలేని మాటలు,
దాచుకున్న జ్ఞాపకాలు
ఉంటాయి.
సముద్రపు లోతుకు
ఎంత కొలిచినా ముగింపు
ఉండదు...
ఆమె మనసు లోతుకూ
అంతే.
సముద్రానికి తీరం
ఉంటుంది...
కానీ దాని లోతుకు అంతం
ఉండదు.
ఆమె జీవితానికి హద్దులు
ఉండొచ్చు...
కానీ ఆమె కలలకు
ఎప్పటికీ హద్దులు
ఉండవు.
ఆమె ఓ సముద్రం...
అలల్లో నవ్వుతూ,
లోతుల్లో బాధను
దాచుకుంటూ,
తుఫానుల్లో కోపాన్ని
పలుకుతూ,
నిశ్శబ్దంలో తన కథను
మోస్తూ ఉంటుంది.
ఆమెను అర్థం
చేసుకోవాలంటే
తీరంపై నిలబడటం
కాదు...
ఆమె లోతుల్లోకి దిగాలి.

రామిశెట్టి కావ్య
9390721569

# భారతీయ కవిత



## వాడు దొరకలేని గానీ

బండకేసి ఉతకాలి
కళ్ళు డిక్కీలో పెట్టుకుని పోతున్నట్టు
నాలుగు పయ్యల యమపాశమై
రెండు కాళ్ళ మనిషిని
పులి ఈడ్చుకుని పోయినట్టు
పోయిండు
బలుపు గాడిద చెవులు పీకి చేతిల పెట్ట
పాపం వలస కార్మికుడు
అన్యాయమయ్యిండు
ఇంటి దగ్గర ఎంత చెప్పి వచ్చిండో
తిరిగి వస్తానని
నమ్మకం ఎలా బోధించిండో
తీపి తీపి కలలు మోసుకొస్తానని
ఏమి హామీ ఇచ్చిండో
ఎక్కడ పుట్టిండో
ఇక్కడ ఆగమయ్యిండు
రోడ్డెక్కితే నెత్తుటి మరక
గుండెను మెలిపెడుతున్నది
ఉండలు ఉండలుగా గడ్డ కట్టిన
దుఃఖం
బొట్లు బొట్లుగా రాలుతున్నది
లోపల శిశిరమేదో ఆవహించినట్టు
పండుటాకులా కురుస్తున్నది
ఆడుతూ పాడుతూ
బడికి నడిచి పోయే పిల్లలు యాదికొస్తే
భయం గాండ్రింపులకు
వాళ్ళు వాణికి పోతున్నది
ఊరడింపు మాటలు ఎన్ని చెప్పు
మనసు లోని వెన్నతనం కూడా
పెద్ద శాపమే.

నేల ఈనెలకై జగడాలు
నీటి అలలపై నిర్బంధాలు
ఆకాశ అవృతాలపై
అభ్యంతరాలు
ప్రాణవాయువుపై
పరిమితులు




## చెరసాల

అణ్వాయుధాల
అడ్డుగోడలు
వెరసి! ప్రపంచమొక
పెద్ద చెరశాల
దినదినం ఆమెచుట్టూ
మురికి పేరుకు
పోతోంది
క్షణక్షణం ఆమె
మెడచుట్టూ
ఉచ్చు! గట్టిగా
బిగుసుకుంటోంది
జహాపనాల
జవాబుదారీతనం
ఒకప్పుడు ఓటరనే
భయముండేది
ఇప్పుడు తోటి
వలసదారుడనే
కనీస ఇంగితం కూడా
కరువైపోతోంది
నిటారుగా
నిలబడాలని
ప్రయత్నించావో
నిచ్చెన పైనుండి
జారిపడతావ్!
జాగ్రత్త వంగి వంగి
దండాలు
పెట్టకపోతివో
పాగిలి పాగిలి
పొర్లుదండాలు
పెట్టాల్సివస్తుంది
ప్రశ్న అనే
జడపదార్థాన్ని
ఆశ్రయించావో
అన్యాయంగా
అదృశ్యమై పోతావ్!
పరిస్థితి మునుపెన్నడూ
లేనంత దిగజారి
భీభత్సరస నాటకంతో
పరిహసిస్తోంది!
ప్రత్యామ్నాయ
పరిష్కారం కోసం
ప్రయత్నించే ఓ
సాహసీ..!
ఒక్కొక్క ఊచను
ఒడులుచేస్తూ
ప్రతీ నిమిషం
ప్రతిఘటిస్తూ
గట్టిగా హత్తుకున్న
హతరాష్ట్ర కౌగిలినుండి
ఆమెను బేషరతుగా
విడిపించుకో!!

# తలుపు తట్టే అతిథులు లేని ఇల్లు

ఒకప్పుడు ఇంటి తలుపు అంటే కేవలం లోపలికి, బయటికి వెళ్లే మార్గం కాదు... అది మనుషుల మధ్య బంధానికి ఒక ద్వారం. సాయంత్రం వేళ గుమ్మం దగ్గర కూర్చున్న పెద్దమనిషి చూపు దారివైపు ఉండేది. ఎవరు వస్తున్నారో చూడటంలో ఒక ఆనందం ఉండేది. దూరం నుంచి కనిపించిన మనిషి మనవాడా, బంధువా, స్నేహితుడా, పొరుగువాడా అని గుర్తుపట్టేంత దగ్గరితనం ఉండేది. తలుపు తట్టిన శబ్దం వినిపిస్తే ఇంట్లోని పిల్లలు పరుగెత్తుకుంటూ వెళ్లేవారు. "ఎవరో వచ్చారు!" అనే ఒక్క మాట ఇంటి నిశ్శబ్దాన్ని పండుగగా మార్చేది. తలుపు తెరిచిన వెంటనే ఎదురుగా కనిపించే మనిషి ముఖంలో ప్రయాణపు అలసట ఉన్నా, ఇంటి గడప దాటిన క్షణంలో ఆ అలసట కరిగిపోయేది. "రండి... రండి..." అనే ఆహ్వానంలోనే ఆ ఇంటి మనసు కనిపించేది. ఇప్పుడు అదే తలుపులు ఉన్నాయి. గోడలు ఉన్నాయి. ఇళ్లు ఉన్నాయి. అలంకరణలు ఉన్నాయి. ఖరీదైన ఫర్నిచర్ ఉంది. వెలుగులు ఉన్నాయి. భద్రతా తాళాలు ఉన్నాయి. కానీ తలుపు తట్టే మనుషులు తగ్గిపోయారు. తలుపు తెరిచే ఆత్మీయత కూడా తగ్గిపోయింది. ఒకప్పుడు "ఎప్పుడు వస్తారు?" అని ఎదురు చూసిన ఇల్లు... ఇప్పుడు "ఎందుకు వచ్చారు?" అని అడిగే స్థితికి చేరిందా? అనే ప్రశ్న మనసును కలచివేస్తోంది. పాత ఇళ్లలో అతిథి రావడం ఒక భారంగా భావించేవారు కాదు. అతిథి అంటే అదనపు ఖర్చు కాదు... అదనపు ఆనందం. ఇంట్లో ఉన్న అన్నం కొంచెం తక్కువైనా పంచుకునేవారు. కూర తక్కువైతే పప్పులో నీళ్లు కలిపేవారు. కానీ వచ్చిన మనిషిని ఖాళీ కడుపుతో పంపించేవారు కాదు. ఒక గ్లాసు నీళ్లు, ఒక కప్పు మజ్జిగ, ఒక ముద్ద అన్నం... ఆతిథ్యానికి అంతకంటే పెద్ద నిర్వచనం అవసరం ఉండేది కాదు. అతిథి వచ్చినప్పుడు పిల్లలు కూడా సంతోషించేవారు. కొత్త మనిషి ఇంట్లోకి వస్తే కథలు మొదలయ్యేవి. పెద్దలు గతాన్ని గుర్తు చేసుకునేవారు. బంధువుల గురించి మాట్లాడేవారు. పాత సంఘటనలు బయటకు వచ్చేవి. నవ్వులు




వినిపించేవి. ఇంటి గోడలకు కూడా జీవం వచ్చినట్టుండేది. ఒక మనిషి రాకతో ఇంటి వాతావరణం మారిపోయేది. అదే నిజమైన ఇల్లు. ఇప్పుడు మన ఇళ్లలో సౌకర్యాలు పెరిగాయి. కానీ సమయం తగ్గింది. ఒకప్పుడు అతిథి కోసం గంటల తరబడి ఎదురు చూసేవారు. ఇప్పుడు ఎవరో వస్తానంటే ముందుగా "ఎంతసేపు ఉంటారు?" అనే లెక్క మొదలవుతోంది. అకస్మాత్తుగా ఎవరైనా తలుపు తడితే అసౌకర్యంగా భావించే పరిస్థితి ఏర్పడుతోంది. "ముందు ఫోన్ చేసి రావాలి కదా!" అనే మాట సహజంగా మారిపోయింది. అది తప్పు అని చెప్పడం కాదు. ఆధునిక జీవితంలో ప్రతి ఒక్కరికీ తన పని, తన సమయం, తన బాధ్యతలు ఉన్నాయి. ముందుగా సమాచారం ఇవ్వడం అవసరమే. కానీ ఆ సౌకర్యం మనసుల మధ్య గోడగా మారకూడదు. ఫోన్ చేయకపోతే ఇంటికి రావద్దనే భావన పెరిగితే, ఒక రోజు ఫోన్ చేసినా రావడానికి ఎవరూ ఉండకపోవచ్చు. ఎందుకంటే సంబంధాలు కూడా సాగు చేయాల్సిందే. వాటికి సమయం కావాలి. పలకరింపు కావాలి. కలుసుకోవడం కావాలి. ఒకప్పుడు పండుగ అంటే బంధువుల రాక. సంక్రాంతి ముందు ఇంటిని శుభ్రం చేయడమే కాదు... ఎవరెవరు వస్తారో ఎదురుచూడటం. దూరంగా ఉన్న అన్న వస్తాడా? అక్క వస్తుందా? మామ వస్తాడా? అత్త వస్తుందా? పిల్లలు ఎప్పుడు వస్తారు? అనే ప్రశ్నలతో ఇల్లు నిండిపోయేది. వంటింట్లో పనులు పెరిగేవి. కానీ ఆ పనిలోనే ఆనందం ఉండేది.


ఇప్పుడు పండుగ రోజున కూడా ప్రతి ఒక్కరి చేతిలో ఒక ఫోన్. కుటుంబం ఒకచోట కూర్చున్నా ప్రతి ఒక్కరూ వేరే ప్రపంచంలో ఉంటున్నారు. పండుగ ఫోటో సోషల్ మీడియాలో పెట్టబడుతుంది. కానీ పండుగను కలిసి జీవించే అనుభూతి తగ్గిపోతోంది. అతిథి రావడం అంటే కేవలం భోజనం పెట్టడం కాదు. మన జీవితంలో ఒక భాగాన్ని మరొకరితో పంచుకోవడం. అతిథి మన ఇంటికి వచ్చినప్పుడు అతనితో పాటు అతని కథ కూడా వస్తుంది. అతని ప్రయాణం వస్తుంది. అతని సంతోషం వస్తుంది. అతని బాధ వస్తుంది.

మనం వినడానికి సమయం కేటాయించినప్పుడు అతను కేవలం అతిథిగా ఉండడు... మన మనిషిగా మారిపోతాడు. పాత తరం ఇళ్లలో ఒక ప్రత్యేకమైన సంస్కృతి ఉండేది. "అతిథి దేవోభవ" అనే భావన కేవలం పుస్తకాల్లో ఉండేది కాదు. అది రోజువారీ జీవితంలో కనిపించేది. ఇంటి గుమ్మం దాటిన మనిషి ఎవరో ముందుగా అడగకుండా "రండి కూర్చోండి" అని చెప్పే సంస్కారం ఉండేది. అతను పేదవాడైనా, ధనవంతుడైనా, పరిచయస్తుడైనా, దూరపు బంధువైనా... గడప దాటిన క్షణంలో అతిథే. ఆ ఆతిథ్యంలో ఒక గొప్ప మానవత్వం దాగి ఉండేది. మనిషి విలువ అతను ఏమి తీసుకొచ్చాడన్నదిలో కాదు... అతను మన ఇంటి గడప దాటినప్పుడు మనం ఎలా స్వాగతించామన్నదిలో ఉండేది. ఇప్పుడు మనం మన ఇళ్లను భద్రంగా చేసుకున్నాం. తలుపులకు తాళాలు. గేట్లకు తాళాలు. కెమెరాలు. అలారాలు. డిజిటల్ డోర్‌బెల్స్. ఇవన్నీ భద్రతకు అవసరమే. కానీ మనసుకు మాత్రం ఏ తాళం? మనసు తలుపులు కూడా మూసుకుపోతే ఎవరు తట్టినా లోపలికి రారు. ఒకప్పుడు గుమ్మం ముందు చెప్పులు ఎక్కువగా కనిపిస్తే ఇల్లు కళకళలాడేది. ఇప్పుడు గుమ్మం ముందు చెప్పులు లేకపోవడం నిశ్శబ్దానికి గుర్తుగా మారుతోంది. ఒకప్పుడు వంటింట్లో గిన్నెల శబ్దం వినిపించేది. ఇప్పుడు వంట కూడా ఒక్కొక్కరి సమయానికి ఒక్కొక్కరుగా జరుగుతోంది. ఒకప్పుడు భోజనం ఒక సామూహిక అనుభవం. ఇప్పుడు అది వ్యక్తిగత అవసరంగా మారుతోంది. అతిథులు తగ్గిపోవడం వెనుక మరో పెద్ద కారణం కూడా ఉంది — మనం ఇతరుల ఇళ్లకు వెళ్లడం కూడా తగ్గించేశాం. "వారికి ఇబ్బంది కలుగుతుందేమో" అనే భావన మంచిదే. కానీ అదే భావన ఎక్కువైతే సంబంధాలు చనిపోతాయి. బంధాన్ని నిలబెట్టుకోవడానికి కొన్నిసార్లు తలుపు తట్టాలి. "ఎలా ఉన్నారు?" అని అడగాలి. "ఎప్పుడో రావాలి" అనే మాటను నిజం చేయాలి. మన జీవితంలో కొన్ని తలుపులు ఒక్కసారి మాత్రమే తెరుచుకుంటాయి. వృద్ధ తల్లిదండ్రుల గది తలుపు. బాల్య స్నేహితుడి ఇల్లు. పాత బంధువు గుమ్మం. మనం రేపు వెళ్దామని వాయిదా వేసుకుంటూ ఉంటే ఒక రోజు ఆ తలుపు శాశ్వతంగా మూసుకుపోవచ్చు. అప్పుడు మన చేతిలో మిగిలేది ఒకే మాట — "అప్పుడే వెళ్లి ఉండాల్సింది." అందుకే తలుపు తట్టే మనుషులు ఉన్నప్పుడే మనం అదృష్టవంతులు. మన కోసం ఎవరో వస్తున్నారు అంటే మన జీవితంలో మనం ఎవరికో ఒకరికీ అవసరమైన వాళ్లం అన్న మాట. మన ఇంటి గుమ్మం మీద ఎవరో అడుగుపెడుతున్నారు అంటే మనం ఇంకా ఎవరో ఒకరి జ్ఞాపకంలో ఉన్నాం అన్నమాట. ఇల్లు పెద్దదా చిన్నదా అన్నది ముఖ్యం కాదు. ఆ ఇంట్లో నవ్వులు ఉన్నాయా అన్నదే ముఖ్యం. గదులు ఎన్ని ఉన్నాయన్నది కాదు. ఆ గదుల్లో మనుషులు ఒకరినొకరు పిలుస్తున్నారా అన్నదే ముఖ్యం. భోజనపట్టిక ఎంత అందంగా ఉందన్నది కాదు. దాని చుట్టూ కలిసి కూర్చునే మనుషులు ఉన్నారా అన్నదే ముఖ్యం.

ఒక రోజు మన ఇల్లు చాలా పెద్దదై ఉండొచ్చు. కానీ తలుపు తట్టే మనిషి లేకపోతే ఆ ఇల్లు ఎంత ఖాళీగా అనిపిస్తుందో అప్పుడే తెలుస్తుంది. అందుకే ఇల్లు కట్టుకోవడం కంటే ఇంటిని బతికించడం ముఖ్యం. ఇంటిని బతికించేది గోడలు కాదు... మనుషులు. మనుషులను నిలబెట్టేది డబ్బు కాదు... మమకారం. అతిథి వచ్చినప్పుడు ఇంట్లో ఉన్నవన్నీ బయటకు తీసి పెట్టాల్సిన అవసరం లేదు. మనసు మాత్రం తెరవాలి. ఒక కప్పు టీతో పాటు ఒక ఆప్యాయమైన మాట ఇవ్వాలి. భోజనం పెట్టలేకపోతే కనీసం నీళ్లు ఇవ్వాలి. ఎక్కువసేపు మాట్లాడలేకపోతే ఐదు నిమిషాలు మనస్ఫూర్తిగా వినాలి. మనిషికి కావాల్సింది ఎప్పుడూ పెద్ద సహాయం కాదు. "నువ్వు వచ్చావు... నాకు సంతోషంగా ఉంది" అనే ఒక్క మాట కూడా చాలాసార్లు జీవితాంతం గుర్తుండిపోతుంది. మనిషి జీవితంలో చివరికి జ్ఞాపకాలు మాత్రమే మిగులుతాయి. పెద్ద ఇల్లు, కారు, ఆస్తులు, సంపద అన్నీ ఒకరోజు ఇతరుల చేతుల్లోకి వెళ్లిపోతాయి. కానీ మనం ఎవరి ఇంటి గుమ్మం దగ్గర కూర్చున్నామో, ఎవరు మన ఇంటికి వచ్చి నవ్వారో, ఎవరితో కలిసి భోజనం చేశామో, ఎవరి కన్నీరు తుడిచామో, ఎవరి బాధ విన్నామో... ఇవే మన జీవితాన్ని నిజంగా నింపుతాయి. అందుకే తలుపు తట్టే అతిథులు లేని ఇల్లు గురించి ఆలోచించినప్పుడు మనం కేవలం ఒక ఇంటిని చూడకూడదు. మన సమాజాన్ని చూడాలి. మన సంబంధాలను చూడాలి. మన కుటుంబాలను చూడాలి. మనలో పెరుగుతున్న ఒంటరితనాన్ని చూడాలి. మనకు మళ్లీ గుమ్మం ముందు చెప్పుల వరుస కావాలి. వంటింట్లో నవ్వులు కావాలి. పిల్లల కేరింతలు కావాలి. పెద్దల కథలు కావాలి. స్నేహితుల పలకరింపులు కావాలి. బంధువుల రాక కావాలి. "రండి" అనే ఆహ్వానం కావాలి. "మళ్లీ ఎప్పుడు వస్తారు?" అనే ప్రశ్న కావాలి. తలుపు తట్టే శబ్దం వినిపించినప్పుడు చిరాకు పడకుండా ఒక్కసారి ఆగి ఆలోచిద్దాం — ఈ శబ్దం మన ఇంటి అదృష్టానికి గుర్తేమో! ఎవరో మనల్ని గుర్తు చేసుకున్నారు. ఎవరో మనతో సమయం గడపాలని వచ్చారు. ఎవరో తమ జీవితంలో ఒక చిన్న భాగాన్ని మనతో పంచుకోవాలని వచ్చారు. తలుపు తెరవండి. ఎదురుగా ఒక మనిషి ఉంటాడు. అతని చేతిలో బహుమతి ఉండకపోవచ్చు. అతని దగ్గర డబ్బు ఉండకపోవచ్చు. అతను పెద్ద హోదాలో ఉండకపోవచ్చు. కానీ అతను తీసుకొచ్చేది ఒకటి ఉంటుంది — మమకారం. ఆ మమకారాన్ని తలుపు దగ్గరే నిలిపివేయకండి. లోపలికి ఆహ్వానించండి. ఒక కప్పు నీళ్లు ఇవ్వండి. ఒక కప్పు టీ ఇవ్వండి. ఒక మాట మాట్లాడండి. ఒక జ్ఞాపకం పంచుకోండి. ఒక నవ్వు పంచుకోండి. ఎందుకంటే రేపు తలుపు తట్టే మనిషి ఉండకపోవచ్చు. కానీ ఈరోజు మీరు తెరిచిన తలుపు... ఎవరో ఒకరి జీవితంలో ఒక అందమైన జ్ఞాపకంగా మిగిలిపోవచ్చు. ఇల్లు అంటే గోడలు కాదు... తలుపు తట్టే మనుషులు. సంబంధం అంటే పరిచయం కాదు... ఒకరికి ఒకరు తలుపులు తెరిచి ఉంచుకోవడం. జీవితం అంటే ఒంటరిగా బతకడం కాదు... మన గడప దాటి వచ్చిన మనిషిని మనసులోకి ఆహ్వానించడం. తలుపులు మూసుకుపోకముందే మనసులు తెరవాలి. ఎందుకంటే ఒక తలుపు మూసుకుంటే బయట మనిషి నిలబడిపోతాడు... కానీ ఒక మనసు మూసుకుంటే లోపలున్న మనిషే ఒంటరిగా మిగిలిపోతాడు.



ఎం రవీందర్
7901503777




# ధరణి... రైతుల గాథ

ఎవరూ స్పృశించని సమకాలీన సమస్యలను తీసుకొని, వాటిని నవలలుగా మలచడంలో మెట్టు మురళీధర్ ప్రత్యేకతనే వేరు. గతంలో కేంద్ర ప్రభుత్వం హఠాత్తుగా తీసుకున్న పెద్ద నోట్ల రద్దు, అది ప్రజల జీవితాలలో సృష్టించిన సంక్షోభాన్ని వివరిస్తూ "ఆ యాభై రోజులు" నవల రాశాడు. కరోనా విజృంభణను, కరోనా వల్ల చెల్లాచెదురైన జీవితాలను, వలస కూలీల విషాదాన్ని "కనిపించని శత్రువు" లో చిత్రించారు. పారంపర్యంగా వచ్చే రైతుల భూములు, పొలాలు ధరణి పోర్టల్ తో, వారివి కాకుండా చేసే మాయాజాలాన్ని "ధరణి" నవలలో బట్టబయలు చేశారు. ప్రభుత్వం నడిపించే ఎన్నో వ్యవస్థల్లో రెవెన్యూ వ్యవస్థ అతి ముఖ్యమైనది. ప్రభుత్వాలు మారుతున్నప్పుడల్లా రెవెన్యూ వ్యవస్థ కుదుపులకు లోనవుతోంది. చట్టాలంటూ, సవరణలంటూ పాలకులు, తమ మార్క్ ను అందులో చూపించే ప్రయత్నం చేస్తున్నారు. అందుకే రెవెన్యూ వ్యవస్థ ఒక ప్రయోగశాల అయింది. ఏ ప్రభుత్వం వచ్చినా చట్టాలు, సవరణలు చేస్తున్నారు తప్ప రైతుల సమస్యలకు మూల కారణమైన 'సమగ్ర భూ సర్వే' చేయడం లేదు. నిజాం కాలంలో జరిగిన సర్వే నే ఇప్పటికీ మనకు ఆధారంగా ఉంది. అందుకే భూ సమస్యలు పెరిగిపోతున్నాయి. మలిదశ తెలంగాణ ప్రజా ఉద్యమం ఫలితంగా ఏర్పడిన కొత్త తెలంగాణ రాష్ట్రంలో కూడా, ప్రజలు ఊహించని రీతిలో పరిపాలన సాగింది. పది జిల్లాల తెలంగాణను 33 జిల్లాలుగా విభజించి, అధికారాన్ని వికేంద్రీకరించామని చెబుతూనే మరింత కేంద్రీకరించారు.

రాష్ట్ర అవతరణకు ముందున్న గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థను రద్దు చేశారు. ఆర్డీవోలకు, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్లకు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లకు, భూసేకరణ అధికారులకు ఏ అధికారాలు లేకుండా చేశారు. వారికి పైన ఉండే అధికారులైన జాయింట్ కలెక్టర్లకు, అడిషనల్ జిల్లా మెజిస్ట్రేట్ లకు ఉన్న అధికారాలను కూడా తీసేశారు. గతంలో మండల స్థాయిలో తహసిల్దారుచే స్థానికంగా పరిష్కారమైన భూ సంబంధిత తగాదాలు, ఫలితంగా చట్టప్రకారం కస్టోడియన్ గా ఉండాల్సిన ప్రభుత్వం, రైతుల భూములను కాపాడుతామనే భరోసా ఇవ్వలేని దుస్థితికి దిగజారింది. పైగా పారదర్శకతకు మారుపేరని చెబుతున్న డిజిటల్ యుగంలో, కంప్యూటర్ యుగంలో ఎవరైనా, ఎక్కడి నుంచైనా ధరణి పోర్టల్ లోని సమాచారాన్ని తారుమారు చేసే అవకాశాన్ని స్వార్థపరశక్తులకు ఇచ్చినట్టు అయింది. పట్టాదారుల ప్రమేయం లేకుండానే దొంగ సంతకాలు సృష్టించి అన్నదాతలైన పేద, చిన్న, సన్నకారు రైతుల జీవితాలను తీవ్ర సంక్షోభంలోకి నెడుతున్న దుస్థితి ఏర్పడింది.

మెట్టు మురళీధర్ రాసిన "ధరణి" నవల అటువంటి సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్లుగా పాఠకుల ముందు ఉంచింది. ఇందులో తల్లీ కొడుకులైన గౌరీ, గౌతంలు ప్రధాన పాత్రలు. గౌతం తండ్రి ఇద్దరు తాతలు తెలంగాణ విముక్తి కోసం తమ ప్రాణాల్ని అంకితమిచ్చారు. ఒక తాత నర్సింహులు, నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణను విముక్తి చేసే పోరాటంలో అసువులు బాశాడు. మరో తాత వీరమల్లు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన తొలిదశ తెలంగాణ ఉద్యమంలో పోలీసుకాల్పులకు బలయ్యాడు. ఇక తండ్రి సాంబశివుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఆత్మత్యాగం చేసుకున్నాడు. ఇలా తెలంగాణ కోసం ముగ్గురు వీరులని అంకితం ఇచ్చిన ఉన్నత కుటుంబం వారిది. అలాంటి కుటుంబానికి మున్నా అనే ఒక అవినీతి పొలిటికల్ లీడర్ వల్ల భయంకరమైన ఒక ఉపద్రవం వచ్చింది. గౌరీ కున్న రెండెకరాల భూమిని చట్టాల్లోని లొసుగులను ఆధారం చేసుకుని అక్రమంగా ఆక్రమించుకున్నాడు. మున్నా ఆ ఆక్రమణకు ధరణి రక్షణ కల్పించింది. ఈ పరిస్థితుల్లో తెలంగాణ సమాజం అమరవీరుల కుటుంబానికి మద్దతు ఇస్తుందా? లేక అవినీతి పొలిటికల్ లీడర్ కు వంత పాడుతుందా? అనేది ముఖ్యమైన విషయం గా పరిణమిస్తుంది.

ఇదే ఈ నవలకు కేంద్ర బిందువు. తమ భూమిని తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో గౌతం వేసే అడుగులు, ధరణి కారణంగా ఎదురవుతున్న అడ్డంకులే ఈ నవలలో ప్రధాన ఇతివృత్తం. వీటితోపాటు మితిమీరిన రాజకీయ జోక్యం, అపరిణత రాజకీయ నిర్ణయాలు సమాజాన్ని ఎంతగా దిగజారుస్తాయో, ధరణి నవల అద్భుతంగా చిత్రించింది. సామాజిక సంఘటితత్వం, అమలిన రాజకీయాలు, విలువల పరిరక్షణ – ఇవి మాత్రమే ఉన్నత సమాజ నిర్మాణానికి దోహదం చేస్తాయని ఆకాంక్షను నవల వెలిబుచ్చింది. ఇంకా ఇందులో కనిపించే తెలంగాణ సంప్రదాయాలు, చిట్ ఫండ్ మోసాలు, గిరి గిరి బ్యాంకు వడ్డీ వసూళ్లు, గ్రామీణ సంతలు మొదలైనవి – ఈ నవల యొక్క విస్తృతిని పెంచి నవలకు నిండుదనాన్ని ఇచ్చాయి.



# జాతీయం - అంతర్జాతీయం






## కేరళం డీవైఎఫ్ఐ అధ్యక్షురాలిగా చింతా జెరోమ్

**తిరువునంతపురం, ఆగస్టు 23 :**
సీపీఐ(ఎం) అనుబంధ యువజన విభాగం 'డెమొక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా' (డీవైఎఫ్ఐ) కేరళం విభాగం చరిత్రలో నూతన అధ్యాయం ఆవిష్కృతమైంది. సంస్థ రాష్ట్ర అధ్యక్షురాలిగా తొలిసారి ఒక మహిళా నేత ఎన్నికయ్యారు. త్రిశూర్‌లో జరిగిన 16వ రాష్ట్ర మహాసభలో చింతా జెరోమ్‌ను ఈ కీలక బాధ్యతలకు ఎంపిక చేశారు. ఈ విషయాన్ని డీవైఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు ఏ.ఏ. రహీం అధికారికంగా ప్రకటించారు.నూతన కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కల్లియాస్సేరి ఎమ్మెల్యే, ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం. విజిన్‌ను, కోశాధికారిగా ఆర్. రాహుల్‌ను నియమించారు. కొల్లాం జిల్లాకు చెందిన చింతా జెరోమ్.. ఎస్ఎఫ్ఐ ద్వారా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. కేరళ విశ్వవిద్యాలయం నుంచి ఆంగ్ల సాహిత్యంలో డాక్టరేట్ పొందిన ఆమె, ప్రస్తుతం డీవైఎఫ్ఐ కేంద్ర కమిటీతో పాటు సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. మరోవైపు, తిరువనంతపురం మాజీ మేయర్ ఆర్య రాజేంద్రన్‌కు 25 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర సెక్రటేరియట్‌లో చోటు దక్కింది. ఆమె భర్త, గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే కే. సచిన్ దేవ్‌కు నూతన ఉపాధ్యక్షులలో ఒకరిగా అవకాశం కల్పించారు.

## 'విండ్‌మిల్' కాదు.. ఎగిరే విద్యుత్ కేంద్రం!

- **ఎస్2000కి మరింత శక్తివంతమైన రూపం**
- **పరీక్షలో అన్ని దశలూ విజయవంతం**
- **చైనా మరో సంచలన ప్రయోగం**
- **ఎస్4000 వ్యవస్థ పరీక్ష విజయవంతం**
- **స్వచ్ఛ ఇంధన రంగంలో సాంకేతిక మైలురాయి**



**బీజింగ్, ఆగస్టు 23 :**
స్వచ్ఛ ఇంధన రంగంలో చైనా మరో కీలక సాంకేతిక ముందడుగు వేసింది. దేశీయంగా అభివృద్ధి చేసిన ఎస్4000 స్ట్రాటోస్ఫియర్ ఎయిర్‌బోర్న్ విండ్ ఎనర్జీ సిస్టమ్ (ఎస్ఏడబ్ల్యూఈఎస్)ను వాయువ్య చైనాలోని ఒక పరీక్షా కేంద్రంలో విజయవంతంగా పరీక్షించిందని 'గ్లోబల్ టైమ్స్' వెల్లడించింది. గాలితో విద్యుత్ ఉత్పత్తి చేయడంలో ఇప్పటివరకు ప్రధానంగా భూమిపై ఏర్పాటు చేసే భారీ విండ్ టర్బైన్లే ఉపయోగంలో ఉన్నాయి. అయితే ఎస్4000 విధానం అందుకు భిన్నం. నేలపై భారీ టర్బైన్ నిర్మాణాన్ని ఏర్పాటు చేయడానికి బదులుగా గాల్లో ఎగిరే పరికరాన్ని ఉపయోగించి అధిక ఎత్తులోని గాలిశక్తిని విద్యుత్‌గా మార్చే విధానాన్ని ఇది అనుసరిస్తుంది.

ఎస్4000 పరీక్షలో వ్యవస్థను పైకి ఎగరేయడం, నిర్దిష్ట ఎత్తులో స్థిరంగా ఉంచడం, విద్యుత్ ఉత్పత్తిని పరీక్షించడం, అనంతరం సురక్షితంగా తిరిగి తీసుకురావడం వంటి మొత్తం ప్రక్రియను పరిశీలించారు. క్లిష్టమైన, తీవ్రమైన అధిక ఎత్తు వాతావరణ పరిస్థితుల్లోనూ వ్యవస్థ విశ్వసనీయంగా పనిచేస్తుందా అన్నది ఈ పరీక్షలో ప్రధానంగా పరిశీలించారు. పరీక్షలో అన్ని సూచికలు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నట్టు సీసీటీవీ న్యూస్ వివరించింది.

ఎస్4000కు ముందు అభివృద్ధి చేసిన ఎస్2000 వ్యవస్థకు ఇది అప్‌గ్రేడ్ వెర్షన్. కొత్త కాన్ఫిగరేషన్‌తో ఎస్4000 మొత్తం పనితీరును గణనీయంగా మెరుగుపరిచారు. దీని గరిష్ఠ ఆపరేటింగ్ ఎత్తు 4,000 మీటర్ల వరకు ఉంటుంది. చైనాలోని అత్యధిక ప్రాంతాల్లో దీనిని మోహరించేందుకు ఈ సామర్థ్యం అనుకూలంగా ఉంటుందని సీసీటీవీ న్యూస్ నివేదించింది. ఎస్4000 మరో ప్రత్యేకత ప్రధాన విద్యుత్ గ్రిడ్ అవసరాలకు అనుగుణంగా నేరుగా పనిచేసేలా రూపొందించబడటం. అంటే ఉత్పత్తి చేసే విద్యుత్‌ను సాధారణ గ్రిడ్ విద్యుత్ సరఫరా అవసరాలకు అనుసంధానించే విధంగా వ్యవస్థను రూపొందించారు. దీనికి గరిష్ఠంగా 20 ఏండ్ల డిజైన్ సర్వీస్ లైఫ్‌ను నిర్దేశించినట్టు గ్లోబల్ టైమ్స్ తెలిపింది.

సాధారణంగా మనకు తెలిసిన విండ్ పవర్ అంటే భారీ టవర్లపై అమర్చిన బ్లేడ్లతో కూడిన విండ్ టర్బైన్లు. ఇవి భూమికి సమీపంలోని గాలిని వినియోగిస్తాయి. అయితే ఎస్4000 మాత్రం పూర్తిగా భిన్నమైన విధానాన్ని అనుసరిస్తుంది. ఇది ఒక ఎగిరే పరికరాన్ని ఉపయోగించి అధిక ఎత్తులోని గాలిశక్తిని వినియోగించుకునే విధంగా రూపొందించబడింది. గాలిని విద్యుత్‌గా మార్చడం కొత్త విషయం కాకపోయినా.. గాలిని వెతుక్కుంటూ ఆకాశంలోకి వెళ్లి విద్యుత్ ఉత్పత్తి చేయడం మాత్రం స్వచ్ఛ ఇంధన రంగంలో చైనా చేస్తున్న ఆసక్తికరమైన సాంకేతిక ప్రయోగమని నిపుణులు చెప్తున్నారు.



## సర్వం తానే...

- **అయోధ్య మందిర నిర్మాణం, కమిటీ నిర్ణయాల్లో ఆయన మాటే ఫైనల్**
- **ఆప్తులను కమిటీలో చేర్చారు**
- **వెలుగులోకి ట్రస్ట్ మాజీ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్ లేఖ**

**లక్నో :**
అయోధ్య రామమందిర విరాళాల వివాదం నేపథ్యంలో శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి పదవికి రాజీనామా చేసిన చంపత్ రాయ్ రాసిన తొమ్మిది పేజీల లేఖ వెలుగులోకి వచ్చింది. అయోధ్య రామ మందిర నిర్మాణం విషయంలో కర్త... కర్మ...క్రియ అన్నీ ఐఏఎస్ మాజీ అధికారి, ఆలయ నిర్మాణ కమిటీ చైర్మెన్ నృపేంద్ర మిశ్రాయేనని ఆయన ఆ లేఖలో వివరించారు. వచ్చే నెల 3వ తేదీన ట్రస్ట్ సమావేశమై సీఈఓను ఎంపిక చేస్తుందంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ లేఖ బయటకు వచ్చింది. విరాళాల దొంగతనం కుంభకోణం కారణంగా రారు జూన్ 26న తన పదవికి రాజీనామా చేయడం, కుంభకోణంపై విచారణ జరిపిన సిట్ ఆయనకు క్లీన్‌చిట్ ఇవ్వడం తెలిసిందే. ఆయన గత కొంతకాలంగా అయోధ్యలోనే తిష్ట వేసి సాధువులు, మత పెద్దలను కలుస్తున్నారు. దీంతో ఆయన మరోసారి ట్రస్ట్‌లో అడుగు పెడతారని ఊహాగానాలు వెలువడుతున్నాయి. గత నెల 6న జరిగిన ట్రస్ట్ సమావేశంలో రాయ్ రాజీనామాను ఆమోదించారు. ఈ నెల 18న ఆయన రాసిన లేఖ ఇప్పుడు వెలుగులోకి వచ్చింది.చంపత్ రాయ్ ఆ లేఖలో ఏం రాశారంటే...ట్రస్టులో పదిహేను మంది ట్రస్టీలు ఉన్నారు. ఆలయ నిర్మాణ కమిటీ ఛైర్మన్‌గా మిశ్రా నియమితులయ్యారు. ఆయన సూచన మేరకు ఆలయ నిర్మాణానికి ఎల్ అండ్ టీ సంస్థను ఎంపిక చేశారు. ఇతర భవనాల రూపకల్పన, నిర్మాణం కోసం నోయిడాకు చెందిన డిజైన్ అసోసియేట్ అనే సంస్థను ఎంపిక చేశారు. తనకు ఆప్తులైన కొందరు వ్యక్తులను నిర్మాణ కమిటీలోకి మిశ్రా తీసుకొచ్చారు. వారిలో ఒకరు ఆరు సంవత్సరాల వ్యవధిలో
కేవలం ఒకటి రెండు సందర్భాలలో మాత్రమే అయోధ్యను సందర్శించారు. కమిటీలోని మరో సభ్యుడితో భద్రతా సంబంధమైన విషయాలపై సంప్రదించే వారు. మిశ్రాతో కలిసి ఎన్‌బీసీసీ మాజీ చైర్మెన్ అనూప్ మిట్టల్ కమిటీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరయ్యే వారు. నిర్మాణ కమిటీ ప్రతి నెలా సమావేశమయ్యేది. కొంతకాలం పాటు ప్రతి పదిహేను రోజులకు ఒకసారి భేటీ జరిగేది. ఆలయ నిర్మాణానికి సంబంధించిన ప్రతి నిర్ణయం కమిటీలోనే తీసుకునే వారు. నిర్మాణ సంబంధమైన నిర్ణయాలన్నింటికీ మిశ్రా ఎప్పుడూ తనను తానే ముఖ్యుడిగా భావించుకునే వారు. ఆలయ నిర్మాణం పూర్తి కావడానికి మిశ్రాయే కారణం. కరోనా మహమ్మారి సమయంలో 2020 జూన్‌లో ప్రారంభమైన ఈ భారీ రాతి ఆలయ నిర్మాణం 2026 జూన్‌లో పూర్తయింది. సమస్యలు ఎదురైనప్పుడు మిశ్రా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి నిపుణులను రప్పించి వారి సలహా మేరకు వాటిని పరిష్కరించే వారు. చాలా మంది నిపుణులు సేవాభావంతోనే సలహాలు ఇచ్చారు. ఎలాంటి పారితోషికం తీసుకోలేదు.దివంగత వీహెచ్‌పీ నేత అశోక్ సింఘాల్ సలహాలను మిశ్రాకు తెలియజేసే వారు. జైకక్డేకర్ నేతృత్వంలోని డిజైన్ అసోసియేట్ సంస్థను ఇతర భవనాల కోసం మిశ్రా ఎంపిక చేశారు. కాగా 70 ఎకరాల ఆలయ కాంప్లెక్స్‌ను రెండు భాగాలుగా విభజించా రని రాయ్ లేఖలో వివరించారు. భక్తుల సౌకర్యాలను వివరించారు. ట్రస్ట్ ఖాతాలను ఎస్‌బీఐ, పీఎన్‌బీ, బీఓబీ నిర్వహించాయని, ఆన్‌లైన్ బ్యాంక్ బదిలీల ద్వారా చెల్లింపులు జరిగాయని చెప్పారు. మిట్టల్ పాత్రపై రాయ్ ఏమన్నారంటే...ఆయన ఇంజినీరింగ్ విషయాలపై మిశ్రాకు సలహాదారుడిగా పనిచేశారు. కమిటీ సమావేశాలకు సంబంధించిన లిఖితపూర్వక పత్రాలను సిద్ధం చేసే వారు. మిట్టల్ కుమారుడు, సివిల్ ఇంజినీర్ యశ్ మిట్టల్ కూడా క్రమం తప్పకుండా సమావేశాలకు హాజరయ్యే వారు. తన ల్యాప్‌టాప్‌లో సమావేశ వివరాలను టైప్ చేసే వారు.

## మీమ్స్.. రీల్స్

- **నిరసనలు.. ఆందోళనలు...**
- **ఒకప్పుడు వాట్సాప్, ఎక్స్‌లో 'విపరీత' ప్రచారాలు**
- **నేడు ఇన్‌స్టాగ్రాంలో కొత్త రకం సవాల్**
- **సీరియస్ మోడీ' నుంచి ' క్యాజువల్ మోడీ' వరకు**
- **బీజేపీని ఇరుకున పెడుతున్న యువత నిరసనలు**
- **మంత్రులకు 'సోషల్‌మీడియా రిపోర్ట్‌కార్డు'**
- **యువత ప్రభావంతో మారుతున్న రాజకీయ వాతావరణం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 23 (ఎ.ఎం.ఎస్) :**
దశాబ్దకాలంగా వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ వంటి వేదికల ద్వారా తమ రాజకీయ సందేశాలను బలంగా ప్రచారం చేసిన బీజేపీకి ఇప్పుడు కొత్త తరం సోషల్‌మీడియా వాస్తవం సవాల్‌గా మారుతోంది. ముఖ్యంగా జెన్ జీని చేరుకునేందుకు ప్రధాని మోడీ, బీజేపీ ఇన్‌స్టాగ్రామ్‌లో కొత్త శైలిని ఎంచుకుంటోంది. ఇందుకోసం నానా తంటాలు పడుతోంది. ఢిల్లీలో విద్యార్థులు, యువత నిరసన అనంతరం ఈ మార్పు కనబడింది. 'హలో ఫ్రెండ్స్' అంటూ ప్రధాని మోడీ ఇన్‌స్టా రీల్స్‌లో స్పందించినప్పటికీ.. యువత దానిని సీరియస్‌గా తీసుకోవడం లేదు. పైగా దానిని ఒక 'క్రింజ్' కంటెంట్‌గా చూస్తోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. భారత రాజకీయాల్లో సోషల్‌మీడియాను విరివిగా వినియోగించు కొని ప్రజల మెదళ్లను కలుషితం చేయడంతో బీజేపీ ముందుంటుంది. ఇది ఎంతలా మారిందంటే 'వాట్సాప్'లో వచ్చే గాలి వార్తలు కూడా నిజమని నమ్మించేలా. అందుకే ఆ పార్టీకి 'వాట్సాప్ యూనివర్సిటీ' అనే వ్యంగ్యమైన ట్యాగ్ వచ్చింది. ఒక్క వాట్సాప్ మాత్రమే కాదు.. ఫేస్‌బుక్ పేజీలు, ఎక్స్ ఖాతాల ద్వారా ఆ పార్టీ తాను తన రాజకీయ సందేశాన్ని విస్తృతంగా తీసుకెళ్లింది. అయితే సోషల్‌మీడియా ప్రపంచం మారుతోంది. యువత ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, మీమ్స్, షార్ట్ వీడియోలు, లైవ్‌స్ట్రీమ్స్ ద్వారా రాజకీయాలను చూస్తున్న తరుణంలో.. పాత డిజిటల్ వ్యూహాలు సరిపోతాయా అన్న ప్రశ్న బీజేపీ ముందుకొచ్చింది.

ప్రధాని మోడీ వ్యవహార శైలిలో కూడా మార్పు కనిపించింది. ఇన్నేండ్లు తనకు రాజకీయంగానూ, సామాజిక మాధ్యమాల్లో తిరుగు



లేదని భావించిన మోడీకి తాజా పరిణామాలు రుచించడం లేదు. ఇన్నేండ్లు బీజేపీ ఐటీ సెల్‌తో విస్తృతంగా అవాస్తవాలను ప్రచారం చేస్తూ, ప్రత్యర్థులపై బురద జల్లుతూ లాభం పొందారు. ఓ విధంగా సీరియస్ ప్రధానిగా కనిపించారు. అయితే ఇన్‌స్టా రీల్స్, యూట్యూబ్ షార్ట్స్ వంటి వాటి ఎఫెక్ట్‌తో ఆయన ఇప్పుడు ఒక క్యాజువల్ మోడీలా కనబడుతున్నారని విశ్లేషకులు చెప్తున్నారు. గెట్ రెడీ విత్ మీ తరహా రీల్స్, యువతను ఫ్రెండ్స్ అంటూ సంబోధించే సెల్ఫీ స్టైల్ వీడియోలు, జెన్ జీలో ప్రాచుర్యం పొందిన భాషను ఉపయోగించడం వంటివి ఆయన సోషల్‌మీడియా కమ్యూనికేషన్‌లో కొత్త ప్రయోగాలుగా కనిపిస్తున్నాయి. అయితే ప్రధానికి స్టాగ్రామ్‌లో 106 మిలియన్లకు పైగా ఫాలోవర్లు ఉన్నప్పటికీ.. ఫాలోవర్ల సంఖ్య ఒక్కటే యువత రాజకీయ మద్దతును నిర్ధారించదని నిపుణులు చెప్తున్నారు. ఇటీవల దేశంలో జరిగిన యువత నిరసనలు బీజేపీ సోషల్‌మీడియా వ్యూహంపై కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. వ్యంగ్య ధోరణితో ప్రారంభమైన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఉద్యమం మీమ్స్, లైవ్‌స్ట్రీమ్స్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ ద్వారా విస్తరించింది. ఆన్‌లైన్ ట్రెండ్ అనేది నిరసనగా ఎలా మారుతుందో ఈ ఉద్యమం చూపిందని విశ్లేషకులు చెప్తున్నారు. యువత సోషల్‌మీడియా వినియోగాన్ని
బీజేపీ ఇంతకాలం అనుసరించిన పద్ధతుల్లో పూర్తిగా అర్థం చేసుకోలేదా అన్న చర్చ కూడా మొదలైంది. 'నీట్' విషయంలో యువత నిరసనల సమయంలో మోడీ చేసిన తొలి సెల్ఫీస్టైల్ వీడియోపై సోషల్‌మీడియాలో పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. ముఖ్యంగా ఆయన 'ఫ్రెండ్స్' అని చెప్పిన తర్వాత వచ్చిన విరామాన్ని నెటిజన్లు వివిధ రకాల ఎడిట్స్, జోక్‌లతో వైరల్ చేశారు. మోడీ సందేశాన్ని ఆయన ఉద్దేశించిన విధంగా కాకుండా వ్యంగ్యంగా ప్రచారం జరగడం అనేది బీజేపీ పొలిటికల్ కమ్యూనికేషన్‌లో కీలక సమస్యను బయటపెట్టిందని విశ్లేషకులు చెప్తున్నారు.

యువతను ఆకట్టుకోవాలంటే వారి భాషను, యాసను, రీల్స్ ఫార్మాట్‌ను అనుకరించడం మాత్రమే సరిపోదని నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నేండ్లు వ్యవహరించిన తీరుకు భిన్నంగా మోడీ, బీజేపీలు చేస్తున్న రీల్స్‌ను ఒక రాజకీయ కోణంలోనే యువత చూస్తోందని అంటున్నారు. ఇలాంటి వీడియోల్లో మాత్రం యువత, విద్యార్థుల నిరసనలకు కారణమైన అసలు సమస్యలపై మాత్రం సమాధానాలు కనిపించడం లేదన్న విమర్శలు కూడా వినిపిస్తున్నాయి.

మిచిగన్ విశ్వవిద్యాలయానికి చెందిన సోషల్‌మీడియా రాజకీయ వినియోగ నిపుణులు జోయోయాట్ పాల్ అభిప్రాయం ప్రకారం... వాట్సాప్, ఎక్స్‌లో ఉన్న మద్దతుదారుల నెట్‌వర్క్ ద్వారా ఒక సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం బీజేపీ బలంగా అలవర్చుకున్న వ్యూహం. కానీ ఇన్‌స్టాగ్రామ్‌లో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. అక్కడ ఒక చిన్న ఖాతా నుంచి వచ్చిన రీల్‌కు కూడా కోట్లాది వ్యూస్ రావచ్చు. అదే సమయంలో భారీ ఫాలోయింగ్ ఉన్న ఖాతా నుంచి వచ్చిన కంటెంట్ కొన్నివేల వ్యూస్‌కే పరిమితం కావచ్చు. కాబట్టి ఇందులో ఫాలోవర్ల సంఖ్యతో సంబంధం ఉండదనీ, ప్రజలను ఎంతగా ఎంగేజ్ చేస్తున్నదే కీలకం.

మోడీ తొలి ఇన్‌స్టాగ్రామ్ రీల్ వైరల్‌గా మారి 400 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించింది. యువతలో కొందరు దానిని తమదైన వ్యంగ్య శైలిలో ఎడిట్ చేసి పంచుకున్నారు. ఇది మోడీకి, బీజేపీకి ఇబ్బందిగా మారింది. కాబట్టి ఒక నాయకుడు పెట్టిన వీడియో ఎంతమందికి చేరిందన్నదే ముఖ్యం కాదనీ, అది చూసిన ప్రజలు దాన్ని ఏ అర్థంలో తీసుకున్నారు? అన్నదీ కీలకమని నిపుణులు చెప్తున్నారు.

యువతతో డిజిటల్ అనుసంధానం పెంచడంపై కేంద్ర మంత్రులకు కూడా 'అధిష్టానం' నుంచి సూచనలు వచ్చినట్టు తెలిసింది. నిరసనల సమయంలో మంత్రులు సోషల్‌మీడియా ఎంగేజ్‌మెంట్ పెంచుకోవాలని మోడీ సూచించినట్టు సమాచారం. అనంతరం మంత్రుల సోషల్ మీడియా పనితీరుపై రిపోర్ట్ కార్డు ఇచ్చి, వివిధ ప్లాట్‌ఫారమ్‌లలో మరింత చురుకుగా ఉండాలని సూచించినట్టు తెలిసింది. అదే సమయంలో 2015 నుంచి బీజేపీ సోషల్‌మీడియా విభాగానికి నాయకత్వం వహించిన అమిత్ మాలవీయ స్థానంలో మార్పు చోటుచేసుకోవడం కూడా చర్చకు దారితీసింది. నిరసనల సమయంలో బీజేపీకి వ్యతిరేకంగా ఏర్పడిన ఆన్‌లైన్ నెరేటివ్‌ను పార్టీ సమర్థంగా ఎదుర్కోలేకపోయిందన్న విమర్శలు ఈ పరిణామంతో ముడిపడ్డాయని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు.

భారత జనాభాలో 60 శాతానికి పైగా 35 ఏండ్లలోపు వారేననీ, 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి జెన్ జీ కీలక ఓటర్లుగా ఎదుగుతారని రాజకీయ పరిశీలకులు చెప్తున్నారు. ఈ కారణంతోనే రాజకీయ పార్టీలు వారిని చేరుకోవడంపై దృష్టి పెడుతున్నాయి. అయితే వారిని చేరుకోవడం కోసం రీల్స్ చేస్తే మాత్రమే సరిపోదనీ, వారి సమస్యలను అర్థం చేసుకొని, పరిష్కరించాలనీ, లేకపోతే కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి యువత నుంచి ఎదురైన చేదు అనుభవాలే కనిపిస్తాయని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.



## కూలిన గణపతి విగ్రహం

- **మహారాష్ట్రలో ఇద్దరు వ్యక్తులు మృతి**

**ముంబయి, ఆగస్టు 23 (ఎ.ఎం.ఎస్) :**
ముంబై భూలేశ్వర్‌లోని జయ అంబే చౌక్ వద్ద శనివారం రాత్రి గణపతి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విగ్రహం కూలిపోవడంతో సంకేత్ నేవ్వే (33), బ్రిజేష్ హేమంత్ జోషి (30) అనే వ్యక్తులు మరణించారు. ఈ ప్రమాదంలో ఐదేళ్లు, ఏడేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులతో సహా ఐదుగురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న వెంటనే బిఎమ్‌సి, పోలీసులు, అగ్నిమాపక దళం ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అంతరిక్ష రంగంలో వేగంగా పురోగమిస్తున్నాం

- **ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 23 (ఎ.ఎం.ఎస్) :**
జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు, శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నిన్న సేవా తీర్థ్‌లో అంతరిక్ష రంగానికి చెందిన 20 స్టార్టప్‌ల సీఈవోలు, వ్యవస్థాపకులతో సమావేశమై, భారత్‌లో అభివృద్ధి చెందుతున్న ప్రైవేట్ అంతరిక్ష రంగం, కొత్త సాంకేతికతలు, ఆవిష్కరణలు, భవిష్యత్ అవకాశాలపై చర్చించారు. ప్రపంచ అంతరిక్ష రంగంలో భారత్ వేగంగా పురోగమిస్తోందని, ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో భారతదేశం పెట్టుబడుల కేంద్రంగా మారుతోందని ఆయన పేర్కొన్నారు.

## అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరం

- **హార్మూజ్ జలసంధి తమదేనంటూ ట్రంప్ వ్యాఖ్యలు**
- **ఫలితంగా ఇరు దేశాల మధ్య సంక్షోభం**

**టెహ్రాన్, ఆగస్టు 23 :**
అగ్రరాజ్యం అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ప్రపంచ చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని 'అమెరికా కొత్త భూభాగం'గా అభివర్ణిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఈ మేరకు హర్మూజ్ జలసంధిని అమెరికా భూభాగంగా చూపిస్తున్న ఒక మ్యాప్‌ను ఆయన తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఆదివారం మరోసారి పోస్ట్ చేశారు. ఇరాన్‌పై కఠినమైన ఆంక్షలు విధించేందుకు అమెరికా సిద్ధమవుతున్న తరుణంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

గతంలోనూ ట్రంప్ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు.



సౌత్ కరోలినాలో జరిగిన ఓ ర్యాలీలో మాట్లాడుతూ "నేను హర్మూజ్ జలసంధిని ప్రస్తుతం అమెరికా భూభాగంగానే చూస్తున్నాను" అని స్పష్టం చేశారు. ఇరాన్ నౌకలు, ఓడరేవులపై అమెరికా నావికాదళం దిగ్బంధనం కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ జలమార్గం గుండా రాకపోకలను అమెరికాయే నియంత్రిస్తోందని, దీనిని అధికారికంగా అమెరికా భూభాగంగా ప్రకటించే ఆలోచనను కూడా ఆయన గతంలో ప్రస్తావించారు. ప్రపంచంలోని ఐదో వంతు సముద్ర చమురు రవాణా ఈ మార్గం గుండానే జరుగుతుంది.

## మేయర్ ఎన్నికల్లో గెలుపుదిశగా లెఫ్ట్ పార్టీ అభ్యర్థి

**బెర్లిన్, ఆగస్టు 23 :**
జర్మనీ రాజధాని బెర్లిన్‌లో ఎర్ర పతాకాలు రెపరెపలాడుతున్నాయి. అక్కడ జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్ష పార్టీ డీ లింకెకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోంది.
జర్మనీ పునరేకీకరణ తర్వాత, 1990లో బెర్లిన్ గోడ బద్దలైన తర్వాత మొట్టమొదటిసారిగా లెఫ్ట్ పార్టీ (డీ లింకె)కి చెందిన అభ్యర్థి బెర్లిన్ మేయర్‌గా ఎన్నిక కావచ్చు. సెప్టెంబరు 20న జరగనున్న బెర్లిన్ మున్సిపల్ ఎన్నికలకు లెఫ్ట్ పార్టీ జాబితాకు ఎలిఫ్ ఎరాల్ప (45) నాయకత్వం వహిస్తున్నారు. సోషలిస్టు టర్కిష్ వలసదారుల కుటుంబానికి చెందిన ఆమె తాజాగా నిర్వహించిన ఒపీనియన్ పోల్‌లో ఆధిక్యంలో ఉన్నారు. లెఫ్ట్ పార్టీ బెర్లిన్ నగరంలో ఎన్నికల ప్రచారం నిమిత్తం 18వేల మందికి పైగా వలంటీర్లను మోహరించింది. బెర్లిన్‌లో బాగా ఎక్కువగా ఉన్న ఇండ్ల అద్దెలపై, పెరుగుతున్న జీవన వ్యయ ప్రమాణాలను తగ్గించడం పట్ల పోరు సల్పడంపై పార్టీ ప్రధానంగా దృష్టి పెట్టింది
. తక్కువ జీవన వ్యయానికి ఒకప్పుడు పేరు గాంచిన బెర్లిన్ నగరంలో ఇటీవల ధరలు విపరీతంగా పెరిగిపోవడం అక్కడి ప్రజలను బాగా ఇబ్బంది పెడుతోంది. నయా నాజీ భావజాలం కలిగిన ఆల్టర్నేటివ్ ఫర్ జర్మనీ (ఎఎఫ్‌డి) పార్టీకి మద్దతు పెరుగుతున్న నేపథ్యంలో వలసదారుల కుమార్తె నేతృత్వంలోని లెఫ్ట్ పార్టీకి రాజధాని నగరంలో విజయం దక్కే అవకాశం లభించినట్లైతే అదొక మంచి పరిణామంగా భావించవచ్చు. క్రిస్టియన్ డెమోక్రటిక్ పార్టీ (సీడీయూ), సోషల్ డెమోక్రటిక్ పార్టీ (ఎస్పీడీ)ల కూటమి ప్రస్తుతం బెర్లిన్ నగరాన్ని పాలిస్తోంది.

## అమెరికాతో యుద్ధంలోనే ఉన్నాం

- **కెనడా ప్రధాని మార్క్ కార్నీ సంచలన వ్యాఖ్యలు**
- **దిగుమతి సుంకాలకు సంబంధించి ట్రంప్ నిర్ణయాలపై ఆగ్రహం**

**ఒట్టావా, ఆగస్టు 23 :**
అగ్రరాజ్యం అమెరికాతో తాము యుద్ధంలో ఉన్నామని కెనడా ప్రధాని మార్క్ కార్నీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కెనడా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 50 శాతం మేర సుంకాలు విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై ఆయన తీవ్రంగా స్పందించారు. అమెరికా తీసుకున్న ఈ చర్యను తమ దేశంపై జరిగిన ఆర్థిక దాడిగా ఆయన అభివర్ణించారు.

ఇటీవల ఇరు దేశాల మధ్య జరిగిన వాణిజ్య చర్చలు చివరి నిమిషంలో విఫలమయ్యాయి. అమెరికా విధించిన షరతులు తమ దేశ సార్వభౌమాధికారాన్ని దెబ్బతీసేలా, కీలక పరిశ్రమలను బలహీనపరిచేలా ఉన్నాయని, అందుకే తాము వాటిని అంగీకరించలేదని మార్క్ కార్నీ స్పష్టం చేశారు. "మీపై దాడి జరిగినప్పుడు, మీరు యుద్ధంలో ఉన్నట్లే భావించాలి. మాపై దాడి జరిగింది. అందుకే మేం కూడా యుద్ధంలోనే ఉన్నాం" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

ట్రంప్ నిర్ణయానికి ప్రతీకారంగా అమెరికా నుంచి




దిగుమతి అయ్యే స్టీల్, గృహోపకరణాలు, వ్యవసాయ పరికరాలు, ఎలక్ట్రానిక్స్ వంటి ఉత్పత్తులపై తాము కూడా సుంకాలు విధించనున్నట్లు ఆయన ప్రకటించారు. సుమారు 20 బిలియన్ డాలర్ల విలువైన కెనడా వస్తువులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించింది. ఇది కెనడా వార్షిక ఎగుమతుల్లో దాదాపు 5 శాతానికి సమానం కావడం గమనార్హం.

అయితే, అమెరికా తన సుంకాలను తగ్గిస్తే తాము కూడా సానుకూలంగా స్పందిస్తామని మార్క్ కార్నీ తెలిపారు. అమెరికా నుంచే వచ్చే అల్యూమినియం, స్టీల్, మోటార్ వాహనాలపై ఉన్న సుంకాలను తొలగించడానికి సిద్ధంగా ఉన్నామని, అమెరికన్ ఆల్కహాల్ విక్రయాలను తిరిగి ప్రారంభించేలా తమ ప్రావిన్సులను ప్రోత్సహిస్తామని ఆయన పేర్కొన్నారు. ట్రంప్ అసాధ్యమైన షరతులు విధించడం వల్లే తాము ఒప్పందం నుంచి వైదొలగినట్లు మార్క్ కార్నీ వివరించారు.

## జపాన్ లో భారీ భూకంపం

**టోక్యో, ఆగస్టు 23 :**
జపాన్‌లో భారీ భూకంపం సంభవించింది. టోక్యో, ఇబరాకి, చిబా, సైతమా నగరాల్లో భూమి కంపించిందని అధికారులు తెలిపారు. రిక్టర్ స్కేలుపై దేని తీవ్రత 5.9గా నమోదైందని పేర్కొన్నారు. ఈ భూకంపం తీవ్రతకు ఐదుగురు గాయపడినట్లు సమాచారం. ఆస్తినష్టం వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## రైతుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలి

**ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు పొల్నేని రాజేశ్వర్ రావు**

**జయశంకర్ భూపాలపల్లి: ఆగస్టు 23(వుదయం జిల్లా ప్రతినిధి)**

రైతుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలి అని ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సహకార సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు పొల్నేని రాజేశ్వర్ రావు అన్నారు జిల్లా ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మహదేవపూర్ మండలం అంబటి పల్లి గ్రామంలో లింగంపల్లి శ్రీనివాసరావు అనే రైతు 40 ఎకరాల ఆయిల్ పామ్ తోటలో జిల్లా స్థాయి ఆయిల్ పామ్ రైతుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి 200 మందికి పైగా ఆయిల్ పామ్ రైతులు హాజరయ్యారు.సమావేశంలో ఆయిల్ పామ్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆధునిక సాగు పద్ధతులు, నీటి నిర్వహణ, ఎరువులు, పంట సంరక్షణ, గెలల కోత మరియు రవాణా, వ్యవసాయ యంత్ర పరికరాల అవసరం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాలు మరియు రైతులకు ఉపయోగపడే ఇతర అంశాలపై చర్చించారు జిల్లాలోని అన్ని మండలాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులను సంఘంతో అనుసంధానం చేయడం, మండల స్థాయి కమిటీలను బలోపేతం చేయడం, ప్రతి గ్రామంలోని ఆయిల్ పామ్ రైతులకు సంఘం కార్యక్రమాలు మరియు సమాచారం చేరేలా సమన్వయం చేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు.ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సహకార సంఘం అధ్యక్షుడు పొల్నేని రాజేశ్వర్ రావు మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులందరినీ ఒకే వేదికపైకి తీసుకు వచ్చి, వారి సమస్యలను సమిష్టిగా చర్చించి పరిష్కారాల కోసం కృషి చేయడమే సంఘం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఆయిల్ పామ్ రైతులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలు, ఎరువులు, పంట సంరక్షణ, యంత్ర పరికరాలు,గెలల కోత మరియు రవాణా,సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు వంటి అంశాలపై రైతుల నుంచి నేరుగా సమాచారం తీసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన తెలిపారు.రైతులు ఒక్కొక్కరుగా తమ సమస్యలను ఎదుర్కోవడం కాకుండా, అందరం ఒకటిగా నిలబడి మన సమస్యలను చర్చించుకుని పరిష్కారాల కోసం ముందుకు సాగాలి. రైతుల ఐక్యతే మన బలం. ఆయిల్ పామ్ రైతుల సంక్షేమం కోసం



సంఘం నిరంతరం పనిచేస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నల్ల సుదర్శన్ రెడ్డి, పినపాక రాజారెడ్డి, పాల్వంచి రవీందర్, ఎర్రబెల్లి రవీందర్ రావు, ఎంబాడి అనిల్ కుమార్, ఒడ్డాల తిరుపతి, నందికొండ పాపిరెడ్డి, బూసా మురళి, కంకణాల జనార్ధన్, గోలి కృష్ణ రెడ్డి, బీరవోలు నిర్మలాదేవి, పొల్నేని వినయ్ కుమార్,రైతులు నాగుల లక్ష్మారెడ్డి, లింగంపల్లి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

## 25న జరిగే సర్పంచ్‌ల చైతన్య సదస్సును జయప్రదం చేయండి

- **సర్పంచ్ ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి**
- **పంచాయతీ రాజ్ చాంబర్స్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పుసులూరి నరేందర్**

**ఖమ్మం వుదయం బ్యూరో ఆగస్టు 23:**

ఈనెల 25న ఖమ్మంలోని లకారం ట్యాంక్ బండ్ లేక్ యు క్లబ్ లో జరిగే తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్ ఖమ్మం జిల్లా సర్పంచ్ ల చైతన్య సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ పంచాయతీ రాజ్ ఛాంబర్స్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కుసులూరి నరేందర్ పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో నరేందర్ మాట్లాడుతూ.. దేశం అభివృద్ధి చెందాలంటే తొలుత గ్రామాల అభివృద్ధి జరగాలని, గ్రామాలు శక్తివంతంగా స్వచ్ఛందంగా పచ్చదనంగా ఉంటేనే ఈ దేశం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. 79 ఏండ్ల స్వాతంత్ర భారతదేశంలో స్థానిక సంస్థల గ్రామ పాలన రోజు రోజుకు దిగజారి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మాత్మ గాంధీ తన కళ్ళలను సహకారం చేసుకునేందుకు గ్రామాలను అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అందుకు అవసరమైన నిధుల కేటాయింపులు సర్పంచ్ పాలనకు కేటాయింపులు చేయాలని కోరారు.





చెక్కు పవర్ గ్రామ సర్పంచ్, గ్రామ కార్యదర్శికి ఉండాలని, 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా 243 జి లో ఆర్టికల్లోని 11వ షెడ్యూల్లో పొందుపరిచిన 29 అంశాలను పంచాయతీలకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. బడ్జెట్లో 50 శాతం నిధులను గ్రామపంచాయతీలకు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రిజిస్ట్రేషన్లు, మైనింగ్, రాయల్టీ ట్యాక్సీలు ఇతర రాబడులు గ్రామ పంచాయతీలకు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సర్పంచుల అందరికీ గౌరవ వేతనం 30 వేలు ఇవ్వాలని కోరారు. రేపు ఖమ్మం లో మధ్యాహ్నం రెండు గంటలకు జరిగే జిల్లా సర్పంచుల చైతన్య సదస్సును జయప్రదం చేయాలని నరేందర్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జడ్పిటిసిల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్, ఎంపీపీ ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోడిగా వెంకన్న యాదవ్ పాల్గొన్నారు.



## పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన టీఎస్ సీపీఎస్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్**

**సూర్యాపేట, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి):**

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న సీపీఎస్ ఉద్యోగుల చలో హైదరాబాద్ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా కేంద్రం నుంచి ఉద్యోగులతో కలిసి బయలుదేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు భవిష్యత్తులో ఆర్థిక భద్రతపై తీవ్ర ఆందోళన నెలకొందని ఆయన అన్నారు. ఉద్యోగుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం వెంటనే సీపీఎస్ ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి పాత పెన్షన్ అమలు దిశగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్, సతీష్, మౌనిష్ వర్మ, వంశీ, సతీష్, జోష్ణ, పుష్పలత, శైలజ, సరిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**రేపటి నుండి ఆటోల బంద్‌ను జయప్రదం చేయాలి**

**నల్లగొండ, జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 23:**

నల్లగొండ పట్టణ కేంద్రంలో ఎన్జీ కళాశాల నుంచి భారీ ఆటో ర్యాలీ, సభ ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రేపు జరగనున్న ఆటోల బంద్‌ను కార్మికులు జయప్రదం చేయాలని IFTU, CITU, AITUC, BRTU సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలో భారీ ఆటో ర్యాలీ, సభ నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండలోని ఎన్జీ కళాశాల నుంచి భారీ సంఖ్యలో ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సభ నిర్వహించి ఆటో కార్మికుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆర్టీసీ రంగంలో ఈవీ ఆటోలను ప్రవేశపెట్టడం వల్ల సాంప్రదాయ ఆటో కార్మికుల జీవనోపాధి దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీ రంగంలో ఈవీ ఆటోలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఆటో కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు



చేయాలని, ప్రతి ఆటో కార్మికుడికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదాలకు గురైన కార్మిక కుటుంబాలకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలవాలని కోరారు.

ఏళ్ల తరబడి ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తున్న కార్మికులు వృద్ధాప్యంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 50 సంవత్సరాలు దాటిన ఆటో కార్మికులకు నెలవారీ పింఛన్ అందించాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం రేపు జరగనున్న ఆటోల బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆటో కార్మికులందరూ ఐక్యంగా బంద్‌లో పాల్గొని తమ ఐక్యతను చాటాలని నాయకులు కోరారు. కార్యక్రమంలో IFTU,జిల్లా అధ్యక్షులు బి నర్సింహా, కార్యదర్శి బొమ్మిడి నగేష్,CITU, AITUC, BRTU, IFTU సంఘాల నాయకులు, ఏ ఐ టి సి నుండి లెనిన్ కేస్ రెడ్డి, సిఐటియు జిల్లా సహకార దర్శి అవుట రవీందర్, అద్దంకి నరసింహ, హనుమంతునాయక్, బి ఆర్ టి యుజిల్లా కార్యదర్శి గుర్రం వెంకటరెడ్డి, యాదయ్య, సల్మాన్, చాగంటి రాములు, పి యాదయ్య, కత్తుల చందు, రావుల వీరేష్, దాసరి నర్సింహా, ఆటో కార్మికులు, కార్మిక సంఘాల కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## పంటల వైవిధ్యంతో పెరిగిన రైతు ఆదాయం!



**గుంటూరుపల్లి రైతులకు జిల్లా కలెక్టర్ ప్రశంసలు**

**జనగామ, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి) :**

రైతులు సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా, మార్కెట్ డిమాండ్ మరియు నీటి లభ్యతకు అనుగుణంగా అధిక విలువైన ఉద్యాన పంటలను సాగు చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. నర్మెట్ట మండలం గుంటూరుపల్లి గ్రామంలో రైతులు సమిష్టిగా పంటల వైవిధ్యాన్ని (క్రాప్ డైవర్సిఫికేషన్) అవలంబిస్తూ లాభసాటి వ్యవసాయం చేస్తుండటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

సాగు విశేషాలు, ఆర్థిక గణాంకాలు ద్వారా తెలిపారు.

డ్రాగన్ ఫ్రూట్ (రైతు మేకల వెలంగన్ రెడ్డి):

సాగు విస్తీర్ణం: 1.60 హెక్టార్లు (MIDH పథకం కింద రూ. 2.56 లక్షల సబ్సిడీ).

పెట్టుబడి, ఆదాయం ఎకరాకు సాగు వ్యయం రూ. 2.40–2.50 లక్షలు కాగా, నికర ఆదాయం రూ. 3.90–4.00 లక్షలు.

సాంకేతికత: డ్రిప్ ఇరిగేషన్, పందిరి విధానం మరియు శాస్త్రీయ యాజమాన్యం.

కూరగాయల సాగు,

టమాటా: ఎకరాకు వ్యయం రూ. 96,996; నికర ఆదాయం రూ. 3.83 లక్షలు.

వంకాయ: ఎకరాకు వ్యయం రూ. 81,131; నికర ఆదాయం రూ. 2.79 లక్షలు.

మిరప: ఎకరాకు వ్యయం రూ. 76,741; నికర ఆదాయం రూ. 2.23 లక్షలు.

పత్తి, కంది (రైతు షౌ బాలరెడ్డి)

పత్తి (14 ఎకరాలు): ఎకరాకు రూ. 35,000 పెట్టుబడితో రూ. 32,500 నికర రాబడి.

కంది: ఎకరాకు రూ. 20,000 వ్యయంతో రూ. 28,000 నికర రాబడి.

ఒకే పంటపై ఆధారపడకుండా డ్రాగన్ ఫ్రూట్, కూరగాయలు, పత్తి, కందులను సమన్వయం చేసుకుంటూ సాగు చేయడం వల్ల మార్కెట్ ధరల హెచ్చుతగ్గుల నుంచి రక్షణ లభిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.

తక్కువ నీటితో అధిక నికర లాభాలు గడిస్తున్న గుంటూరుపల్లి రైతుల ప్రయోగం ఇతర ప్రాంతాల రైతులకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. రైతులందరూ ప్రభుత్వ సబ్సిడీలను, ఉద్యాన శాఖ సాంకేతిక సలహాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలను మరింత తీవ్రం చేయాలి





- **సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**
- **ఘనంగా హనుమకొండ అయిప్సో జిల్లా మహాసభ**

**హనుమకొండ, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి) :**

సామ్రాజ్య వాద వ్యతిరేక పోరాటాలను మరింత తీవ్రం చేయాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం (అయిప్సో) జిల్లా మహాసభ నేదునూరి రాజమౌళి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సామ్రాజ్యవాద శక్తులు అనుసరిస్తున్న దోపిడీ విధానాల వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు సవాళ్లను ఎదుర్కొంటున్నాని అన్నారు.ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తున్న యుద్ధ వాతావరణాన్ని, దురాక్రమణలను ప్రతి ఒక్కరూ ఖండించాలని వక్తలు అభిప్రాయపడ్డారు. నూతన తరానికి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట చరిత్రను తెలియజేస్తూ, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ప్రపంచ శాంతి పరిరక్షణ కోసం, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం కోసం ప్రజా సంఘాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. 1951వ సంవత్సరంలో ప్రారంభించబడి సామ్రాజ్యవాద వ్యతిరేక, ప్రజాస్వామ్య, ప్రపంచ శాంతిని కాంక్షించే ఒక ప్రజానీక వేదిక శాంతి సంఘం అని అన్నారు.అణ్వాయస్త్రాల తగ్గింపు, దేశాల మధ్య పరస్పర సహకారాన్ని ప్రోత్సహించడం.

ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలలో వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలకు మద్దతుగా నిలవడమే దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. భారతదేశంలో లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం, మానవ హక్కులు, పర్యావరణ పరిరక్షణ కోసం ఇది నిరంతరం కృషి గత చేస్తుందన్నారు.

మతతత్వ, ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా లౌకిక శక్తులను ఏకం చేయడంలో అయిప్సో ముందుండి పోరాడాలని కోరారు. ఈ మహాసభలో ప్రధానోపాధ్యాయులు నేదునూరి శ్రీహరి ప్రధాన వక్తగా ప్రసంగించగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్,సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేడిపల్లి శోభన్ బాబు, బీసీ సంఘం నాయకులు బొనగాని యాదగిరి గౌడ్, న్యాయవాది సాయిని నరేందర్,విద్యుత్ శాఖ అధికారి జానయ్య, నాయకులు రామబ్రహ్మం, రాజ్ మహమ్మద్, దొమ్మాటి ప్రవీణ్ కుమార్, బత్తిని సదానందం, రామమూర్తి, మాదాసి బాబు, వెంకటరమణ,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిఘా నేత్రాలపై కథనం.. గంజాయితో కలకలం!

**నిఘా నేత్రాలు పనిచేయకపోవడంపై అనుమానాలు.. అసలు ఏం జరుగుతోంది?**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి)**

కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లో నిఘా నేత్రాలు పనిచేయడం లేదంటూ ఇటీవల వెలుగులోకి వచ్చిన అంశం మరువకముందే.. తాజాగా అదే బస్టాండ్ పరిధిలో గంజాయి నిల్వలు బయటపడటం తీవ్ర చర్చకు దారితీస్తోంది. బస్టాండ్‌లోకి గంజాయి ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు తీసుకొచ్చారు? ఎక్కడ దాచారు? అది ఆర్టీసీ అధికారుల ఆధీనంలోకి ఎలా వచ్చింది? పోలీసులకు సమాచారం ఇవ్వకుండా ఎందుకు గోప్యంగా ఉంచారు? అనే ప్రశ్నలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.

నిత్యం వందలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే బస్టాండ్‌లో భద్రతా చర్యలు పటిష్టంగా ఉండాల్సి ఉండగా.. నిఘా కెమెరాలు పనిచేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. బస్టాండ్‌లోని కీలక ప్రాంతాల్లో నిఘా నేత్రాలు పనిచేస్తే గంజాయి ఎవరు తీసుకొచ్చారు, ఎక్కడ ఉంచారు, ఎవరి కదలికలు అనుమానాస్పదంగా ఉన్నాయి వంటి అంశాలకు సంబంధించిన దృశ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంటుంది. మరి నిఘా కెమెరాలు పనిచేయకపోవడం వెనుక కారణమేంటి? వాటిని పునరుద్ధరించడంలో నిర్లక్ష్యం ఎందుకు? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇటీవల బస్టాండ్‌లో నిఘా నేత్రాలు పనిచేయడం లేదంటూ వచ్చిన కథనానికి తాజాగా బయటపడిన గంజాయి వ్యవహారం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది. కెమెరాలు పనిచేసి ఉంటే గంజాయి ఎప్పుడు వచ్చింది? ఎవరు తీసుకొచ్చారు? ఎక్కడ ఉంచారు? అనే విషయాలపై కీలక ఆధారాలు లభించే అవకాశం ఉండేదని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**గంజాయి ఎలా చేరింది?**

బస్టాండ్ ప్రాంగణంలో గంజాయి నిల్వలు బయటపడటం సాధారణ ఘటనగా తీసుకోకుండా పూర్తిస్థాయి విచారణ జరపాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు. గంజాయి బస్టాండ్‌కు బయట నుంచి తీసుకొచ్చారా? లేక బస్టాండ్ నుంచే ఎక్కడికైనా సరఫరా జరుగుతోందా? అన్న కోణంలోనూ అధికారులు దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉంది. ఈ వ్యవహారం వెనుక ఎవరైనా ఉన్నారా? ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని మాదకద్రవ్యాల రవాణా లేదా నిల్వకు బస్టాండ్‌ను ఉపయోగిస్తున్నారా? అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**పోలీసులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదు?**

గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాల వ్యవహారం వెలుగులోకి వచ్చినప్పుడు సంబంధిత పోలీసు అధికారులకు తక్షణ సమాచారం అందించి, వారి సమక్షంలో చట్టపరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంటుంది. అయితే ఈ ఘటనకు సంబంధించి ఆర్టీసీ అధికారుల వైఖరి, సమాచారం ఎప్పుడు వెలుగులోకి వచ్చింది, పోలీసులకు ఎప్పుడు తెలియజేశారు, గంజాయిని ఎక్కడి నుంచి స్వాధీనం చేసుకున్నారు వంటి వివరాలపై స్పష్టత లేకపోవడం అనేక సందేహాలకు కారణమవుతోంది. ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన ఈ వివరాలను అధికారులు గోప్యంగా ఉంచడంపై కూడా పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గంజాయి ఎవరి ఆధీనంలో లభించింది? ఎంత పరిమాణంలో ఉంది? దానిని ఎక్కడ భద్రపరిచారు? పోలీసులకు అప్పగించే వరకు ఎవరి పర్యవేక్షణలో ఉంచారు? వంటి అంశాలపై స్పష్టమైన సమాచారం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**ఆర్టీసీ–పోలీసుల సమన్వయం ఏది?**

గతంలోనే బస్టాండ్‌లో నిఘా నేత్రాల ఏర్పాటుపై చర్చ జరిగిన విషయం తెలిసిందే. నిఘా కెమెరాలను పోలీసు శాఖ అధికారులే ఏర్పాటు చేయాల్సి ఉంటుందని కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ పేర్కొన్న విషయం కూడా తెలిసిందే. అలాంటప్పుడు బస్టాండ్‌లో



భద్రతకు సంబంధించిన ఈ కీలక వ్యవస్థ ఇప్పటికీ పూర్తిస్థాయిలో పనిచేయకపోవడంపై అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ప్రయాణికుల భద్రత, మాదకద్రవ్యాల నియంత్రణ, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా కోసం బస్టాండ్‌లో పనిచేసే స్థితిలో సీసీ కెమెరాల వ్యవస్థను ఏర్పాటు చేసి, వాటి పర్యవేక్షణకు ప్రత్యేక విధానం రూపొందించాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్టీసీ అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో బస్టాండ్‌లోని అన్ని ప్రాంతాలను కవర్ చేసేలా నిఘా వ్యవస్థను బలోపేతం చేయాలని సూచిస్తున్నారు.

**సమగ్ర దర్యాప్తు జరగాల్సిందే**

తాజాగా వెలుగులోకి వచ్చిన గంజాయి నిల్వల వ్యవహారంపై పోలీసు శాఖ సమగ్ర దర్యాప్తు చేపట్టి, గంజాయి ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు తీసుకొచ్చారు? ఎక్కడ నిల్వ చేశారు? దాని వెనుక ఎవరైనా ఉన్నారా? అనే అంశాలను తేల్చాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో బస్టాండ్‌లోని సీసీ కెమెరాల పనితీరు, గత కొంతకాలంగా అవి ఎందుకు పనిచేయడం లేదు, నిర్వహణ బాధ్యత ఎవరిది అనే అంశాలపైనా విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు. నిఘా నేత్రాలు పనిచేయకపోవడం.. తాజాగా గంజాయి నిల్వలు బయటపడటం.. అధికారుల నుంచి పూర్తి సమాచారం లేకపోవడం—ఈ మూడు అంశాలు కలసి కొత్తగూడెం ఆర్టీసీ బస్టాండ్‌లో అసలు ఏం జరుగుతోందనే ప్రశ్నను ప్రజల ముందుంచుతున్నాయి. సంబంధిత అధికారులు వాస్తవాలను వెల్లడించి అనుమానాలకు తెరదించాలని ప్రజలు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం

**ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య**

**మహబూబాబాద్, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి) :**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ బాధిత కుటుంబాలకు అండగా ఉంటూ, బడుగు బలహీన వర్గాల బలోపేతానికి, వారి వ్యక్తిగత వికాసానికి కృషి చేస్తుందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య తెలిపారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా చర్లపాలెం గ్రామంలో దివంగత మేకపోతుల సత్తెమ్మ మొదటి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... "నేటి యువత–రేపటి భవిత" అని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు యువత పెద్ద ఎత్తున రాజకీయంలోకి రావాలని పిలుపునిచ్చారు. సమానత్వమే రాజ్యాంగ లక్ష్యం: పేద, ధనిక, లింగ భేదం



లేకుండా ప్రతి ఒక్కరికీ సమాన ఓటు హక్కు, స్వేచ్ఛను బాబాసాహెబ్ అంబేద్కర్ అందించారు. స్థానిక సంస్థల అభివృద్ధి, ప్రజాస్వామ్యానికి గ్రామాలు పునాదులని, గ్రామ పంచాయతీల ఆర్థిక స్వావలంబన కోసమే రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ, మారుమూల గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రెవిన్యూ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ వయో వృద్ధుల సంక్షేమ దినోత్సవం





**యాదాద్రి భువనగిరి జిల్లా, 23 ఆగస్టు 2026**

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు వారి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రిభువనగిరి, బీబీనగర్ లోని వయో వృద్ధుల సంక్షేమ ఆశ్రయ భవనం, రెడ్ క్రాస్ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో నేడు ప్రపంచ వయో వృద్ధుల సంక్షేమ దినోత్సవం సందర్భంగా బీబీనగర్ లోని వయో వృద్ధుల సంక్షేమ ఆశ్రయ భవనంలో న్యాయ విజ్ఞాన సదస్సును జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత నిర్వహించారు.

కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 21న ప్రపంచ వయో వృద్ధుల సంక్షేమ దినోత్సవం జరుపుకుంటున్నట్లు,సమాజానికి వృద్ధులు అందించిన జీవితకాల సేవలను గౌరవించడానికి మరియు వారి ఆరోగ్యం, సంక్షేమానికి సంబంధించిన అంశాలపై అవగాహన పెంచడానికి ఈ రోజును కేటాయించినట్లు తెలిపి, వీలునామ, గిఫ్ట్ డీడ్, భరణం, స్థిర ఆస్తుల పంపకం మొదలగు చట్టాలపై విషదీకరించారు. ఆశ్రయ భవనం అధ్యక్షులు కె. సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు ఆగమయ్య గౌడ్, జనరల్ సెక్రటరి లింగారెడ్డి, కార్యదర్శి ధర్మయ్య, రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు డి. బాలాజి, కె. చంద్రశేఖర్ కార్యక్రమంలో పాల్గొన్న వయో వృద్ధులనుద్దేశించి మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు, రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్యము అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వయో వృద్దులు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాల్లో రాష్ట్ర స్థాయిలో యాదాద్రి భువనగిరి పోలీసులకు 4వ స్థానం

**యాదాద్రి భువనగిరి జిల్లా, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి) :**

డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు రాష్ట్ర స్థాయిలో 4వ స్థానం సాధించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగాన్ని అరికట్టే చర్యలపై జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ముఖ్యంగా యువత, విద్యార్థులు మరియు సమాజంలోని బలహీన వర్గాలను లక్ష్యంగా చేసుకుని నిరంతరం అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా SP యాదాద్రి భువనగిరి శ్రీ అక్షాన్ష్ యాదవ్ IPS జిల్లా పోలీసు అధికారులు, సిబ్బందిని అభినందించారు. డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడంలో నాయకత్వం వహిస్తూ విశేష కృషి చేసిన DSP శ్రీ రవీందర్ను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే, డ్రగ్స్



వ్యతిరేక అవగాహన మరియు నివారణ చర్యల్లో ప్రశంసనీయమైన సేవలు అందించిన మోత్కూర్ SHO శ్రీ వెంకటేశ్వర్లును అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.


డ్రగ్స్ వ్యతిరేక అవగాహన మరియు నివారణలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా Eagle Force ఇన్‌చార్జ్ Additional DGP శ్రీ సందీప్ శాండిల్య చేతుల మీదుగా DSP శ్రీ రవీందర్ మరియు మోత్కూర్ SHO శ్రీ వెంకటేశ్వర్లు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. జిల్లా పోలీసులు డ్రగ్స్ ముప్పును అరికట్టేందుకు అవగాహన, నివారణ, చట్టపరమైన చర్యలు మరియు ప్రజల భాగస్వామ్యానికి నిరంతరం ప్రాధాన్యత ఇస్తున్నారు. డ్రగ్స్ రహిత, సురక్షితమైన మరియు బలమైన సమాజ నిర్మాణం కోసం ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు. "డ్రగ్స్‌కు నో చెప్పండి – ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కండి" అనే సందేశంతో జిల్లా పోలీసులు తమ అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నారు.

## నేటి ఆటో కార్మికుల రాష్ట్ర వ్యాప్త బంద్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన బీఆర్‌టీయూ

**బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

**వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 23**

మహాలక్ష్మి పథకంతో నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 12 వేల రూపాయల భృతి ప్రతి ఆటో కార్మికునికి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 24న జరిగే రాష్ట్రవ్యాప్త ఆటో బంద్ కు బి ఆర్ టి యు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. ఉన్నత చదువులు చదువుకొని జీవనోపాధి లేక స్వయం ఉపాధి పొందుతూ కుటుంబాన్ని వెలదీయడానికి ప్రైవేట్ ఫైనాన్సుల మీద ఆధారపడి ఆటోలు కొనుక్కొని జీవనోపాధి పొందుతున్న కార్మికులపై మహాలక్ష్మి పథకం వల్ల ఆటో కార్మికులు రోడ్డున పడ్డారని రోజువారి ఆదాయం లేక తెచ్చిన అప్పులు కట్టలేక ఫైనాన్స్ వేధింపులతో



రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర సంవత్సరాల కాలంలో 200 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రంలో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి కార్మికులను మోసం చేసిందని ఆత్మహత్య చేసుకున్న కార్మిక కుటుంబాలకు 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన 12000 భృతి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# కరీంనగర్ |అదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## ఆదిలాబాద్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా అడుగులు: ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి):**



ఆదిలాబాద్ పట్టణ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి, నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఆదివారం పట్టణంలోని 41, 12, 18, 19, 35వ వార్డుల్లో యూఐడీఎఫ్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషతో కలిసి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. పనుల్లో నాణ్యత విషయంలో రాజీ పడొద్దని సూచించారు.ఈ సందర్భంగా పాయల్ శంకర్ మాట్లాడుతూ ఆదిలాబాద్ నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. భవిష్యత్తులో ఆదిలాబాద్ పట్టణం మరింత విస్తరించి అభివృద్ధి చెందిన నగరంగా మారుతుందని, కార్పొరేషన్‌గా ఏర్పడే అవకాశం కూడా ఉందన్నారు. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్‌తో పాటు ఇండస్ట్రియల్ కారిడార్ రాబోతున్నాయని తెలిపారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద వార్డుల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తోందని చెప్పారు. త్వరలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులను ఢిల్లీకి తీసుకెళ్లి ఆదిలాబాద్ మున్సిపాలిటీకి ప్రత్యేక ప్రాజెక్టులు వచ్చేలా చర్యలు తీసుకుంటానని వెల్లడించారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణయాదవ్, శివగౌడ్, విలాస్, దత్తు, హనుమాన్, సాయి, ఆత్రం జోగు రవి, గంట జీవన్, మనోజ్ పవర్, బొడుగం శ్రీకాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యంపై పట్టు సాధిస్తే కొలువు ఖాయం: కలెక్టర్

**ఆదిలాబాద్, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి):**



నిర్దిష్టమైన ప్రణాళిక, పట్టుదలతో చదివితే పోటీ పరీక్షల్లో విజయం సాధించి ఉన్నత కొలువులు సాధిం చడం సులువవుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. త్వరలో పలు ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు చేపట్టనున్న నేపథ్యంలో అభ్యర్థులు లక్ష్యంపై దృష్టి సారించి క్రమశిక్షణతో సిద్ధం కావాలని సూచించారు. తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐదు నెలల ఉచిత రెసిడెన్షియల్ శిక్షణలో భాగంగా ఆదివారం రాంనగర్ కాలనీలోని ఎస్సీ స్టడీ సర్కిల్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తన సివిల్స్ ప్రిపరేషన్ అనుభవాలను అభ్యర్థులతో పంచుకున్న కలెక్టర్.. పోటీ పరీక్షల సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఏ పరీక్షకైనా ముందుగా సిలబస్‌పై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, పరిమితమైన ప్రామాణిక పుస్తకాలను మాత్రమే ఎంచుకుని చదవాలని సూచించారు. వార్తాపత్రికలు, మేగజైన్లలోని ముఖ్యమైన అంశాలను స్వయంగా నోట్స్ రాసుకుంటే చివరి సమయంలో రివిజన్ సులభమవుతుందని తెలిపారు.తక్కువ మంది మిత్రులతో గ్రూప్ స్టడీ చేయడం ద్వారా విషయ పరిజ్ఞానం పెంచుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవచ్చన్నారు. మాక్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు రాస్తూ చేసిన తప్పులను విశ్లేషించుకోవాలని సూచించారు. మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నల్లో సరైన సమాధానాన్ని గుర్తించేందుకు ఎలిమినేషన్ పద్ధతి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు త్వరలోనే రానున్నందున అభ్యర్థులు మొబైల్ ఫోన్ వంటి ఆకర్షణలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ స్టడీ సర్కిల్ శాశ్వత భవన నిర్మాణంతో పాటు డిజిటల్ బోధనకు ఐఎఫ్‌పీ ప్యానెల్స్, ఇతర మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ద్వారా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా. కె.రమేష్, అధ్యాపకులు, ఉద్యోగార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రక్షణ సేన యూఏఈ అధ్యక్షుడిగా శేఖర్ గౌడ్

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఆగస్టు 23(వుదయం ప్రతినిధి) :**



తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) యూఏఈ అధ్యక్షుడిగా సామాజిక సేవకుడు,యువ నాయకుడు ఆరె శేఖర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత,ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి నియామక పత్రం అందజేశారు. పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేయాలని ఈ బాధ్యతలను అప్పగించినట్లు వెల్లడించారు.యూఏఈలో నివసిస్తున్న తెలంగాణ ప్రవాసులు,గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి శేఖర్గౌడ్ చాలా ఏళ్లుగా కృషి చేస్తున్నారు.ముఖ్యంగా గల్ఫ్ కార్మికుల రక్షణ సమితి, తెలంగాణ జాగృతి కార్యక్రమాల ద్వారా కార్మికులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తూ కొండంత అండగా నిలుస్తున్నారు.ప్రస్తుతం జీడబ్ల్యూపీసీ సంస్థ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్న శేఖర్ గౌడ్‌కు తెలంగాణ రక్షణ సేన పార్టీ యూఏఈ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం పట్ల గల్ఫ్ కార్మికులు,తెలంగాణ ప్రవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్త బాధ్యతలతో యూఏఈలోని తెలంగాణ ప్రజలు,కార్మికుల సమస్యలను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని వారు ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో తెలంగాణ రక్షణ సేన యూఏఈ అధ్యక్షుడిగా నియమించిన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత,ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారికి శేఖర్ గౌడ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శేఖర్ గౌడ్ నియామకం పట్ల తెలంగాణ ప్రవాసులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన బాధ్యతల్లో శేఖర్ గౌడ్ విజయవంతంగా రాణించి యూఏఈలోని తెలంగాణ సమాజానికి యెనలేని సేవలు అందించాలని వారు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## సీనియర్ సిటిజన్లకు అండగా ఉంటా...ఎమ్మెల్సీ ఎల్ రమణ



**జగిత్యాల ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి)**

సీనియర్ సిటిజన్లకు అండగా ఉంటానని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ఎల్ రమణ అన్నారు. శనివారం తెలంగాణ అల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ముద్రించిన వృద్ధుల సంరక్షణ చట్టం పిలుపు పుస్తకాలను ఎమ్మెల్సీ ఎల్ రమణ ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ జిల్లాలో నిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లిదండ్రుల కేసుల పరిష్కారంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు చేస్తున్న సేవలను అభినందించారు.

సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధ తల్లి దండ్రులను విస్మరించే వారు శిక్షార్హులేనని నిరాధరణకు గురవుతున్న వృద్ధులు తమ అసోసియేషన్ ను ఆశ్రయిస్తున్నారని వారి కొడుకులు కోడళ్ళను పిలిపించి కౌన్సిలింగ్ ఇస్తూ పరిష్కరిస్తున్నామని మారని వారిపై ట్రిబ్యునల్స్ లో ఫిర్యాదులు చేయిస్తున్నామన్నారు. భాదిత వృద్ధులు తమ అసోసియేషన్ ను సంప్రదిస్తే వారికి న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసీ హన్మంత్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పూసాల అశోక్ రావు బొల్లం విజయ్ కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎండీ ఇక్బల్ కొక్కు నారాయణ బ్రహ్మయ్య సయ్యద్ యూసుఫ్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జెల బుచ్చిరెడ్డి ధర్మపురి అధ్యక్షులు కే గంగాదర్ తదితరులు పాల్గొన్నారు.

## సెన్సస్ హ్యాండ్ బుక్ తయారీ వివరాలను నిర్దేశిత గడువులోగా సమర్పించాలి:

**జిల్లా అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్**



**నిర్మల్ జిల్లా 23 ఆగస్ట్ 2026 (వుదయం ప్రతినిధి)**

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆదివారం సాయంత్రం సెన్సస్ హ్యాండ్ బుక్ రూపకల్పనపై వివిధ శాఖల అధికారులతో వారు సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రణాళిక శాఖ అందించిన ప్రామాణిక నమూనా ప్రకారం క్షేత్రస్థాయిలో అవసరమైన సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రచురించే హ్యాండ్ బుక్ జిల్లా అధికారిక రికార్డుగా నిలుస్తుందని, శాఖల వారీగా ఇచ్చే గణాంకాలలోఎలాంటి తప్పులు లేకుండా పూర్తి కచ్చితత్వం ఉండాలని స్పష్టం చేశారు. అలాగే సమాచారం పునరావృతం కాకుండా ఉండేందుకు వివిధ శాఖల అధికారులు ఒకరికొకరు పరస్పర సమన్వయంతో వ్యవహరించాలని పేర్కొన్నారు.అధికారులు సమర్పించే ఈ సమగ్ర నివేదికలు జిల్లా భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో సరిగ్గా చేర్చడానికి ఎంతో దోహదపడతాయని తెలిపారు. సమాచార సేకరణ, నమోదు ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డిఆర్ఓ రాథోడ్రమేష్, సిపివో గంగారెడ్డి, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ విజయరమణ రావు ..



**పెద్దపల్లి ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి)**

సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన హనుమాన్ దేవాలయంలో నవగ్రహ శివ పంచాయతన సహిత భక్త ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన గౌరవ రాష్ట ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు గారు..ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఆలయ కమిటీ సభ్యులు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లకి సేవ..స్వామివారికి పంచామృతాలతో అభిషేకం...

**ముడుపుల సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కషాయ వితరణ...**



**జగిత్యాల ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి)**

ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషాచాయ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు సూర్య భగవానునికి విశిష్టత మైన రోజు ఆదివారం అని ఆ రోజున సూర్యభగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్యభగవానున్ని సూర్యునికి అంకితమైన పవిత్రమైన రోజు ఈ రోజున సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యానికి ఆయుష్మాన్ భవనం విజయం ధనం ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది తదియ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సూర్య తనువంతరి దేవాలయంలో శ్రీ సూర్య భగవానునికి ప్రత్యేక పూజలు అనంతరం పల్లకి సేవ నిర్వహించి అమృత నిర్గుండి కషాయం ఉచిత వితరణ చేశారు అనంతరం సూర్యభగవానునికి భక్తులు ముడుపులు కట్టారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ వడ్డగట్ల రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బడగట్ల శంకర్ సహాయ కోశాధికారి గోపి భారత సాగర్ వేముల రాజేష్ గాజుల మహేష్ మాధవి ప్రవీణ్ కుమార్ హరికృష్ణ వేముల రాజేష్ రవి సునీత అంశాని శంకరయ్య ఆడెపు శ్రీనివాస్ అనురాధ ప్రవీణ్ కుమార్ మాలతి అలిమేల సత్యనారాయణ సిరిపురం గంగాధర్ అర్చకులు శ్రీహరి భక్తులు తదితరులు పాల్గొన్నారు

## లక్ష్మీ నగర్ హౌస్ ఓనర్స్ అధ్యక్షులుగా ఎర్రోజు వేణుగోపాల్

**పెద్దపల్లి ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి)**



పట్టణంలోని లక్ష్మీ నగర్ హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎర్రోజు వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గుర్రాల వీరేశం,కోశాధికారిగా గున్నాల శ్రీహరి, గౌరవాధ్యక్షులుగా ఎం శంకర్, గౌరవ సలహాదారులుగా కర్నాటి రవి కుమార్, ఉపాధ్యక్షులుగా కొమ్ము కరుణాకర్, పోగుల విజయ్ కుమార్, సహాయ కార్యదర్శులుగా చొప్పరి నర్సయ్య, గసికంటి కుమారస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఆషాడం తిరుపతి, కొలేటి సంపత్, కార్యవర్గ సభ్యులుగా మెరుగు సంతోషం, లక్కెపురం సత్యనారాయణ, పాముకుంట్ల ప్రభాకర్ రెడ్డి, వి.తిరుమల్ రావు, నూనె మల్లేష్,కారుపాకల రామస్వామి, నీలం అంజయ్య, నీలారపు రాజన్న, సింగరవేని కనుకయ్య, తీగల రాజయ్య, బొడ్డుపల్లి లక్ష్మయ్య, బొల్లం సతీష్, రాజమౌళి, కుమారస్వామి, ఎస్. రవి కుమార్, ఎం.రాములు, జంగ సత్యనారాయణ రెడ్డి,మహ్మద్ తాజ్ లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులందరిని పలువురు అభినందించారు.

## పేదింటి గృహప్రవేశానికి 'వెలిచాల' కానుక

**గృహప్రవేశం చేసుకునే కుటుంబాలకు**

**ఇండక్షన్ స్టవ్ లేదా బోళ్ళ సెట్ అందిస్తా**

**సరికొత్త ఆలోచనతో ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ప్రకటన**

**కరీంనగర్, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి):**



కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లిలో పల్లె జగదీష్–శిరీష దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఆదివారం వెలిచాల రాజేందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెడుతున్న దంపతులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పేద కుటుంబం సొంతింటి గడప తొక్కుతున్న సందర్భం ప్రతి ఒక్కరికీ ఆనందాన్ని కలిగిస్తుందన్నారు. మొట్టమొదటిసారిగా ఈ దంపతులకు ఇండక్షన్ స్టవ్ తో పాటు బోల్ల సెట్ ను అందజేస్తానని పేర్కొన్నారు.

**సొంతింటి కలకు ప్రభుత్వ భరోసా**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని రాజేందర్‌రావు తెలిపారు. మొదటి విడతలో నాలుగు లక్షల ఇళ్లకు మంజూరు చేయగా, ఇప్పటికే పెద్ద సంఖ్యలో నిర్మాణాలు పూర్తవుతున్నాయని పేర్కొన్నారు. రెండో విడతలో మరో రెండు లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. రూ.5 లక్షల వరకు ఆర్థిక సహాయంతో పేదలకు సొంతింటి కలను నిజం చేయాలన్నదే ప్రభుత్వ సంకల్పమని పేర్కొన్నారు. ఇల్లు లేని అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రేకుల షెడ్లు వేసుకుని లేదా గోడల వరకు నిర్మాణం పూర్తిచేసుకుని ఇబ్బందులు పడుతున్న అర్హులైన కుటుంబాలకు కూడా పథకం కింద రూ.2 లక్షల వరకు ప్రభుత్వ సహాయం అందించే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి వారు తమ గ్రామ సర్పంచ్‌ను సంప్రదించి వివరాలు అందించాలని సూచించారు.

**గృహప్రవేశం వేళ ఓ చిన్న కానుక**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయి గృహప్రవేశం చేసుకునే ప్రతి ఆడబిడ్డ ఇంట్లో ఆనందం మరింత రెట్టింపు కావాలన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు రాజేందర్‌రావు తెలిపారు. ప్రభుత్వం సొంతింటి కలను నెరవేర్చే బాధ్యత తీసుకుంటే.. ఆ ఇంట్లో తొలి అడుగు వేసే కుటుంబంతో తనవంతుగా ఆనందాన్ని పంచుకోవాలన్నదే తన ఉద్దేశమని పేర్కొన్నారు. చామనపల్లి నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం కరీంనగర్ నియోజకవర్గంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది.

**పద్మశాలీ సంఘ భవనానికి సహకారం**

చామనపల్లిలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో రాజేందర్‌రావును ఘనంగా సన్మానించారు. సంఘ భవన నిర్మాణానికి తనవంతు సహాయం అందించడంతో పాటు, ప్రభుత్వ పరంగా అవసరమైన నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలోనూ రాజేందర్‌రావు పాల్గొన్నారు. గౌడ కులస్తుల అభ్యున్నతికి, వారి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, చామనపల్లి సర్పంచ్ బోగొండ ఐలయ్య, భాష వేణి మల్లేశం, మోతె ప్రశాంత్‌రెడ్డి, గుర్రం తిరుపతి రెడ్డి, కమల్‌గౌడ్, కార్పొరేటర్ గుమ్మడి రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మీసాల శంకర్, జగ్గాని కనకయ్య, కాంగ్రెస్ నాయకులు మూల కృష్ణారెడ్డి అనంతుల రమేష్, పోరండ్ల రమేష్, ఉప సర్పంచ్ గాలిపల్లి రవి, కస్తూరి అశోక్ రెడ్డి, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు దూడం మల్లేశం, దాసరి ఆంజనేయులు, భూర్ల లక్ష్మీరాజం, దికొండ శంకరయ్య, గాజంగి రమేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే అభివృద్ధి ప్రదాత షబ్బీర్ అలీ

**సమస్యను వివరించిన వెంటనే రూ.25 లక్షలు మంజూరు చేసి రోడ్డు పనులకు శ్రీకారం**

**కామారెడ్డి, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి):**



ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై తక్షణమే స్పందించి పరిష్కారం చూపుతున్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రజల మన్ననలు పొందుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడంలో ఆయన చొరవ చూపుతున్నారు. కామారెడ్డి పట్టణంలోని పంచముఖ హనుమాన్ మందిరం నుంచి రైల్వే గేట్ వరకు ఉన్న ప్రధాన రహదారి ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తీవ్రంగా దెబ్బతింది. రహదారి పూర్తిగా ధ్వంసం కావడంతో ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, రిజిస్ట్రేషన్ కార్యాలయం, కొత్త బస్టాండ్, పాఠశాలలకు వెళ్లే ప్రజలకు ఇదే ప్రధాన మార్గం కావడంతో సమస్య మరింత తీవ్రమైంది.ఈ సమస్యపై 41వ వార్డు, 48వ వార్డు, 18వ వార్డులకు చెందిన ప్రజలు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌ను కలిసి తమ ఇబ్బందులను వివరించారు. ప్రజల సమస్యను శ్రద్ధగా విన్న షబ్బీర్ అలీ వెంటనే స్పందించి రూ.25 లక్షల నిధులను మంజూరు చేయించారు. అనంతరం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ చేతుల మీదుగా రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయించి పనులను ప్రారంభించారు. దీంతో ఏళ్ల తరబడి ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన రహదారి సమస్యకు పరిష్కారం లభించింది.ప్రజల సమస్యను తమ వద్దకు తీసుకువచ్చిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయించి పనులను ప్రారంభించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కు 41, 48, 18వ వార్డుల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను వాయిదా వేయకుండా వెంటనే పరిష్కరించడం, అవసరమైన నిధులను సమకూర్చి అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లడం షబ్బీర్ అలీ ప్రత్యేకతగా ప్రజలు కొనియాడారు. ప్రజల ఇబ్బందులను స్వయంగా తన బాధ్యతగా భావించి స్పందించే నాయకత్వం వల్లే కామారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పండ్ల రాజు, బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుట్నాల శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు భూమని బాలరాజు, వార్డ్ కౌన్సిలర్లు కాళ్ళ గణేష్ రాజమణి, షేరు, అన్వర్ అహ్మద్, కళ్లెం సత్యం, గ్యార సాయిలు, కిషన్ రావు, అస్రార్, మలహరి, లక్క పతిని గంగాధర్, ఇర్ఫాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధర్మపురి ఆర్యవైశ్య సంఘం ఎన్నిక ఏకగ్రీవం

**మండల అధ్యక్షుడిగా సాయిని శ్రీనివాస్**

**పట్టణ అధ్యక్షుడిగా పిన్న శ్రీనివాస్**

**ఘనంగా బైక్ ర్యాలీ**

**సంఘ బలోపేతానికి కృషి చేస్తామని వెల్లడి**

**ధర్మపురి, ఆగస్ట్23 (వుదయం ప్రతినిధి):**

ధర్మపురి మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘ నూతన అధ్యక్షుల ఎన్నిక ఆదివారం ఏకగ్రీవంగా పూర్తయింది. మండల ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడిగా సాయిని శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడిగా పిన్న శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు అధికారి కంగా ప్రకటించారు.స్థానిక ఆర్యవైశ్య భవనంలో ఎన్నికల నిర్వహణ కన్వీనర్ సాయిని సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు వీరిద్దరి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు రంగ శ్రీనివాస్, అక్కనపెల్లి శ్రీనివాస్, దొంతుల శ్రీధర్, సాదు శ్రీకాంత్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన ఆర్యవైశ్యుల సంక్షేమానికి అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు స్పష్టం చేశారు.ఏకగ్రీవ ఎన్నిక ప్రకటన వెలువడ గానే సభ్యులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. నూతన అధ్యక్షులను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్క రించారు. అనంతరం ఆర్యవైశ్య సంఘ నాయ కులు, యువకుల తో కలిసి పట్టణ పురవీధుల్లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక



మధ్యాహ్నం 2 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగింది. మండల అధ్యక్ష పదవికి సాయిని శ్రీనివాస్, పట్టణ అధ్యక్ష పదవికి పిన్న శ్రీనివాస్ మాత్రమే నామినేషన్లు దాఖలు చేశారు. ఇతర నామినే షన్లు ఏవీ రాకపో వడంతో అధ్యక్షులు సాయిని శ్రీనివాస్, పిన్న శ్రీనివాస్ లు మాట్లాడుతూ తమ పై పూర్తి విశ్వాసంతో, నమ్మకంతో ఇంతటి గురుతర బాధ్యతలు అప్పగిం చిన సంఘ పెద్దలకు,సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘ బలోపే తానికి, గాంధీ కూడలికి చేరుకు న్న ర్యాలీలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు, ప్రము ఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## పేటలో యోగాసన పోటీలు

నారాయణపేట టౌన్ ఆగస్టు23 (వుదయం ప్రతినిధి)

నారాయణపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 1 సెప్టెంబర్ మంగళవారం యోగాసన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు సిటిజన్స్ క్లబ్ యోగా సెంటర్ నారాయణపేట నందు యోగాసన పోటీలు ఏర్పాటు చేసినట్లు యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు ఎం. అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలకొండ ప్రవీణ్ తెలిపారు. ఈ యోగా పోటీలు సబ్ జూనియర్స్ (1014),జూనియర్స్ (1418), సీనియర్స్ (1828),సీనియర్స్ (2835) ఏ, సీనియర్స్ (3545) బి , సీనియర్స్ (4555)సి గ్రూపులలో బాలురు, బాలికలకు వేరువేరుగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో ట్రెడిషనల్ ,ఆర్టిస్టిక్సింగిల్ పేయర్ రిథమిక్ లలో యోగా పోటీలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఆసక్తిగల యోగా క్రీడాకారులు ఆధార్ కార్డు బోనఫైడ్ లతో హాజరు కావాలని 1 మార్చ్ 2026 నాటికి వయసు ఆధారంగా నిర్ణయిస్తున్నట్లు వారు తెలిపారు. మిగతా వివరాలకు 9963345401,9440291672 గల సెల్ ఫోన్ లకు సంప్రదించాలని వారు కోరారు.

## గ్రామీణులకు మెరుగైన వైద్యం అందాలి

- బాలాజీ అనురాధ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ

సంగారెడ్డి జిల్లా, ఆగస్టు 23 (వుదయం)



నారాయణఖేడ్: వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. వైద్యం కోసం గ్రామీణులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి లేకుండా స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో ముఖ్యమన్నారు. నారాయణఖేడ్ పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాలాజీ అనురాధ హాస్పిటల్‌ను శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.

**ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..** నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలో అనేక వెనుకబడిన గ్రామాలు ఉన్నాయని, ఆయా ప్రాంతాల ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి రావడం అవసరమన్నారు. పేదలు, మధ్యతరగతి కుటుంబాలు చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు కూడా పట్టణ ప్రాంతాలకు వెళ్లి అధిక ఖర్చులు చేయాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. ఆధునిక వైద్య పరికరాలు, నిపుణులైన వైద్యుల సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి అందరికీ అందుబాటు ధరల్లో వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు.

**అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి..**

నారాయణఖేడ్ నియోజకవర్గంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు, అత్యవసర చికిత్సలు నిరంతరం అందుబాటులో ఉంచుతామని హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా వైద్య సేవలను మరింత విస్తరిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్‌కుమార్ శెట్కర్, జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే కె. మదన్‌మోహన్‌రావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పార్థోష్ పంకజ్, నారాయణఖేడ్ సబ్‌కలెక్టర్ ఉమాహారతి పాల్గొన్నారు.పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు నగేష్‌కుమార్ శెట్కర్, మున్సిపల్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, వైద్యులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.వెనుకబడిన గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన వైద్యం చేరువైతే అత్యవసర సమయాల్లో ప్రజలకు ఎంతో ప్రయోజనం కలగనుంది. స్థానికంగానే మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం వల్ల నారాయణఖేడ్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు వైద్యపరంగా భరోసా కలగనుంది.

## కరాటే పోటీల్లో సత్తా చాటిన నల్లమల విద్యార్థులు

అచ్చంపేట, ఆగస్టు23 (వుదయం ప్రతినిధి)



ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ స్పీడ్ కిక్కింగ్, స్పీడ్ పంచింగ్ పోటీల్లో అచ్చంపేటకు చెందిన క్రీడాకారులు పాల్గొని అమికబుల్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పోటీల్లో మాస్టర్ రాజు నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థి గడ్డం అనుదీప్ యాదవ్ అండ్ టీమ్ పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. 90 సెకన్లలో 100 ఆల్టర్నేట్ లెగ్ రౌండ్ హౌస్ కిక్స్, 200 పంచ్ల విభాగాల్లో సత్తా చాటారు.

## ఎస్ఐఆర్ విజయవంతానికి ప్రజల సహకారం అవసరం

- పారదర్శక ఓటరు జాబితా కోసం అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏల సమన్వయంతో కార్యాచరణ
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

గద్వాల ఆగస్టు 23 (వుదయం కరస్పాండెంట్)



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, జాబితాలోని లోపాలను సరిదిద్ది పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడమే లక్ష్యంగా ప్రక్రియను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.గద్వాల, అలంపూర్ అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో హేతుబద్ధీకరణ అనంతరం మొత్తం 594 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి 1,48,674 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేయాల్సి ఉందని కలెక్టర్ వెల్లడించారు. ఇప్పటివరకు 47,218 నోటీసులు జనరేట్ చేసి 31.76 శాతం పురోగతి సాధించినట్లు పేర్కొన్నారు. మిగిలిన నోటీసుల జనరేషన్‌ను వేగవంతంగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. నోఏ దశలోనూ జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించినట్లు వెల్లడించారు. ఆగస్టు 22న బీఎల్ఓలు సంబంధిత బీఎల్ఏలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై సమగ్రంగా చర్చించారు. నోటీసుల జనరేషన్, పెండింగ్ నోటీసుల పరిష్కారం, నోటీసుల పంపిణీ, ప్రజల నుంచి అభ్యంతరాల స్వీకరణతో పాటు ఆగస్టు 27న నిర్వహించనున్న వార్డు, గ్రామ సభల ఏర్పాట్లపై అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన సూచనలు చేశారు. గ్రామసభల్లో ఓటరు జాబితాపై అవగాహన ఆగస్టు 27న ప్రతి గ్రామంలో నిర్వహించే వార్డు, గ్రామ సభలకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సభల్లో ప్రజలకు ఓటరు జాబితా, ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించడంతో పాటు వారి అభిప్రాయాలు, అభ్యంతరాలను స్వీకరించనున్నట్లు తెలిపారు. గ్రామసభలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు, ఇతర సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా అక్కడే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు రావడానికి అవకాశం కల్పించాలని ఆదేశించారు. ప్రతి ఓటరూ వివరాలు పరిశీలించుకోవాలి ఓటరు జాబితాలో తమ పేరు సక్రమంగా నమోదైందో లేదో ప్రతి ఒక్కరూ తప్పని సరిగా పరిశీలించుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా తమ పేరు, కుటుంబ సభ్యుల వివరాలు, ఓటుకు సంబంధించిన ఇతర సమాచారాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని కోరారు.జాబితాలో పేరు లేకపోవడం, వివరాల్లో తప్పులు ఉండటం, కుటుంబ సభ్యుల వివరాల్లో మార్పులు అవసరం కావడం వంటి ఏవైనా సమస్యలు గుర్తించినట్లయితే ఆగస్టు 27న జరిగే గ్రామసభలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యంలో భాగస్వామ్యం పారదర్శకమైన, లోపరహితమైన ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఆగస్టు 27న నిర్వహించనున్న వార్డు, గ్రామ సభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఓటరు వివరాలను పరిశీలించు కోవాలని, తప్పులు లేదా అభ్యంతరాలు ఉంటే అధికారులకు తెలియజేయాలని కోరారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కు, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామ్యాన్ని ప్రతి ఒక్కరూ నిర్ధారించుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ విజ్ఞప్తి చేశారు.

## వికారాబాద్ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రాణాల విలువ ఎంత?

- చికిత్స కోసం వస్తే.. మృతదేహంగా ఎందుకు వెళ్తున్నారు?
- వైద్య నిర్లక్ష్య ఆరోపణలపై జిల్లా యంత్రాంగం మౌనం ఎందుకు?
- డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో మరణాల లెక్క ఉందా?
- ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదు?

వికారాబాద్, ఆగస్టు 23 (వుదయం బ్యూరో)



వైద్యం అంటే ప్రాణాన్ని కాపాడే వృత్తి. ఆసుపత్రి గడప తొక్కిన రోగికి నమ్మకం ఒక్కటే ఆధారం. కానీ అదే ఆసుపత్రి నుంచి చికిత్స పొందిన వ్యక్తి మృతదేహంగా బయటకు వస్తే? "ఏం జరిగింది?" అని కుటుంబం ప్రశ్నిస్తే సమాధానం దొరకకపోతే? వైద్యుల నిర్లక్ష్యమే కారణమని బంధువులు ఆరోపిస్తే విచారణ ఎక్కడ? బాధిత కుటుంబానికి న్యాయం ఎవరు చేస్తారు? వికారాబాద్ పట్టణంలోని ప్రైవేట్ వైద్య వ్యవస్థపై వినిపిస్తున్న ఆరోపణలు ఇప్పుడు ఈ ప్రశ్నలన్నింటిని ప్రజల ముందుకు తెస్తున్నాయి. ఇది అన్ని ప్రైవేట్ ఆసుపత్రులపై ఆరోపణ కాదు. ప్రతి మరణాన్ని వైద్య నిర్లక్ష్యంగా నిర్ధారించడం కూడా కాదు. కానీ ఆరోపణలు వచ్చిన ప్రతి ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి నిజానిజాలు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మాత్రం ప్రభుత్వానిదే. 2026 ఆగస్టులో వికారాబాద్‌లోని మెడికేర్ ఆసుపత్రిలో చేరిన మండలం ఆలూరుకు చెందిన 33 ఏళ్ల ఏఆర్ కానిస్టేబుల్ నరేష్ మృతి ఘటన తీవ్ర చర్చకు దారితీసింది. ఛాతిలో మంట రావడంతో ఆసుపత్రికి తీసుకువచ్చిన నరేష్‌కు చికిత్స అనంతరం డిశ్చార్జ్ చేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో ఆయన కుప్పకూలి మరణించారు. వైద్యుల నిర్లక్ష్యమే కారణమని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళన చేశారు. అయితే ఈ ఆరోపణలను నిర్ధారించే అధికారిక విచారణ ఫలితాలు ప్రజలకు అందుబాటులో లేవని సాక్షి కథనం పేర్కొంది. ఇక్కడే ప్రభుత్వానికి మొదటి ప్రశ్న—ఛాతిలో మంటతో వచ్చిన 33 ఏళ్ల వ్యక్తి పరిస్థితిని ఎలా అంచనా వేశారు? ఏ పరీక్షలు చేశారు? గుండె సంబంధిత అత్యవసర పరిస్థితిని పరిశీలించారా? డిశ్చార్జ్ నిర్ణయం ఏ వైద్య ఆధారాలపై తీసుకున్నారు? కుటుంబం ఆరోపణ చేసింది. ఆసుపత్రి వద్ద ఆందోళన జరిగింది. మరి జిల్లా వైద్యారోగ్య శాఖ స్వతంత్రంగా కేసును పరిశీలించిందా? 2026 జూన్‌లో వికారాబాద్‌లోని మహవీర్ ఆసుపత్రిలో చిన్నారి మృతి ఘటనపై తల్లిదండ్రులు వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు. సీనియర్ వైద్యులు ప్రత్యక్షంగా అందుబాటులో లేకుండా, జూనియర్ వైద్యులు ఫోన్ ద్వారా సీనియర్ డాక్టర్ సూచనలు తీసుకుని చికిత్స చేశారని కుటుంబ సభ్యులు ఆరోపించినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఈ ఘటనపై కుటుంబ సభ్యులు ఆందోళన చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇదే సమయంలో మరో చిన్నారి మరణంపై కూడా కుటుంబ సభ్యులు ఆరోపణలు చేసినట్లు వార్తా కథనాలు పేర్కొన్నాయి. ఒకే ఆసుపత్రిపై ఇలాంటి ఆరోపణలు వచ్చినప్పుడు జిల్లా వైద్యారోగ్య శాఖ ఏం చేసింది? వైద్య రికార్డులు పరిశీలించారా? చికిత్స చేసిన వైద్యుల అర్హతలు పరిశీలించారా? ఆసుపత్రిలో సీనియర్ వైద్యుల అందుబాటు నిబంధనలు పాటిస్తున్నారా? పిల్లల అత్యవసర చికిత్సకు అవసరమైన సౌకర్యాలు ఉన్నాయా? ప్రజలకు సమాధానం కావాలి. 2025 మార్చిలో ప్రసవం అనంతరం ఆరోగ్య పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించిన ఘటన కూడా వెలుగులోకి వచ్చింది. తప్పు జరగకపోతే ఆసుపత్రికి క్లీన్‌చిట్ ఇచ్చిన విషయాన్ని కూడా ప్రజలకు చెప్పాలి. మౌనం మాత్రం పరిష్కారం కాదు. డీఎంహెచ్‌ఓ గారూ.. మీ కార్యాలయంలో లెక్క ఉందా? వికారాబాద్ పట్టణంలోని మొత్తం ప్రైవేట్ ఆసుపత్రులు ఎన్ని? అందులో ఎన్ని చట్టబద్ధంగా రిజిస్టర్ అయ్యాయి? గత ఐదేళ్లలో ప్రతి ఆసుపత్రిలో ఎంతమంది ఇన్‌పేషెంట్లు చేర్చుకున్నారు? ఎంతమంది చికిత్స పొందుతూ మృతి చెందారు? ఎంతమంది మరణాలపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు? ఎన్ని ఫిర్యాదులపై విచారణ జరిగింది? ఎన్ని ఆసుపత్రులకు నోటీసులు ఇచ్చారు? ఎన్ని ఆసుపత్రులపై చర్యలు తీసుకున్నారు? ఎన్ని కేసుల్లో వైద్య నిర్లక్ష్యం నిర్ధారణ అయింది? ఎన్ని కేసుల్లో ఆరోపణలు నిరాధారమని తేలింది? ఈ ప్రశ్నలకు సమాధానాలు ఉంటే ప్రజల ముందుంచండి. లేకపోతే ఈ లెక్కలు ఎందుకు ప్రజలకు తెలియడం లేదు? పర్యవేక్షణ కాగితాలకే పరిమితమా? వికారాబాద్ జిల్లాలో గతంలో ప్రైవేట్ ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ కేంద్రాలపై తనిఖీలు జరిగిన సందర్భాలున్నాయి. 2022లో 21 ఆసుపత్రులు, డయాగ్నోస్టిక్ కేంద్రాలను తనిఖీ చేయగా, కొన్ని సంస్థలకు జరిమానాలు, మరికొన్నింటికి నోటీసులు జారీ చేసినట్లు వార్తా కథనం పేర్కొంది. అంటే తనిఖీ వ్యవస్థ ఉంది. నిబంధనలు ఉన్నాయి. అధికార యంత్రాంగం ఉంది. అయితే ప్రశ్న—ఆ తనిఖీలు నిరంతరం జరుగుతున్నాయా? లేదా ఏదైనా ఘటన జరిగినప్పుడు మాత్రమే అధికారులు కదులుతున్నారా? ప్రజాప్రతినిధులారా.. మీ నియోజకవర్గ ప్రజల ప్రాణాలపై మాట్లాడరా? వికారాబాద్ పట్టణం జిల్లా కేంద్రం. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వైద్యం కోసం ఇక్కడికి వస్తారు. పూడూరు నుంచి వస్తారు. నవాబుపేట నుంచి వస్తారు. చేవెళ్ల వైపు నుంచి వస్తారు. ధారూరు, బంట్వారం, మోమిన్‌పేట, తాండూరు, పరిగి ప్రాంతాల నుంచి కూడా మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి చేరుకుంటారు. అందుకే వికారాబాద్‌లోని వైద్య వ్యవస్థపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉండాలి. ప్రైవేట్ ఆసుపత్రుల మరణాలపై జిల్లా స్థాయి నివేదిక కోరారా? వైద్య నిర్లక్ష్య ఆరోపణలపై ప్రత్యేక కమిటీ కోరారా? ప్రైవేట్ ఆసుపత్రుల్లో అత్యవసర సేవలపై ఆకస్మిక తనిఖీలు చేయాలని డీఎంహెచ్‌ఓను ఆదేశించారా? ప్రజలకు ఇవి తెలుసుకోవాల్సిన హక్కు ఉంది. ఆసుపత్రి అంటే వ్యాపారం కావచ్చు.. ప్రాణం మాత్రం వస్తువు కాదు! ప్రైవేట్ ఆసుపత్రులు కూడా అవసరమే. అక్కడ సేవలందిస్తున్న అనేక మంది వైద్యులు, నర్సులు, సిబ్బంది నిబద్ధతతో పనిచేస్తున్నారు. కానీ వైద్యం పేరుతో అధిక బిల్లులు, అవసరం లేని పరీక్షలు, సీనియర్ వైద్యుల అందుబాటుపై అనుమానాలు, చికిత్సలో ఆలస్యం, చివరి దశలో రిఫరల్ వంటి ఆరోపణలు వస్తే వాటిపై ప్రభుత్వం కన్నేయాలి. ప్రాణం మీద లాభం కాదు.. ప్రాణం ముందు బాధ్యత ఉండాలి. వైద్య నిర్లక్ష్య ఆరోపణలు గతంలో సెటిల్మెంట్లు జరుగుతున్నాయంటూ వార్తా కథనాల్లో ఆరోపణలు వచ్చిన సందర్భాలున్నాయి. అందుకే ప్రభుత్వానికి మరో ప్రశ్న—వైద్య నిర్లక్ష్య ఆరోపణలపై నమోదైన ఫిర్యాదుల్లో ఎన్ని అధికారికంగా విచారణకు వెళ్లాయి? ఎన్ని కేసులు రాజీతో ముగిశాయి? రాజీ జరిగితే వైద్యపరమైన బాధ్యతపై విచారణ ఆగిపోతుందా? ప్రాణం కోల్పోయిన వ్యక్తి కుటుంబానికి డబ్బు ఇచ్చినంత మాత్రాన వైద్యపరమైన నిజం బయటపడుతుందా? వికారాబాద్ జిల్లా యంత్రాంగం వెంటనే ఒక సమగ్ర ప్రైవేట్ హాస్పిటల్ ఆడిట్ నిర్వహించాల్సిన అవసరం ఉంది. ప్రతి ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్ల అర్హతలు, సిబ్బంది వివరాలు, అత్యవసర వైద్య సదుపాయాలు, ICU సామర్థ్యం, వెంటిలేటర్లు, ఆక్సిజన్ సదుపాయం, 24 గంటల వైద్యుల అందుబాటు, ల్యాబ్ సౌకర్యాలు, ఫార్మసీ, అంబులెన్స్, చికిత్స ఛార్జీలు, మరణాల సంఖ్య, ఫిర్యాదుల సంఖ్య, విచారణ వివరాలు, తీసుకున్న చర్యలు పరిశీలించాలి. ప్రభుత్వం ప్రజలకు వైద్యం అందించడంలో ఎన్నో పథకాలు అమలు చేస్తోంది. ఆరోగ్యశ్రీ ఉంది. ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్నాయి. జిల్లా ఆసుపత్రి ఉంది. ప్రైవేట్ ఆసుపత్రులు కూడా ఉన్నాయి. అయినా ఒక కుటుంబం తన ప్రాణమైన వ్యక్తిని ఆసుపత్రికి తీసుకెళ్లి చివరికి "ఏం జరిగిందో మాకు తెలియదు" అనే స్థితిలో ఇంటికి తీసుకెళ్లాల్సి వస్తే వ్యవస్థలో ఎక్కడో ఒకచోట లోపం ఉన్నట్టే. ప్రభుత్వం దీనిని నిర్లక్ష్యం చేయకూడదు. ప్రతి మరణం వైద్య నిర్లక్ష్యం కాదు. కానీ ప్రతి ఆరోపణనూ ప్రభుత్వం నిష్పక్షపాత విచారణ జరపాలి. ప్రతి ఆసుపత్రికి తన వాదన చెప్పే అవకాశం ఉండాలి. ప్రతి బాధిత కుటుంబానికి నిజం తెలియాలి. ప్రతి ఆసుపత్రిలో జవాబుదారీతనం ఉండాలి. ప్రతి వైద్య వ్యవస్థకు కనీస ప్రమాణం. డీఎంహెచ్‌ఓ కార్యాలయం స్పందిస్తుందా? ప్రజాప్రతినిధులు నోరు విప్పుతారా? ప్రైవేట్ ఆసుపత్రులపై సమగ్ర విచారణకు ప్రభుత్వం సిద్ధమా? లేక మరో ప్రాణం పోయే వరకు వ్యవస్థ మౌనంగానే ఉంటుందా? వికారాబాద్ ప్రజలు ఇప్పుడు కోరేది ఆరోపణలు కాదు——నిజం. భయం కాదు——భరోసా. మాటలు కాదు——చర్య.

ఎం. రవీందర్, సీనియర్ జర్నలిస్ట్

## మహిళా శక్తితో గ్రామాల్లో బీజేపీ బలోపేతం

- బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మ యాదవ్
- జిల్లా మహిళా మోర్చా కార్యవర్గం ప్రకటన

నాగర్ కర్నూల్, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి):



బీజేపీ జిల్లా అధ్యక్షులు వి. నరేందర్ రావు ఆదేశాల మేరకు మహిళా మోర్చా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ప్రకటించినట్లు బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మ యాదవ్ తెలిపారు.మహిళలను రాజకీయంగా, సామాజికంగా చైతన్యవంతులను చేయడం, మహిళా సాధికారత సాధించడం, పార్టీని గ్రామస్థాయి వరకు బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతన కార్యవర్గం పనిచేయనుందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి గ్రామానికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.నూతన కార్యవర్గంలో వైస్ ప్రెసిడెంట్లుగా ఝాన్సీ, కల్పనా రెడ్డి, నిషాన్, స్వేత, జనరల్ సెక్రటరీగా శశిరేఖ, సెక్రటరీలుగా సునిత, సునితా నాయక్, సునితా బాల్ రాజు, సునిత, ట్రెజరర్ గా ప్రగతి, ఆఫీస్ సెక్రటరీగా బాలమణి, జాయింట్ సెక్రటరీగా రుద్రమ్మ నియమితులయ్యారు. అధికార ప్రతినిధులుగా హైమవతి, మమతా సుబ్బారెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గా పావని, కోకన్వీనర్ గా నిర్మల, మన్ కీ బాత్ కన్వీనర్ గా మహేశ్వరి, కోకన్వీనర్ గా జ్యోతి, ఐటీ సెల్ లో సుగుణా రెడ్డి, పారిజాత, ఉమాదేవి, ఇందిర, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా యాదమ్మ, కవిత, సౌజన్య, రజిత, ఈశ్వరమ్మలను నియమించారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శుభాకాంక్షలు తెలిపారు

## రేషన్ బియ్యం దందా..పేదల కడుపు కొట్టి కోట్ల దోపిడీ!

- రూ.15కి నొక్కేసి.. సరిహద్దు దాటిస్తే రూ.30!
- గ్రామాల నుంచి సరిహద్దుల దాకా గొలుసుకట్టు జాలం
- కర్ణాటకకు కామధేనువు.. మిల్లుల్లో పునరుత్పత్తి రాకెట్!
- మామూళ్ల మత్తులో యంత్రాంగం.. నిఘా వర్గాల కళ్లు మూతలు!

గద్వాల ఆగస్టు 23 (వుదయం బ్యూరో)



పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యం.. అక్రమార్కుల జేబులు నింపే 'కామధేనువు'గా మారింది. రూపాయి ఖర్చు లేకుండా పేదలకు అందాల్సిన చౌక ధరల బియ్యాన్ని అక్రమ ముఠాలు వ్యవస్థీ కృతంగా దోచేస్తున్నాయి. లబ్ధిదారుల నిస్సహాయత, ఆశలను ఆసరాగా చేసుకుని కిలో రూ.15 చొప్పున నొక్కేస్తున్న దళారులు.. సరిహద్దులు దాటించి రూ.30 వరకు విక్రయిస్తూ కోట్ల రూపాయల దోపిడీకి తెరలేపారు. గద్వాల జిల్లా కేంద్రాన్ని ప్రధాన స్థావరంగా చేసుకుని సాగుతున్న ఈ నల్లబజారు దందా వెనుక బడా మిల్లు యజమానులు, రాజకీయ శక్తుల అండదండలు ఉన్నాయనే ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.పక్కా వ్యూహం.. గొలుసుకట్టు వ్యవస్థ! ఇది ఏదో రహస్యంగా జరుగుతున్న చిన్నపాటి అక్రమం కాదు.. పక్కా వాణిజ్య తరహా జాలం! ఊరూరా ఏజెంట్లు: ఆటోలు, ద్విచక్ర వాహనాలు, సరుకు రవాణా వాహనాల్లో ఏజెంట్లు గ్రామాలు తుడిచిపెట్టేలా తిరుగుతూ లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని సేకరిస్తున్నారు. కొన్ని చోట్ల రేషన్ దుకాణదారులే నేరుగా బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. రహస్య స్థావరాలు: తనిఖీల్లో పట్టుబడకుండా ఉండేందుకు సేకరించిన సరుకును ఒకేచోట ఉంచకుండా, పల్లెల్లోని రహస్య గిడ్డంగులు, పాడుబడిన ప్రాంతాల్లో నిల్వ చేస్తున్నారు.నడిరాత్రి రవాణా: అర్ధరాత్రి వేళల్లో అనుకూల సమయం చూసుకుని గట్టు, కేటీదొడ్డి మండలాల మీదుగా కర్ణాటకకు యథేచ్ఛగా సరిహద్దులు దాటిస్తున్నారు. మిల్లుల్లో పునరుత్పత్తి మాయాజాలం.. సర్కారుకే ఎసరు! ఈ రాకెట్‌లో అత్యంత దారుణమైన ఘట్టం మిల్లుల్లో జరుగుతోంది. సేకరించిన రేషన్ బియ్యాన్ని కొన్ని రైస్ మిల్లులకు తరలించి, అక్కడ శుద్ధి చేసి ఇతర రకాల బియ్యంతో కలుపుతున్నారు. ఆ తర్వాత అదే బియ్యాన్ని పౌర సరఫరాల సంస్థకే 'కస్టమ్ మిల్లింగ్ రైస్' (రైస్ మిల్లుల ద్వారా బియ్యం సరఫరా ప్రక్రియ) కింద అప్పగించి ప్రభుత్వ ఖజానాకే కన్నం వేస్తున్నారు. ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని నల్లబజార్‌లో అధిక ధరలకు అమ్ముకోవడం.. దానికి బదులుగా పేదల వద్ద తక్కువకు కొన్న రేషన్ బియ్యాన్ని శుద్ధి చేసి భారత ఆహార సంస్థకు ముట్టజెప్పడం.. ఇలా రెండు చేతులా ఆర్జిస్తూ అక్రమార్కులు కోట్లు కూడబెడుతున్నారు.

**మామూళ్ల మత్తు.. కంటితుడుపు చర్యలు!**

పౌరసరఫరాలు, రెవెన్యూ, పోలీసు శాఖల ముక్కు కింద నుంచే టన్నుల కొద్దీ బియ్యం సరిహద్దులు దాటుతున్నా.. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఎప్పుడో ఒకసారి పట్టుబడినట్లు నాటకమాడి, 1020 క్వింటాళ్లు పట్టుకుని, వాహన చోదకులపై కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. దందా వెనుక ఉన్న అసలు సూత్రధారులు, బడా మిల్లు యజమానులు, దళారుల జోలికి వెళ్లే ధైర్యం అధికారులు చేయడం లేదు. మామూళ్ల మత్తులో అధికారులు కళ్లు మూసుకోవడం వల్లే ఈ అక్రమ సామ్రాజ్యం విచ్చలవిడిగా విస్తరిస్తోందని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, ప్రత్యేక పర్యవేక్షణ బృందాలతో క్షేత్రస్థాయి విచారణ జరిపించకపోతే పేదల సంక్షేమానికి అక్రమార్కులు పూర్తిగా సమాధి కట్టడం ఖాయం!.

## గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట, ఆగస్టు 23 (వుదయం బ్యూరో)



సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం, కోహెడ మండలం గుండారెడ్డిపల్లి గ్రామాభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. "పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించిన ఆయన, రూ.33 లక్షలతో పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించడంతో పాటు సంక్షేమ పథకాల అమలు, మౌలిక వసతులపై ప్రజాప్రతినిధులు, అధికారులతో విస్తృత సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రూ.18 లక్షలతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని, రూ.15 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు నక్క తనూజా విజయ్ కుమార్‌ల నూతన గృహాన్ని ప్రారంభించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలన ప్రభుత్వంలో గ్రామానికి తొలి విడతగా 16 ఇందిరమ్మ ఇళ్లు, 170 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు అధికారులు నివేదించారు. 'గృహజ్యోతి' కింద 456 మందికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 455 మందికి రూ.500 కే గ్యాస్ సబ్సిడీ అందుతోంది. గ్రామంలో రూ.2.80 కోట్ల రైతు రుణమాఫీ జరగడమే కాకుండా, రైతు బీమా కింద 9 మందికి రూ.45 లక్షలు, 9 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. అదనంగా రూ.22.50 లక్షలతో సీసీ రోడ్లు, జెడ్పీ పాఠశాలలో రూ.10 లక్షలతో ప్రహరీ గోడ నిర్మాణం పూర్తయ్యాయి. సర్పంచ్ పిల్లి బాబు ప్రజల తరపున విన్నవించిన తాగునీరు, ఓపెన్ జిమ్, ఆర్టీసీ బస్సు, కోతుల నివారణ, డ్రైనేజీ, కమ్యూనిటీ హాళ్లు తదితర సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించారు. గ్రామంలో సంపూర్ణంగా సీసీ రోడ్ల నిర్మాణం కోసం మరో రూ.40 లక్షలు కేటాయిస్తామని, గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణ పూర్తి చేసి త్వరలోనే సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే తంగలపల్లి నుండి బద్దిపడగ వరకు రూ.6.50 కోట్లు, రోడ్డు పనులకు రూ.1.50 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ వైపు మళ్లాలని, 'జలసిరి' కింద ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. అర్హులైన వితంతువులు, దివ్యాంగులు, ఇతరులు ఈ నెల 31వ తేదీలోగా పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్, సర్పంచ్ పిల్లి బాబు, మండల, జిల్లా అధికారులు, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



చిన్నంబావి మండలం 23 (వుదయం రిపోర్టర్ )

చిన్నంబావి మండల పరిధిలోని కాలూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ లీలావతి మహేశ్వర్ రెడ్డి ఆహ్వానం మేరకు వారి కుమార్తె మనీష, సన్నిదర్ రెడ్డి వివాహ కొల్లాపూర్ లోని ఎస్ఎం గార్డెన్ లో జరుగు వివాహ వేడుకకు ముఖ్య అతిథిగ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వారితో పాటు మాజీ ప్రజాప్రతినిధులు, కాలూరు మాజీ సర్పంచ్ తిరుపాలు, గుండ్రెడ్డి నరేందర్ రెడ్డి, కాటన్ జంబులయ్య, స్వామి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధు మిత్రులు అధిక సంఖ్యలో పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.

## ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- నేటిరాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి : ఏఐటీయూసీ

నాగర్ కర్నూల్, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి):




ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 24న తెలంగాణ వ్యాప్తంగా చేపట్టనున్న ఆటో, క్యాబ్, స్కూల్ వ్యాన్ల నిరవధిక బంద్ ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పిలుపునిచ్చారు.నాగర్ కర్నూల్, కుమ్మర ఆటో స్టాండ్ లో డా.బీఆర్ అంబేద్కర్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్టీసీ తర్వాత ప్రజా రవాణాలో ఆటోలదే కీలక పాత్ర అని, అప్పులు చేసి ఆటోలు కొని జీవనం సాగిస్తున్న డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఆటో డ్రైవర్లకు ఏటా రూ.12 వేలు, చలాన్ల నుండి మినహాయింపు, జీవో 263 పెండింగ్ ఆటోల విడుదల, లైసెన్సులు, యాక్సిడెంట్ బీమా కొనసాగింపు, 50 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ తదితర డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సమావేశంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షుడు చిన్నపాగ శ్రీనివాసులు, యూనియన్ నాయకులు ఎండీ రజాక్, ఎండీ మాసూమ్, నిరంజన్, కృష్ణయ్య, కురుమయ్య, బాలస్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోల సమ్మెను జయప్రదం చేయండి

- ఇచ్చిన మాట ప్రభుత్వం నిలబెట్టుకోవాలి

నాగర్ కర్నూల్ రూరల్, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి):

తెలంగాణ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో లైసెన్సులను లైట్ మోటార్ వెహికల్ లైసెన్సులుగా మార్చాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 24న జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్రవ్యాప్త ఆటోల బంద్ ను జయప్రదం చేయాలని నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం గ్రామంలో ఆటో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కురుమూర్తి, ప్రధాన కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ ఫ్రీ బస్సు పేరుతో మహాలక్ష్మి పథకం తెచ్చి ఆటో కార్మికుల జీవనభృతిపై దెబ్బకొట్టారని, దీంతో ఆర్థికంగా దెబ్బతిని చాలా మంది చనిపోయారని ఆరోపించారు. రెండున్నరేళ్లు గడిచినా సీఎం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 12 వేల జీవనభృతి ఇవ్వకుండా మోసం చేశారని అన్నారు.జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం 12 గంటలకు జరిగే నిరసనలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బాలస్వామి, శివయ్య, అంజి, నరసింహ, సుల్తాన్, లక్ష్మయ్య, శేషు, సురేందర్, గోపాల్, ప్రభాకర్, శేఖర్, రాముడు, నయుం, యాదయ్య, మహేష్ పాల్గొన్నారు.





## జాతీయ మహా సభను విజయవంతం చేద్దాం

**యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి బిర్రు బిర్రు మహేందర్ మాదిగ**

**యాదాద్రి భువనగిరి జిల్లా, 23 ఆగస్టు 2026**

ఎమ్మార్పీఎస్ భువనగిరి మండలం ఇంచార్జ్ దబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ ఎంఎస్ పి భువనగిరి పట్టణ మిటి సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం రిటైర్డ్ ఎంప్లాయ్ భవనంలో నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ , హాజరు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు సెప్టెంబర్ 9న వరంగల్లో జరగబోయే జాతీయ ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నూతన మండల కమిటీ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది అనంతరం ఎంఆర్పిఎస్ భువనగిరి పట్టణ కమిటీని ప్రకటించడం జరిగింది

నూతన పట్టణ కమిటీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా అందే సాయి మాదిగ, అధికార ప్రతినిధి గా బొల్లెపల్లి శ్రీధర్ మాదిగ, ఉపాధ్యక్షుడు దండు గణేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి పోలిశెట్టి సతీష్ మాదిగ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా ఇంచార్జి బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ వర్గీకరణ ఫలాలు అందుకోవాలి సూచించారు, మాదిగ జాతి అన్ని రంగాల్లో ముందుకు తేవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణమాదిగ గారు 33సం" రాలుగా అహర్నిశలు శ్రమిస్తున్నారు

ఎమ్మార్పీఎస్ లక్ష్యం అసమానతలు లేని సమాజాన్ని నిర్మించడమేనని అన్నారు

మాదిగ జాతి హక్కుల కోసం ఆత్మగౌరవం కోసం, శ్రమిస్తున్నారు ఆయన ఉద్యమానికి మద్దతుగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణం నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు అలాగే సెప్టెంబర్ 9న వరంగల్ వేదికగా ఎమ్మార్పీఎస్ జాతీయ మహా సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అనంతరం నూతన కార్యవర్గానికి నియామక పత్రాన్ని అందించారు అనంతరం కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు మండల వ్యాప్తంగా అన్ని వర్గాలకు అండగా ఉండాలని కమిటి సభ్యులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య ,MSP మాజీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ

MRPS మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగ అనంతారం గ్రామ సర్పంచ్ పల్లెపాటి రాజలింగం, MLF జిల్లా అధ్యక్షుడు గద్దపాక శంకర్ మాదిగ బండారు శివశంకర్ మాదిగ కోట బిక్షపతి మాదిగ ,నరికడప నర్సింగ్ రావు మాదిగ ,మంచాల మహేష్ మాదిగ ,నరికడప మధు మాదిగ ,గూడెంకి ప్రమోద్ మాదిగ, బర్రె వరుణ్ మాదిగ ఇటుకల మహేందర్ మాదిగ, మహేష్ మాదగా కృష్ణ మాదిగ నరేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# కలప వాహనాలకు కాసుల దారి!

- రామవరం రేంజ్‌లో వరుస ఆరోపణలు.. అధికారుల మౌనం ఎందుకు?
- మామూళ్ల మత్తులో విధులకు మంగళం?

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి)**

రామవరం రేంజ్ పరిధిలోని అటవీ చెక్‌పోస్టు వద్ద కలప వాహనాల తనిఖీలు, అనుమతి పత్రాల పరిశీలనపై మరోసారి అను మానాలు వ్యక్తమవుతున్నాయి. అనుమతి పత్రాలు లేకుండానే కలప వాహనం చెక్‌పోస్టు దాటేందుకు ఎలా అవకాశం కలుగుతున్నాయి అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. వరుసగా వెలుగులోకి వస్తున్న ఘటనల నేపథ్యంలో చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరుపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. తాజాగా చెక్‌పోస్టు వద్ద అనుమతి పత్రాలు లేని కలప వాహనం ఉన్నట్లు సమాచారం అందడంతో సంబంధిత రేంజ్ అధికారి అక్కడికి చేరుకుని వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిసింది. అయితే చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న బీట్ అధికారులు ముందుగానే వాహనాన్ని ఎందుకు గుర్తించలేకపోయారు? అనుమతి పత్రాలు లేనట్లు తేలితే నిబంధనల ప్రకారం ఎందుకు చర్యలు తీసుకో లేదు? సంబంధిత రేంజ్ అధికారికి ఎందుకు సమాచారం ఇవ్వలేదనే ప్రశ్నలు తలెత్తు తున్నాయి. విధులు నిర్వహిస్తున్న బీటాధికారులు ముందుగానే చర్యలు తీసుకుని ఉంటే ఈ సమ యంలో రేంజ్ అధికారి రావాల్సిన అవసరం ఉండేదే కాదని ప్రజలు భావిస్తున్నారు.

**బీట్ అధికారుల విధులపై ప్రశ్నలు**

చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహిస్తున్న రాంప్రసాద్, రవి అనే బీట్ అధికారుల సమ క్షంలోనే ఈ వాహనం వెళ్లేందుకు ప్రయత్నిం చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అనుమతి పత్రాలు లేకపోయినా వాహనాన్ని నిలిపివేసే తనిఖీ చేయాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉండగా, అలాంటి పరిస్థితిలో వాహనం ఎలా ముందుకు వెళ్లిందో స్పష్టం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు. ఇటీవల ఇదే రేంజ్ పరిధిలో ఓ సమయంలో ఇద్దరు బీట్ అధికారులు బాలాజీ, ప్రసాద్ సిబ్బంది చెక్ పోస్ట్ వద్ద విధుల సమయంలో విధులు నిర్వహించకుండా ఇంటికి వెళ్లిపోయా రని ఘటనపై కూడా ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో తాజాగా మరో ఘటన వెలుగులోకి రావడం చర్చకు దారితీసింది. వరుసగా ఆరో పణలు, వివాదాలు వెలుగులోకి వస్తున్నప్పటికీ సంబంధిత అధికారుల నుంచి కఠిన చర్యలు కనిపించకపోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

అధికారుల చర్యలు లేకనే చెక్ పోస్ట్ వద్ద వారి ఇష్టారాజ్యం నడుస్తుందని ప్రజలు చర్చించు కుంటున్నారు.

**మామూళ్ల ఆరోపణలు.. విచారణకు డిమాండ్**

కలప వాహన డ్రైవర్ చేసినట్లు చెబుతున్న వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశంగా మారాయి. పత్రాలు ఉన్నా, లేకపోయినా చెక్‌పోస్టు వద్ద డబ్బులు ఇవ్వాల్సి వస్తుందని, మొదటి ట్రిప్పులో పేపర్ లేకపోయినా చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది కలప వాహనాన్ని పంపారని పంపించినందుకు సమీపం లోని ఒక్క కిరాణా దుకాణం నుంచి డబ్బులు తీసుకువచ్చి చెక్‌పోస్టులో విధులు నిర్వహి స్తున్న సిబ్బందికి ఇచ్చినట్లు అతను తెలిపినట్లు సమాచారం. అయితే ఈ విషయంపై ఏ ఒక ఒరి గించేది అధికారిక విచారణలో తేలాల్సి ఉంది.

అటవీశాఖకు చెందిన చెక్‌పోస్టు వద్ద కలప రవాణాను నియంత్రించడం, వాహనాలను తనిఖీ చేయడం, అవసరమైన అనుమతి పత్రాలను పరిశీలించడం కీలకమైన విధులు. ఈ నేపథ్యంలో అనుమతి పత్రాలు లేని వాహనం చెక్‌పోస్టు వరకు వచ్చి, అనంతరం సీజ్ చేయాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిం దన్న దానిపై ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల వివరణ ఇదీ..**

ఈ వ్యవహారంపై రామవరం రేంజ్ డీఆర్‌ఓ మదనీను వివరణ కోరగా, సంబంధిత కలప చంద్రుగొండకు చెందిన రైతుదని తెలిపారు. తాము వెళ్లి కలప రైతుదా? ఇతర ప్రాంతానికి సంబంధించినదా? అనే విషయాన్ని నిర్ధారించుకున్నామని చెప్పారు. కలపను తీసుకెళ్లేందుకు చెక్‌పోస్టు వద్ద అనుమతి పత్రాలు చూపించాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

అయితే చెక్‌పోస్టు వద్ద అనుమతి పత్రాల పరిశీలన, కలప రవాణాకు సంబంధించిన నిబంధనలు ఏ మేరకు అమలవుతున్నాయి? సిబ్బంది వాహనాన్ని ఎందుకు నిలిపివేయ లేదు? వాహనం సీజ్ చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది? అనే అంశాలపై అధికారులనుంచి స్పష్టత రావాల్సి ఉంది. ఇలా ఎన్నిసార్లు అనుమతి పత్రాలు లేని కలప వాహనాలు వెళ్లాయా అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తు న్నాయి.

ఇదిలా ఉండగా వాహనాన్ని సీజ్ చేసే సమయంలో అటుగా వెళుతున్న ఒక తెలుగు దినపత్రిక రిపోర్టర్ చెక్ పోస్ట్ వద్ద ఏం జరుగుతుందో తెలుసుకునేందుకు వెళ్లిన నేపథ్యంలో, కలప వాహనానికి సంబంధించిన వ్యక్తి ఫోన్ చేసి రామవరం రేంజ్ అధికారులు చెక్ పోస్ట్ వద్ద వెహికల్ ఆపలేదని తమతో తెలి పారని అన్నారు. మీ వల్లనే వాహనాన్ని పక్కకు పెట్టారని రామవరం రేంజ్ అధికారులు తెలు పారని వాహనానికి సంబంధించిన వ్యక్తి దురుసుగా మాట్లాడడం విస్మయం.



**ఉన్నతాధికారుల విచారణకు డిమాండ్**

రామవరం రేంజ్ పరిధిలో చెక్‌పోస్టు నిర్వహణపై వరుసగా ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, గత కొన్ని రోజులుగా చెక్‌పోస్టు వద్ద జరిగిన కలప రవాణా, వాహనాల తనిఖీలు, అనుమతి పత్రాల పరిశీలన, సిబ్బంది హాజరు, విధుల నిర్వహణపై సమగ్ర విచారణ చేపట్టా లని ప్రజలు కోరుతున్నారు. బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## గిరిజన దర్బార్‌కు అధికారులు సకాలంలో హాజరు కావాలి

- సమస్యలపై లిఖితపూర్వక ఫిర్యాదులు అందజేయాలి
- ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో కార్యక్రమం

**భద్రాచలం, వుదయం ప్రతినిధి**



గిరిజనుల సమస్యలను నేరుగా తెలుసు కుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునేం దుకు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సూచించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజన దర్బార్ కార్యక్రమం ద్వారా గిరిజనులు తమకు ఎదురవుతున్న వివిధ సమ స్యలను అధికారుల దృష్టికి నేరుగా తీసుకురా వచ్చని ఆయన తెలిపారు. ముఖ్యంగా తమ సమస్యలకు సంబంధించిన వివరాలను స్పష్టంగా పేర్కొంటూ లిఖితపూర్వకంగా ఫిర్యాదులను అందజేయాలని సూచించారు. ప్రజల నుంచి స్వీకరించే ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. గిరిజన దర్బార్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు బాధ్యతగా పరిశీలించి, సమస్య పరిష్కారానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ప్రాజెక్టు అధికారి సూచించారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలపై ప్రజలు అందించే ఫిర్యాదులను సంబంధిత అధికారులకు అప్పగించి, వాటిపై తీసుకున్న చర్యలను ఎప్ప టికప్పుడు పర్యవేక్షించనున్నట్లు తెలిపారు.

ఆగస్టు 24వ తేదీ సోమవారం ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ కార్యక్రమం నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐటీడీఏ పరిధిలోని అన్ని శాఖల యూనిట్ అధికారులు తప్పనిసరిగా సకాలంలో హాజరు కావాలని బి. రాహుల్ ఆదేశించారు. గిరిజ నుల సమస్యలను పరిష్కరించడంలో అధికా రులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు అవసరమైన సేవలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. గిరిజన దర్బార్‌కు హాజరయ్యే ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు అవసరమైన పత్రాలను తీసుకురావాలని అధికారులు సూచిస్తు న్నారు.

## చలో హైదరాబాద్ కి తరలి వెళ్లిన ఉపాధ్యాయులు



**నల్గొండ జిల్లా, వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 23**

నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో CPS విధానం రద్దుకోసం ఏర్పాటు చేసిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి యూనియన్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా నుండి ఉద్యోగ ఉపాధ్యా యులు భారీగా తరలి వెళ్లడం జరిగింది . ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే cps విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం తీసుకుని వస్తానని చెప్పి అధికారం లోకి వచ్చి మూడు సంవత్సరాలు అయినప్పటికీ ఆ విషయాన్ని విస్మరించింది అని...అదే విషయాన్ని గుర్తు చేద్దామనే ఉద్దేశ్యంతో లక్ష మంది ఉద్యోగులతో చలో హైదరాబాద్ కార్య క్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.cps రద్దుచేసే వరకు ఈ పోరాటం ఆగేది లేదు అని తెలిపారు

వివిధ మార్గాల ద్వారా జిల్లా నుండి 3000 మంది ఉపాధ్యాయ ఉద్యోగులు చలో హైదరాబాద్ కి వెళ్తున్నట్లు తెలిపారు .

ఈ కార్యక్రమలో జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి అందుగుల విజయ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి శాగంటి రోహిణి, జిల్లా మహిళా కార్యదర్శి సుచరిత, జిల్లా మహిళా కార్యదర్శి రేణుక,INTUC జిల్లా అధ్యక్షుడు భిక్షం,నాయకులు సోమనాథ్, గురిజ మహేష్,హేమంత్ , శ్రీనివాస్, సంపత్ ,శైలజ, జ్యోతి, శాంతమ్మ లు పాల్గొన్నారు

## డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**మధిర, ఆగస్టు 23, వుదయం ప్రతినిధి:**





మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జి వెంకటే శ్వర్లు అధ్యక్షతన హాస్టల్ విద్యార్థులకు సైబర్ నేరాలు, డ్రగ్స్ వాడటం వలన కలిగే దుష్ప్రభా వాలు, ఫోక్సో చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతి థిగా టౌన్ ఎస్ఐ కిషోర్ కుమార్ పాల్గొన్నారు.అతిథులుగా ఏఎస్పిడిఓ మధిర డివిజన్ అధికారి ఏ.గోపీచంద్ నాయక్ ,జూని యర్ కాలేజీ లెక్చరర్ కొండలరావు పాల్గొన్నారు.ఎస్సై కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఫోక్సో చట్టం పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని, ఫోక్సో చట్టం విధివిధానాలను వివరించారు. డ్రగ్స్ వాడటం వలన కలిగే నష్టాలను వివరించారు. డ్రగ్స్ వాడటం వలన జీవితాలు నాశనం అవుతా యని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరి గిపోయాయని సైబర్ నేరాలు విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. హాస్టల్ వసతులు ఉపయోగించు కుని విద్యార్థులు బాగా చదువుకోవాలని, భవి ష్యత్తులో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో జి వెంకటేశ్వర్లు హాస్టల్ వార్డెన్ విద్యార్థులు చదువుకుంటే ఉన్న తమైన ఉద్యోగాలు వస్తాయని తెలియజేసి నారు. విద్యార్థులు మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

- ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి
- భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ

**భద్రాచలం, 23/8/26 వుదయం ప్రతినిధి**



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపేందుకు నిర్వ హిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల డివిజన్ స్థాయి అధికారులు తప్పనిస రిగా సకాలంలో హాజరు కావాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అధికారులను ఆదే శించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు బాధ్యతగా స్వీకరించి, వాటిపై వెంటనే విచారణ జరిపి నిబంధనల మేరకు తగిన చర్యలు తీసుకోవా లని సూచించారు.

ఆగస్టు 24వ తేదీ సోమవారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు సబ్ కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని వెల్లడిం చారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకునే విధంగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

**ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదుల స్వీకరణ**

ప్రజలు తమకు సంబంధించిన సమస్య లను లిఖితపూర్వకంగా ఫిర్యాదు రూపంలో ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని సబ్ కలెక్టర్ సూచించారు. వ్యక్తిగత సమస్య లతో పాటు గ్రామాలు, మండలాలు, పట్టణ ప్రాంతాలకు సంబంధించిన ప్రజా సమస్య లను కూడా అధికారుల దృష్టికి తీసుకురావ చ్చని తెలిపారు. ఫిర్యాదులో సమస్యకు సంబం ధించిన పూర్తి వివరాలను స్పష్టంగా పొందుప రచడంతో పాటు అవసరమైన ఆధారాలను జతచేయాలని సూచించారు.

ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు ప్రజావాణి కార్యక్ర మాన్ని ఒక అవకాశంగా భావించాలని, సంబంధిత శాఖల అధికారులను నేరుగా కలిసి తమ సమస్యలను వివరించాలని కోరారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదు లను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి దరఖాస్తును పరిశీలించి, పరిష్కారానికి తీసుకున్న చర్యలను నమోదు చేసుకునేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

**అన్ని శాఖల అధికారులు హాజరు కావాలి**

ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల డివిజన్ అధికారులు సకాలంలో హాజరు కావాలని సబ్ కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు వివిధ సమస్యలపై ఫిర్యాదులు అందజేసే సమయంలో సంబంధిత శాఖాధికారులు అక్కడే అందుబాటులో ఉంటే సమస్య స్వరూపాన్ని వెంటనే తెలుసుకుని తగిన పరిష్కార మార్గాలను సూచించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అధికారులు తమ శాఖలకు సంబంధించిన సమస్యలపై పూర్తి అవగాహనతో ప్రజావాణికి హాజరు కావాలని సూచించారు. ఫిర్యాదులు తమ పరిధిలో పరి ష్కరించగలిగినవైతే వెంటనే చర్యలు చేపట్టా లని, ఇతర ఉన్నతాధికారుల పరిధిలో ఉన్న సమస్యలైతే సంబంధిత అధికారులకు నివేదించి పరిష్కారానికి చర్యలు తీసుకోవా లని ఆదేశించారు.

**ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

ప్రజావాణికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతతో స్వీకరించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ తెలిపారు. కేవలం ఫిర్యాదులను స్వీకరించ డంతో సరిపెట్టకుండా, వాటి పరిష్కారంలో పురోగతిని కూడా పరిశీలించాలని అధికారు లకు సూచించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాల యాల చుట్టూ తిరగకుండా, తమ సమస్యలను ప్రజావాణి ద్వారా అధికారుల దృష్టికి తీసుకు వచ్చే అవకాశం కల్పించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సానుకూల దృక్పథంతో పరిశీలించి, అర్హత కలిగిన సమస్యలకు నిబం ధనల ప్రకారం పరిష్కారం చూపేలా అధికా రులు కృషి చేయాలని అన్నారు.

**డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకో వాలి**

భద్రాచలం డివిజన్ పరిధిలోని ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ కోరారు. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వచ్చేందుకు ప్రజలు నిర్దేశిత సమయంలో సబ్ కలెక్టర్ కార్యాలయానికి హాజరై లిఖితపూర్వక ఫిర్యాదులు సమర్పించాలని సూచించారు. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడంలో అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ అందుబా టులో ఉంటుందని, ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా అధికారుల దృష్టికి తీసుకురావా లని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ మరోసారి స్పష్టం చేశారు.

## విశ్వకర్మ యోజనతో పేదలకు బాసట

**బిజేపి మండల ఉపాధ్యక్షుడు నల్పరాజు యాదగిరి**

**చండూరు, ఆగస్టు 23(వుదయం):**



ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన 'విశ్వ కర్మ యోజన' పథకం పేదలకు, ఆర్థికంగా వెనుకబడిన కులాలకు ఎంతో మేలు చేస్తుందని చండూర్ మండల బీజేపీ ఉపాధ్య క్షుడు నల్పరాజు యాదగిరి తెలిపారు. మండ లంలోని బంగారిగడ్డ గ్రామంలో రజకులు, తాపీ మేస్త్రీలు, ఎరుకల, టైలర్లు, వడ్డెర, నాయి బ్రాహ్మణ తదితర వృత్తుల వారు ఈ పథకానికి పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. ఈ పథకం కింద లబ్ధిదారులకు ఏడు రోజుల ఉచిత శిక్షణ అందించడంతో పాటు రోజుకు రూ.400 రవాణా ఛార్జీలు, ఉచిత భోజన వసతి కల్పిస్తున్నారని చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ₹15,000 విలువైన ఆధునిక పనిముట్ల కిట్లు, కుట్టు మిషన్లు, వాషింగ్ మిషన్లు, టాపి పనిముట్లు, వడ్రంగి కిట్లను కేంద్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నల్పరాజు సత్తయ్య, నల్పరాజు రమేష్, నల్పరాజు కవిత, నల్పరాజు బాలకోటి, భూతరాజు శ్రీశైలం, పల్లె వెంకటేశం, కొండ్రెడ్డి వెంకన్న, నల్పరాజు మహేష్, పల్లపు రాజు, సుంకరి యాదగిరి తది తరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ: రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి



**సూర్యాపేట, ఆగస్టు 22 (వుదయం ప్రతినిధి):** తెలంగాణ సంస్కృతి సాంప్రదా యాలకు ప్రతీక బోనాల ఉత్సవమని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 24వ వార్డులో కొలువై ఉన్న శ్రీ ఎరుకల నాంచారమ్మ బోనాల ఉత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో పండుగ లకు ఎంతో ప్రాధాన్యం ఉందని, ముఖ్యంగా బోనాల పండుగను ప్రజలంతా భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగో పాల్, కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్మాధి, 24వ వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్, 7వ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్, దైద కృష్ణ, రాచూరి శ్రీను, మొగిలి రాములు, మొగిలి లింగయ్య, నల్గొండ వెంకన్న, మొగిలి దశరథ, చర్లపల్లి వెంకన్న, వెలుగు రాములు, మొగిలి యాదగిరి, మొగిలి ఉప్పలయ్య, షేక్ నజీర్ తది తరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక శోభతో గీతా పారాయణం

**నాంపల్లి,ఆగస్టు23(వుదయం):**

నాంపల్లి మండల గీత భక్త బృందం ఆధ్వర్యంలో స్థానిక ప్రముఖ వ్యాపార వేత్త కర్నాటి జయప్రకాష్ ధర్మపత్ని భాగ్యమ్మ స్వగృహంలో గీతా పారాయ ణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు సామూహికంగా గీతా పారాయణం నిర్వహించి, ఆధ్యాత్మి క సందేశాలను స్మరించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమా నికి హాజరైన భక్తులను సన్మానిం చారు.ఈ సందర్భంగా గీతా భక్త బృందం సభ్యులు మాట్లాడుతూ, భగవ ద్గీత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ఆధ్యాత్మిక భావాలను పెంపొం దించేందుకు ఇటువంటి కార్యక్రమా లను నిరంతరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో గీతా భక్త బృందం సభ్యులు సంగెపు పరంధా ములు, కుక్కడం యాదయ్య, ఏరెడ్ల నర్సిరెడ్డి, శంకరప్ప, చెన్నయ్య, కర్నాటి శ్రీహరి తదితరులు, పాల్గొన్నారు.



## బుర్ర పరమయ్య సేవలు మరువలేనివి

**అనంతగిరి ఆగస్టు 23 వుదయం**

మండల పరిధిలోని వాయిలసింగ వరం గ్రామంలో ఇటీవల మరణించిన బుర్రా పరమయ్య దశ దిన కర్మ కార్యక్ర మంలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాసరెడ్డి వారి చిత్రపటానికిపూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.బుర్ర పరమయ్య మంచితనాన్ని వ్యక్తిత్వాన్ని కొనియా డారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు . తెల్లవల్లి సింగిల్ విండో చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు ,బుర్రా నరేష్, గ్రామ పెద్దలు కొల్లు సుబ్బారావు బుడిగె శ్రీకాంత్ పాల్గొన్నారు.



## బోనాల పండుగ

**సూర్యాపేట, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి):**

శ్రావణమాసాన్ని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 22వ వార్డు జువ్విచెట్టు బంగారు మైసమ్మ తల్లి బోనాల మహోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నూతన వస్త్రాలు ధరించి కొత్తకుండలో బోనం వండుకొని డప్పు చప్పుళ్ల మధ్య శోభాయాత్రగా అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పురుషులు మేకలు, కోళ్లను బలి ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. బి ఆర్ ఎస్ పార్టీ 22వ వార్డు ఇంచార్జి మోత్కూరి సందీప్ ఈ కార్యక్ర మంలో వార్డు సభ్యులతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణ మాసం సందర్భంగా అమ్మవారి బోనాల మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంద న్నారు. కార్యక్రమంలో వార్డు ప్రముఖు లు, ఆలయ కమిటీ సభ్యులు తిరందాస్ శ్రీనివాస్, పరెడ్డి ఉపేందర్, చెరుకు శ్రీనివాస్, దేశలగాని మనోహర్, అనంతుల వెంకన్న, వనమ వెంకన్న, పున్నయ్య, కృష్ణ, లక్ష్మి , దుర్గమ్మ తదిత రులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రవేశాలు సెప్టెంబర్ 9 చివరి గడువు

**ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి. ధర్మ నాయక్**

**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 23**

నల్లగొండ జిల్లా కేంద్రంలో విద్యను ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలనే లక్ష్యంతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధునిక అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులు, విద్యా విధానాలను అమలు చేస్తోం దని ఎడ్యుకేషన్ ఎక్స్‌టెన్షన్ సెంటర్ నోడల్ అధికారి డాక్టర్ బి. ధర్మ నాయక్ తెలిపారు. ఆదివారం నల్లగొండ రీజినల్ కేంద్రంలో అధ్యయన కేంద్రాల కౌన్సిలర్ల సమావేశం నిర్వ హించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో డాక్టర్ ధర్మ నాయక్ మాట్లాడారు.2026 విద్యా సంవత్సరానికి యూజీ, పీజీ, డిప్లొమా, సర్టిఫికెట్ తదితర కోర్సుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నాయని, అర్హులైన విద్యార్థులు సెప్టెంబర్ 9లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివిధ కారణాలతో రెగ్యులర్ విద్యను కొనసాగించలే కపోయిన వారికి ఓపెన్ యూనివర్సిటీ విద్య ఎంతో అనుకూలంగా ఉంటుందని తెలిపారు. ఓపెన్ అండ్ డిస్టెన్స్ లెర్నింగ్ విధానంలో విద్యార్థులు తమకు అనుకూలమైన సమయంలో, సొంత వేగంతో చదువుకునే అవకాశం ఉంటుందన్నారు.

యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ గంటా చక్రపాణి ఆధ్వర్యంలో మారుతున్న కాలానికి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు అను గుణంగా నూతన కోర్సులను రూపొందిస్తు న్నట్లు నూతన కోర్సుల ద్వారా ఉద్యోగ, స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చు కునే అవకాశం ఉంటుందన్నారు. యూజీ, పీజీ కోర్సులతో పాటు డిప్లొమా, సర్టిఫికెట్, నైపుణ్యాధారిత కోర్సులకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

సాంకేతికతను వినియోగించి విద్యను మరింత సులభతరం చేయడంతో పాటు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వివరించారు.

అదేవిదంగా టెలికాన్ఫరెన్స్ ద్వారా రిజిస్ట్రార్ ఎల్.వి.కె. రెడ్డి మాట్లాడుతూ ఓపెన్ యూనివర్సిటీలో విద్యను అభ్యసిస్తున్న వారికి చదువుతోపాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే, టీసిఎస్,ఐకాన్ రామానంద తీర్థ ఇన్‌స్టిట్యూట్, రాశి, వి-హాబ్ వంటి సంస్థలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు గుర్తు చేశారు.ప్రతి విద్యా సంవత్సరంలో నల్లగొండ జిల్లా నుంచి యూజీ, పీజీ అడ్మిషన్లు అత్యధి కంగా ఉంటాయని, ఈ ఏడాది కూడా అడ్మిష న్లలో నల్లగొండ జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో రీజినల్ కో-ఆర్డి నేటర్ డాక్టర్ అనిల్ బొజ్జ, మహిళ డిగ్రీ కళాశాల కో-ఆర్డినేటర్ రాజారామ్ అధ్యయన కేంద్రాల కౌన్సిలర్లు శ్రీకాంత్, మహేష్పాల్గొ న్నారు.

## కరెంట్ కాటుకు ఎద్దు బలి

- వేలాడుతున్న విద్యుత్ వైర్లే కారణం
- రైతుకు రూ. 90 వేల నష్టం.. కన్నీరు మున్నీరవుతున్న కుటుంబం
- పది రోజుల్లోనే రెండు ఘటనలు..
- అధికారుల తీవ్ర నిర్లక్ష్యం

**చండూరు,ఆగస్టు23(వుదయం):**



అధికారుల నిర్లక్ష్యం ఓ పేద రైతు కొంప ముంచింది. కంటికి రెప్పలా చూసుకుంటున్న ఎద్దు విద్యుత్ షాక్‌తో కళ్లముందే విగతజీవిగా పడిపోవడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. ఈ విషాదకర ఘటన చండూరు పుల్లయ్యకుంట చెరువు సమీపంలో చోటుచేసుకుంది.బాధితుడు, స్థానికుల కథ నం ప్రకారం... చెదురువెల్లి శ్రీనుకు చెందిన ఎద్దు పుల్లయ్యకుంట చెరువు సమీపంలో మేత మేస్తుండగా, ప్రమాదకరంగా కిందకు వేలా డుతున్న విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. వ్యవసాయ పనుల్లో ఎంతో ఆసరాగా నిలిచిన ఎద్దు చనిపోవడంతో తనకు దాదాపు రూ. 90 వేల ఆర్థిక నష్టం వాటిల్లిం దని రైతు శ్రీను బోరున విలపించాడు. ప్రభుత్వం, విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

**అధికారుల నిర్లక్ష్యంపై రైతుల ఆగ్రహం:**

చండూరు పరిధిలో పది రోజుల వ్యవధి లోనే ఇటువంటి రెండు విద్యుత్ ప్రమాదాలు సంభవించినా అధికారులు ఏమాత్రం పట్టిం చుకోవడం లేదని స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంఘటనా స్థలానికి సమీపంలోనే విద్యుత్ వైర్లు మనిషి ఎత్తులోనే అత్యంత ప్రమాదకరంగా వేలాడు తున్నాయని, అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు నిద్రమత్తు వీడి, వేలాడు తున్న వైర్లకు మరమ్మతులు చేపట్టి భవిష్య త్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## గురువు సేవలకు గొప్ప గుర్తింపు

**బ్రదర్ రాజశేఖర్ రెడ్డికి అరుదైన గౌరవం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 23 (వుదయం ప్రతినిధి)**




సెయింట్ జోసెఫ్ హైస్కూల్, రుద్రంపూర్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మకమైన డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఇగ్నైటెడ్ మైండ్ అవార్డు–2026ను అందుకు న్నారు. భారత్ ఎడ్యుకేషన్ సమ్మిట్–2026లో ఆయనకు ఈ పురస్కారం లభించింది. విద్యారంగంలో ఆయన చేస్తున్న విశేష సేవలు, అంకితభావం, విద్యార్థుల అభ్యున్నతికి అందిస్తున్న ప్రోత్సాహం, పాఠశాల అభివృద్ధిలో చూపుతున్న నాయకత్వ లక్షణాలను గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ హైస్కూల్ సిబ్బంది బ్రదర్ రాజశేఖర్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్టాత్మక పురస్కా రాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## పెండింగ్ మెస్ ఛార్జీలు విడుదల చేయాలి

**ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్**

**మధిర, ఆగస్టు 23, వుదయం ప్రతినిధి:** మధిరలోని బీసీ, ఎస్సీ సంక్షేమ హాస్టళ్లను ఏఐ ఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థు లతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మెస్ ఛార్జీలను వెంటనే విడుదల చేయాలని, హాస్టళ్లలో బెడ్లు, పరుపులు, టాయిలెట్లు, కిటి కీలకు జాలీలు వంటి మౌలిక వసతులు కల్పిం చాలని డిమాండ్ చేశారు. శిథిలావస్థలో ఉన్న హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలని, మధిర బీసీ బాలుర, బాలికల కళాశాల హాస్టళ్లకు రెగ్యులర్ వార్డెన్లను నియమించాలని కోరారు. సమస్యలు పరిష్కరించకపోతే ఏఐఎ స్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అశోక్, అక్బర్, జస్వంత్, శశివ ర్ధన్, సాయి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# చక్కని ఆరోగ్యం

## యోగా అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదు.. అనేక విధాలుగా దోహదం చేస్తుంది..

ఆధునిక జీవనశైలిలో ఒత్తిడి, ఆందోళనలు, నిరంతర పరుగుల మధ్య ప్రశాంతత కోసం చాలామంది యోగాను ఆశ్రయిస్తున్నారు. సాధారణంగా యోగాను శారీరక దృఢత్వం, వశ్యతను పెంచే వ్యాయామంగా భావించినప్పటికీ, దాని ప్రభావం అంతకంటే చాలా ఎక్కువగా ఉంటుంది. యోగా ప్రారంభిస్తాడు. యోగ శరీరంపై తిరిగి విశ్వాసాన్ని పెంపొందిస్తుంది. రోజువారీ జీవితంలో చాలామంది తమ శరీరాన్ని కేవలం పనులు చేయడానికి ఉపయోగించే సాధనంగా మాత్రమే భావిస్తారు. యోగా సాధన ద్వారా శరీరం అలసిపోయిందా, బలంగా ఉందా, విశ్రాంతి అవసరమా వంటి



శరీరాన్ని మాత్రమే కాకుండా మనసును, భావోద్వేగాలను, ఆత్మను కూడా సానుకూలంగా ప్రభావితం చేస్తుంది. క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం ద్వారా వ్యక్తిలో అంతర్గత ప్రశాంతత, ఆత్మపరిశీలన, భావోద్వేగ సమతుల్యత పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. యోగాలోని ముఖ్యమైన ప్రయోజనాల్లో ఒకటి వ్యక్తిని తనతో తాను గడపడం నేర్పించడం. నేటి కాలంలో చాలామంది మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, వివిధ రకాల శబ్దాల మధ్య జీవిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఎవరి ఆలోచనలను వారు గమనించే అవకాశం చాలా తక్కువగా ఉంటుంది. అయితే యోగా ఆసనాలను చేస్తున్న సంకేతాలను గమనించడం ప్రారంభిస్తారు. చిన్న చిన్న కదలికలకూ అర్థం ఉన్నట్లు అనిపిస్తుంది. దీంతో శరీరం వ్యతిరేకంగా కాకుండా కలిసి పనిచేస్తోందనే అవగాహన పెరుగుతుంది.

నిశ్శబ్దాన్ని, ప్రశాంతతను ఆస్వాదించడం కూడా యోగా నేర్పించే ముఖ్యమైన అంశం. ఎప్పుడూ కదలికలతో నిండిన జీవితంలో నిశ్శబ్దం చాలా మందికి అసౌకర్యంగా అనిపిస్తుంది. బయట ప్రశాంతంగా ఉన్నప్పటికీ మనసు మాత్రం నిరంతరం ఆలోచనలతో పరుగులు తీస్తూ ఉంటుంది. యోగా చిన్న చిన్న విరామాల ద్వారా ఈ నిశ్శబ్దాన్ని పరిచయం చేస్తుంది. ఒక ఆసనాన్ని కొద్దిసేపు



ప్పుడు శ్వాస, శరీర కదలికలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా వ్యక్తి తనను తాను మరింత లోతుగా అర్థం చేసుకునే అవకాశం పొందుతాడు. మొదట్లో ఇది అసౌకర్యంగా అనిపించినప్పటికీ, క్రమంగా ఆత్మపరిశీలన అలవాటుగా మారుతుంది. భావోద్వేగాల వల్ల కలిగే అంతర్గత ఒత్తిడిని తగ్గించడంలో కూడా యోగా సహాయపడుతుంది. చాలామంది తమ భావాలను అణచిపెడతారు లేదా పట్టించుకోరు. కానీ అవి శరీరంలోనే నిలిచిపోయి మానసిక ఒత్తిడికి కారణమవుతాయి. యోగా ఈ భావోద్వేగాలను బలవంతంగా బయటకు తీసుకురాదు. అయితే వాటిని గుర్తించి విడిచిపెట్టేందుకు అవసరమైన ప్రశాంత వాతావరణాన్ని కల్పిస్తుంది. దీని వల్ల గతంలో తీవ్రంగా స్పందించే పరిస్థితులపట్ల కూడా వ్యక్తి క్రమంగా సమతుల్యంగా స్పందించడం నిలబెట్టడం, శ్వాసపై దృష్టి పెట్టడం, కదలికల మధ్య విరామం తీసుకోవడం ద్వారా మనసు క్రమంగా ప్రశాంతతను స్వీకరించడం నేర్చుకుంటుంది. అలాగే యోగా జీవితాన్ని నియంత్రించాలనే తపన నుంచి అవగాహన వైపు దృష్టిని మళ్లిస్తుంది. సాధారణంగా మనుషులు పరిస్థితులను, ఫలితాలను, ఇతరులను తమ నియంత్రణలో ఉంచాలని ప్రయత్నిస్తుంటారు. అయితే యోగాలో ప్రతి ఆసనాన్ని పరిపూర్ణంగా చేయడం సాధ్యం కాదు. శరీరం ఎలా స్పందిస్తుందో గమనిస్తూ, అవసరమైతే సర్దుబాటు చేసుకుంటూ ముందుకు సాగాల్సి ఉంటుంది. ఈ అలవాటు క్రమంగా రోజువారీ జీవితంలో కూడా ప్రతిఫలిస్తుంది. వెంటనే స్పందించకుండా కాసేపు ఆలోచించడం, ప్రతి పరిస్థితిని పరిశీలించడం వంటి లక్షణాలు పెరుగుతాయి.

## పాదాల విషయంలో జాగ్రత్తగా..!

ఒక్కోసారి ఎంత జాగ్రత్తగా ఉన్నా.. పాదాలు నీటిలో నానుతూ ఉంటాయి. ఈ క్రమంలో – అవి ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశాలు ఎక్కువ. అయితే కొన్ని జాగ్రత్తలు పాటిస్తే.. వర్షాకాలంలో సైతం పాదాల అందాన్ని, ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవచ్చు అంటున్నారు నిపుణులు. మనం కాలిగోళ్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. లేదంటే వాటిలో మురికి చేరి దురద, ఇతర చర్మ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

వర్షాకాలంలో పాదాలను రోజూ స్క్రబ్ చేసుకోవడం మంచిది. దీనివల్ల పాదాలు పగలకుండా ఉంటాయి. ఇందుకోసం గోరువెచ్చని నీటిలో కొద్దిగా షాంపూ లేదా లిక్విడ్ సోప్ కలుపుకోవాలి. దీనిలో పాదాలను పది నిమిషాల పాటు ఉంచాలి. ఆ తర్వాత ఫుట్ స్క్రబ్‌తో శుభ్రం చేసుకోవాలి. అలాగే రోజూ ప్యూమిస్ స్టోన్‌ని



ఎన్ని చిట్కాలు పాటించినా పాదాల శుభ్రత విషయంలో జాగ్రత్తగా లేకపోతే ఇన్ఫెక్షన్లకు గురవ్వాల్సి వస్తుంది. అందుకే వర్షాకాలంలో బయట నుంచి తిరిగి రాగానే.. ప్రత్యేకించి నడిచి వచ్చే సందర్భాలలో పాదాలను లిక్విడ్ వాష్‌తో శుభ్రం చేసుకోవాలి. లేదంటే సబ్బును ఉపయోగించి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత పాదాలను బాగా పొడిగా తుడుచుకొని వేళ్ల మధ్యలో యాంటీ ఫంగల్ పౌడర్ చల్లుకోవాలి. అలాగే ఉపయోగించి పాదాలను శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ రాసుకోవాలి. దీనివల్ల మృతకణాలు తొలగిపోవడమే కాకుండా పాదాలకు రక్తప్రసరణ కూడా బాగా జరుగుతుంది. అయితే దీనికోసం నిపుణులు సూచించిన నాణ్యమైన ఉత్పత్తులను మాత్రమే వాడటం మంచిది.

పాదాలకు గాయాలు ఉన్నట్లయితే వాటి ద్వారా బ్యాక్టీరియా, రోగాలను కలిగించే ఇతర క్రిములు శరీరంలోకి సులభంగా ప్రవేశిస్తాయి. వర్షాకాలంలో ఈ బెడద మరీ ఎక్కువ. అందుకే పాదాలకు గాయాలవకుండా చూసుకోవాలి. ఒకవేళ గాయాలున్నట్లయితే తగిన జాగ్రత్తలు పాటించడం అవసరం అంటున్నారు నిపుణులు.

## నలభై దాటినా.. ఇమ్యూనిటీ తగ్గకుండా..!



మెనోపాజ్ వల్ల కావచ్చు.. జీవనశైలిలో మార్పుల వల్ల కావచ్చు.. ఇలా కారణమేదైనా నలభైల్లోకి అడుగుపెట్టిన మహిళలు వయసుతో పాటు ఉన్నట్లుండి బరువు పెరుగుతుంటారు. శరీరానికి సరైన వ్యాయామం లేకపోవడం, చక్కటి ఆహార నియమాలు పాటించకపోవడం వల్ల కూడా ఈ వయసులో వివిధ అనారోగ్యాలు చుట్టుముడతాయి. మరి, ఇలా జరగకుండా.. ఈ వయసులో రోగనిరోధక శక్తిని పెంచుకోవాలంటే కొన్ని ఆహార పదార్థాలు రోజువారీ మెనూలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు. మరి, అవేంటో తెలుసుకుందాం..

నలభై దాటాక బరువు అదుపులో ఉంచుకోవాలన్నా, రోగనిరోధక శక్తిని పెంచుకోవాలన్నా సబ్జా గింజలు మంచి ఆహారమంటున్నారు నిపుణులు. ఇందులో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. గ్లూటెన్ ఉండదు. యాంటీ ఆక్సిడెంట్లు, ఒమేగా–3 ఫ్యాటీ ఆమ్లాలు.. నిండి ఉన్న సబ్జా గింజలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇక ఈ గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉండడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. తద్వారా ఆహారపు కోరికలు అదుపులో ఉంటాయి. వీటిని నీటిలో నానబెట్టుకుని తీసుకోవాల్సి ఉంటుంది. లేకపోతే సలాడ్లు, స్మూతీలలో కలుపుకొని తీసుకున్నా ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు.

నారింజ, ద్రాక్ష, నిమ్మ.. వంటి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్, విటమిన్–సి తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీర బరువును అదుపులో ఉంచడమే కాకుండా రోగనిరోధక శక్తిని కూడా పెంపొందిస్తాయి. అంతేకాదు.. మెదడు పనితీరునూ మెరుగుపరుస్తాయి. గుండెకు రక్షణనిస్తాయి. అలాగే చర్మ ఆరోగ్యానికీ ఈ పోషకాలు ఎంతో మంచివంటున్నారు నిపుణులు.

మెనోపాజ్‌కు దగ్గరవుతోన్న మహిళల్లో ఐరన్, విటమిన్–డి స్థాయులు క్రమంగా తగ్గిపోతుంటాయి. ఇలాంటప్పుడు ఈ రెండు పోషకాలు పుష్కలంగా లభించే కోడిగుడ్లు తప్పనిసరిగా ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు నిపుణులు. వీటి వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుందంటున్నారు. అదేవిధంగా గుడ్లలోని ప్రొటీన్లు మెనోపాజ్ కారణంగా స్త్రీలలో పెరిగే చెడు కొవ్వును కరిగించడంలో సహకరిస్తాయంటున్నారు నిపుణులు.

## వాముతో ఉపశమనం..

ఈ రోజుల్లో చాలామంది అజీర్తి, దగ్గు.. వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చినా ట్యాబ్లెట్లతో తగ్గించుకుంటున్నారు. అయితే వీటిని తరచూ వాడడం వల్ల రోగనిరోధక శక్తి దెబ్బతింటుందంటున్నారు నిపుణులు. అయితే వంటింట్లో లభించే వాముతో ఇలాంటి చిన్న అనారోగ్యాల్ని దూరం చేసుకోవచ్చని సూచిస్తున్నారు. అదెలాగో



తెలుసుకుందాం రండి.. ఎసిడిటీతో బాధపడుతున్నారా? అయితే.. గిన్నెలో ఒక గ్లాసు నీళ్లు పోసి అందులో ఒక టీస్పూన్ వాము, ఒక టీస్పూన్ జీలకర్ర.. వేసి బాగా మరిగించాలి. ఎసిడిటీతో బాధపడుతున్నప్పుడు ఈ మిశ్రమాన్ని తాగితే సమస్య నుంచి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు నిపుణులు. గర్భం దాల్చిన మహిళలకు, పాలిచ్చే తల్లులకు వాము చాలా ఉపయోగపడుతుంది. గర్భిణులకు సాధారణంగా ఎదురయ్యే మలబద్ధకం, అజీర్తిని ఇది దూరం చేస్తుంది. అలాగే బాలింతల్లో పాల ఉత్పత్తిని పెంచుతుందంటున్నారు నిపుణులు. వాములో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్.. గుణాల వల్ల దగ్గు వంటి ఆరోగ్య సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుందట. అలాగే ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఆర్థ్రైటిస్ వల్ల ఏర్పడే నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తాయని చెబుతున్నారు. వాము నూనెను టూత్‌పేస్ట్, మౌత్ వాష్‌ల్లో వాడతారు. ఇది నోటిలోని బ్యాక్టీరియాతో పోరాడి నోటి నుంచి దుర్వాసన రాకుండా చేస్తుందంటున్నారు. అలాగే కొద్దిగా వామును నోట్లో వేసుకుని నమిలినా ఫలితం ఉంటుందని చెబుతున్నారు. నెలసరి సమయంలో కొంతమందికి కడుపునొప్పి రావడం సహజం. అలాంటి సమయంలో వేయించిన వామును పాలలో కలిపి, వేడి చేసుకుని తాగితే ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. వామును కూరలు, పకోడీలు, పరాటాలు, చపాతీలు.. మొదలైన ఆహార పదార్థాల తయారీలో వాడితే అటు రుచికి రుచి.. ఇటు ఆరోగ్యానికి ఆరోగ్యం సొంతం చేసుకోవచ్చట. వాము వేసి మరిగించిన నీటిని గోరువెచ్చగా అయ్యే దాకా పక్కన పెట్టాలి. ఆపై ఈ నీటితో పుక్కిలిస్తే పంటి నొప్పులు తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు నిపుణులు.

## జుట్టు తడిగా ఉండగానే నిద్రపోతే..!

కొందరు రాత్రి పూట తలస్నానం చేసి, జుట్టు తడిగా ఉండగానే నిద్రపోతుంటారు. అయితే దీనివల్ల సౌందర్యపరంగా పలు సమస్యలు తప్పవంటున్నారు నిపుణులు. ఇలా జరగక్కూడదంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమంటున్నారు. వీలు కుదుర్చుకొని ఉదయాన్నే తలస్నానం చేయడం మంచిది. తద్వారా రాత్రి పడుకునే సమయానికి కేశాలు సహజసిద్ధంగా ఆరిపోతాయి. కాబట్టి హెయిర్ డ్రయర్స్ ఉపయోగించే అవసరం ఉండదు. తద్వారా జుట్టు డ్యామేజ్ కాకుండానూ కాపాడుకోవచ్చు. తలస్నానం చేశాక కాటన్ టీ–షర్ట్ లేదంటే కాటన్ టవల్‌తో జుట్టును పొడిగా తుడుచుకోవాలి. కాటన్ వస్త్రం వెంట్రుకల్లోని తేమను సులభంగా పీల్చేసుకుంటుంది. తద్వారా జుట్టు త్వరగా ఆరిపోతుంది. వెంట్రుకలు దృఢత్వాన్ని కోల్పోకూడదంటే తలస్నానం చేశాక కండిషనర్ రాసుకోవడం మర్చిపోవద్దంటున్నారు నిపుణులు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో పడుకునే ముందే తలస్నానం చేయాల్సి వస్తే సిల్క్ దిండు కవర్‌ను ఉపయోగించమంటున్నారు నిపుణులు. తద్వారా దిండుకు, వెంట్రుకలకు మధ్య రాపిడి తక్కువగా జరిగి జుట్టు డ్యామేజ్ కాకుండా కొంతవరకు రక్షించుకోవచ్చంటున్నారు. రాత్రుళ్లు జుట్టు ఆరబెట్టుకునే సమయం లేని వారు తక్కువ వేడితో బ్లో–డ్రయర్స్ ఉపయోగించి వెంట్రుకల్ని ఆరబెట్టుకుంటే జుట్టు మరీ ఎక్కువగా డ్యామేజ్ కాకుండా జాగ్రత్తపడచ్చని చెబుతున్నారు నిపుణులు. దిండు కవర్లను ఎప్పటికప్పుడు మార్చడం వల్ల కూడా వాటిపై చేరిన బ్యాక్టీరియా ఫంగస్‌ల నుంచి కురుళ్లను, ముఖ చర్మాన్ని కాపాడుకోవచ్చంటున్నారు నిపుణులు.



## సౌందర్య సంరక్షణకూ 'టీ'..!



కొంత మంది తమ రోజును బ్లాక్ లేదా గ్రీన్‌టీతో ప్రారంభిస్తారు. కానీ అదే టీని మన సౌందర్య సంరక్షణ కోసం ఉపయోగించుకోవచ్చంటున్నారు నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం..

చర్మం పొడిబారినప్పుడు నిర్జీవంగా కనిపిస్తుంటుంది. ఇలాంటప్పుడు చల్లని గ్రీన్‌టీతో ముఖం కడుక్కోవాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై మురికి తొలగిపోయి, చర్మం పొడిబారే సమస్య కూడా తగ్గుతుందంటున్నారు. అలాగే చర్మం తాజాగా కనిపిస్తుందని చెబుతున్నారు.

వాడేసిన టీ–బ్యాగులను కాసేపు ఫ్రిజ్‌లో ఉంచి వాటిని కాసేపు కళ్లపై పెట్టుకొని చూడండి. ఇలా చేయడం వల్ల కళ్ల వాపు, అలసట తగ్గుతుందట. తలస్నానం చేసే ముందు బ్లాక్ టీని తలంతా రాసుకోవాలి. పది, పదిహేను నిమిషాల తర్వాత షాంపూతో కడిగేసుకోవాలి. ఇలా తరచూ చేయడం వల్ల జుట్టు ఆరోగ్యం మెరుగుపడుతుందని చెబుతున్నారు నిపుణులు. వ్యాక్సింగ్ చేసుకున్నప్పుడు కొన్నిసార్లు చర్మం ఎర్రగా కందిపోయి దురదగా అనిపించొచ్చు. సమస్య ఉన్నచోట చల్లని టీ–బ్యాగుల్ని కాసేపు ఉంచడం వల్ల ఉపశమనంగా అనిపిస్తుందట. కొందరిలో పాదాలకు ఎక్కువ చెమట పట్టడం వల్ల వాటి నుంచి దుర్వాసన వస్తుంటుంది. ఇలాంటివారు పెద్ద గిన్నెడు నీళ్లలో రెండు కప్పుల గ్రీన్‌టీ డికాక్షన్ వేసి బాగా వేడి చేయాలి. ఆ నీటిని టబ్బులో పోసి పాదాల్ని కాసేపు అందులో ఉంచాలి. ఇలా చేయడం వల్ల చెమట సమస్యతో పాటు పాదాల పగుళ్లు తగ్గే అవకాశం ఉందంటున్నారు నిపుణులు.

## అంటువ్యాధుల పట్ల పెరుగుతున్న ఆందోళనలు..

ఈ ఏడాది వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి దేశంలో పలు చోట్ల అంటువ్యాధులపై ఆందోళనలు మళ్లీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా షిగెల్లా ఇన్ఫెక్షన్ కేసులు గణనీయంగా పెరగడం, అలాగే నిపా వైరస్, వెస్ట్ నైల్ ఫీవర్ కేసులపై కేంద్ర ఆరోగ్య శాఖ నిఘా కొనసాగుతుండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ మూడు వ్యాధులు వేర్వేరు మార్గాల్లో వ్యాపించినప్పటికీ, కొన్ని సందర్భాల్లో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీసే అవకాశం ఉండటంతో జాగ్రత్తలు తప్పనిసరి అని చెబుతున్నారు. వర్షాకాలంలో వరదలు, నీటి కాలుష్యం, అధిక తేమ, దోమల పెరుగుదల, పారిశుద్ధ్య సమస్యలు వంటి కారణాల వల్ల అంటువ్యాధుల వ్యాప్తికి అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి. అందువల్ల ఈ సీజన్‌లో నీటి ద్వారా, ఆహారం ద్వారా, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు ఎక్కువగా కనిపిస్తాయని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. ఇటీవలి వారాల్లో కేరళలోని వయనాడ్ జిల్లాలో పాఠశాలలకు సంబంధించిన షిగెల్లా వ్యాప్తి ఘటనలు నమోదయ్యాయి. షిగెల్లా అనేది పేగులను ప్రభావితం చేసే బ్యాక్టీరియా సంక్రమణ. కలుషితమైన నీరు, ఆహారం లేదా చేతుల ద్వారా ఇది సులభంగా వ్యాపిస్తుంది. చాలా తక్కువ మోతాదులో బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించినా వ్యాధి సోకే ప్రమాదం ఉంటుంది. ఈగల ద్వారా కూడా ఆహారంపై బ్యాక్టీరియా చేరే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. షిగెల్లా ఇన్ఫెక్షన్ లక్షణాల్లో తరచూ విరేచనాలు, కడుపునొప్పి, కడుపులో మురికలు, జ్వరం, వికారం, మలంలో రక్తం కనిపించడం వంటివి ఉంటాయి. ముఖ్యంగా రక్తంతో కూడిన విరేచనాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు. స్వయంగా మందులు వేసుకుని విరేచనాలను ఆపే



ప్రయత్నం చేయడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు.

ఇక నిపా వైరస్ విషయానికి వస్తే, కేరళలో 2018 నుంచి పలు మార్లు ఈ వైరస్ కేసులు నమోదవుతున్నాయి. తాజా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉంది. ఈ వైరస్ ప్రధానంగా ఫ్రూట్ బ్యాట్స్ నుంచి మనుషులకు వ్యాపిస్తుంది. కలుషితమైన పండ్లు, సోకిన జంతువులు లేదా కొన్ని సందర్భాల్లో బాధిత వ్యక్తులతో సన్నిహిత సంబంధాల ద్వారా కూడా వ్యాప్తి చెందుతుంది. నిపా వైరస్ ప్రారంభ లక్షణాలు సాధారణ వైరల్ జ్వరంలా కనిపిస్తాయి. జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, అలసట, బలహీనత వంటి సమస్యలు మొదట కనిపిస్తాయి. అయితే కొంతమందిలో శ్వాసకోశ ఇబ్బందులు, మెదడు సంబంధిత సమస్యలు వేగంగా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. అందువల్ల ప్రభావిత ప్రాంతాల్లో లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

వెస్ట్ నైల్ ఫీవర్ కూడా ఇటీవల కేరళలో ఆందోళన కలిగిస్తున్న మరో వైరల్ వ్యాధి. ఇది దోమ కాట్ల ద్వారా వ్యాపిస్తుంది. ఈ వైరస్ సోకిన వారిలో 70 నుంచి 80 శాతం మందికి ఎలాంటి లక్షణాలు కనిపించవు. అయితే కొందరిలో జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, అలసట, చర్మంపై దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తాయి. అత్యంత అరుదుగా వృద్ధులు లేదా రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారిలో మెదడు, నాడీ వ్యవస్థపై ప్రభావం చూపే తీవ్రమైన సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఈ మూడు వ్యాధుల నుంచి రక్షణ పొందేందుకు కొన్ని సాధారణ జాగ్రత్తలు చాలా కీలకం. చేతులను సబ్బుతో తరచూ శుభ్రంగా కడుక్కోవడం, శుద్ధి చేసిన నీటినే తాగడం, తాజాగా తయారుచేసిన ఆహారాన్ని మాత్రమే తీసుకోవడం, ఆహారాన్ని మూతపెట్టి ఉంచడం, దోమల కాట్ల నుంచి రక్షణ కోసం రిపెలెంట్లు ఉపయోగించడం, పూర్తి దుస్తులు ధరించడం వంటి చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

జ్వరం లేదా జీర్ణాశయ సమస్యలను సాధారణ సీజనల్ ఇబ్బందులుగా నిర్లక్ష్యం చేయకుండా అవసరమైనప్పుడు వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యమని నిపుణులు పేర్కొంటున్నారు. భయపడాల్సిన అవసరం లేకపోయినా, అవగాహనతోపాటు పరిశుభ్రత, సురక్షితమైన ఆహారం, దోమల నియంత్రణ, సకాలంలో వైద్య చికిత్స తీసుకోవడం ద్వారా ఈ వ్యాధుల వల్ల కలిగే తీవ్రమైన సమస్యలను చాలా వరకు నివారించవచ్చని చెబుతున్నారు. వాతావరణ మార్పులు, పట్టణీకరణ, జనసాంద్రత పెరుగుదల వంటి కారణాలతో కొత్త అంటువ్యాధుల ప్రమాదం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజల్లో అవగాహన, ఆరోగ్య శాఖ నిఘా, సకాలంలో చికిత్స అందుబాటులో ఉండటం అత్యంత అవసరమని ప్రజారోగ్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## ఆహార కంపెనీలకు 150 నోటీసులు: ఎఫ్ఎస్ఎస్ఏఐ

ఆహార ఉత్పత్తులపై తప్పుడు సమాచారం, నిబంధనలకు విరుద్ధంగా లేబులింగ్, తప్పుదోవ పట్టించే ప్రకటనలు ఇస్తున్న ఆహార కంపెనీలకు 150కి పైగా నోటీసులు జారీ చేసినట్లు భారత ఆహార నియంత్రణ సంస్థ ఎఫ్ఎస్ఎస్ఏఐ వెల్లడించింది. నోటీసులు అందుకున్న కంపెనీల్లో నెస్లే ఇండియా, పెప్సికో, కోకకోలా ఇండియా, అబాట్ ఇండియా, మాండెలెజ్ ఇండియా, ఫెర్రెరో ఇండియా, డానోన్ ఇండియా, కెన్‌వ్యూ ఉన్నాయి. ఎనర్జీ డ్రింక్స్ తయారీ సంస్థలు రెడ్‌బుల్ ఇండియా, మాన్‌స్టర్ ఎనర్జీ, హెల్ ఎనర్జీ, ఆల్కహాలిక్ పానీయాల సంస్థలు డియాజియో, పెర్నాడ్ రికార్డ్‌లకు కూడా నోటీసులు వచ్చాయి.

# హోదాకు, జీతానికి పొంతనే లేదు..




తాము చేస్తున్న ఉద్యోగ హోదాలకు, అందుకుంటున్న జీతభత్యాలకు మధ్య పొంతన ఉండటం లేదని ఎక్కువ మంది వృత్తి నిపుణులు భావిస్తున్నట్లు ఒక నివేదిక తెలిపింది. ఇది కార్యాలయాల్లో గుర్తింపు, ప్రతిఫలాల మధ్య పెరుగుతున్న అంతరాన్ని సూచిస్తోందని పేర్కొంది. దేశవ్యాప్తంగా ఈ ఏడాది మే, జూన్‌లో 1,211 కంపెనీలు, 2,533 మంది ఉద్యోగుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా పై నివేదికను ఇండీడ్ రూపొందించింది. దీని ప్రకారం...

ఉద్యోగ హోదా తమ జీతభత్యాలను ప్రతిబింబించడం లేదని ప్రతి 10 మంది వృత్తి నిపుణుల్లో ఆరుగురు వెల్లడించారు. అన్ని రంగాల్లోనూ వినడానికి బాగా ఉండే ఉద్యోగ హోదాలు సర్వసాధారణం అయ్యాయని 80 శాతం మంది తెలిపారు. తమ సహోద్యోగులు జీతంలో తగిన పెరుగుదల లేకుండా మరింత సీనియర్ హోదాలను పొందడాన్ని వాళ్లు గమనించినట్లు నివేదిక తెలిపింది. గత రెండేళ్లలో హోదాలో మార్పు పొందిన ప్రతి ముగ్గురు ఉద్యోగుల్లో దాదాపు ఒకరు జీతంలో ఎలాంటి పెరుగుదల లేదని లేదా 5 శాతం కంటే తక్కువ పెరుగుదల మాత్రమే ఉందని చెప్పారు. ఇతర కంపెనీల్లో కొత్త ఉద్యోగ అవకాశాన్ని పరిశీలిస్తున్నప్పుడు, మెరుగైన హోదా కంటే ఎక్కువ జీతాన్నే ఎంచుకుంటామని 52 శాతం మంది చెప్పారు. హోదాలు ఎంత గొప్పగా ఉన్నప్పటికీ.. జీతభత్యాలే కెరీర్ విలువను నిర్వచిస్తున్నాయనే విషయాన్ని ఇది తెలియజేస్తోంది. అయితే వృత్తినిపుణులు హోదాలను పూర్తిగా తోసిపుచ్చకపోవడం ఆశ్చర్యకర విషయం. ఎందుకంటే 70 శాతం మంది తమ హోదా భవిష్యత్ కెరీర్ అవకాశాలను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని విశ్వసిస్తుండగా.. దాదాపు 73 శాతం మంది ఒక బలమైన హోదా తమను నియమించుకోవాలని అనుకునే కంపెనీలు తమను చూసే విధానాన్ని మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు. తమ హోదా ఉద్యోగ సంతృప్తిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని దాదాపు 57 శాతం మంది చెప్పారని నివేదిక పేర్కొంది. ఉద్యోగులు హోదాలకు విలువ ఇస్తూనే ఉన్నారని.. కానీ వాటికి తగినట్లుగా జీతభత్యాలు, కెరీర్ పురోగతి తోడవ్వాలని ఆశిస్తున్నారని తెలిపింది. తమ సంస్థ ప్రతిభావంతులను ఆకర్షించడానికి లేదా అట్టేపెట్టుకోవడానికి సీనియర్ హోదాలను లేదా ఉన్నతమైన ఉద్యోగ హోదాలను ఉపయోగిస్తుందని 57 శాతం కంపెనీలు తెలిపాయి. హోదాలను ప్రతిభను ఆకర్షించే ఒక వ్యూహాత్మక సాధనంగా ఎక్కువగా ఉపయోగిస్తున్నారని చెప్పడానికి ఇది ఒక సూచన. ముఖ్యంగా వేతన బడ్జెట్ పరిమితంగా ఉన్న పరిస్థితుల్లో ఇవి మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని నివేదిక తెలిపింది.




## చైనాలో 30 లక్షల టెస్లా కార్లు వెనక్కి




కార్ల డోర్ హ్యాండిల్స్‌కు సంబంధించిన భద్రతా సమస్యల కారణంగా విద్యుత్ కార్ల దిగ్గజం టెస్లా, ఇతర చైనీస్ విద్యుత్ కార్ల కంపెనీలు చైనాలో 40 లక్షలకు పైగా వాహనాలను వెనక్కి పిలుపిస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. టెస్లా ఒక్కటే 29.8 లక్షల కార్లను రీకాల్ చేస్తోంది. ఇందులో మోడల్ 3, మోడల్ వై, మోడల్ ఎక్స్, మోడల్ ఎస్ కార్లు ఉన్నాయి. షియామీ 3.90 లక్షల కార్లను, లీప్ మోటార్ 3.70 లక్షల కార్లను, గిలీ, ఎక్స్‌పెంగ్‌లు ఎంపిక చేసిన ఈవీ మోడళ్లను రీకాల్ చేస్తున్నాయి. టెస్లా సహా పలు కొత్త కార్లలో బాడీకి సమానంగా ఉండే ఎలక్ట్రానిక్ హిడెల్ లేదా ఫ్లష్ డోర్ హ్యాండిల్స్‌ను ఉపయోగిస్తున్నారు. తీవ్రమైన రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు, కార్లలోని ఎలక్ట్రికల్ సిస్టమ్ విఫలమైతే.. ఈ డోర్ హ్యాండిల్స్ సరిగ్గా పనిచేయక లోపల ఉన్న ప్రయాణికులు బయటకు రాలేకపోవడం లేదా బయట ఉన్న రెస్క్యూ సిబ్బంది తలుపులు తెరిచి వారిని కాపాడలేకపోవడం వంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్య తీవ్రతను తగ్గించేందుకు టెస్లా వాహనాలకు ప్రత్యేక సాఫ్ట్‌వేర్ అప్‌డేట్‌లను అందించనుంది. 2027 నుంచి కార్లలో హిడెన్ కార్ డోర్ హ్యాండిల్స్‌ను పూర్తిగా నిషేధించనున్నట్లు చైనా అధికారులు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నిషేధం అమలుకు ముందే పాత మోడళ్లలో సేఫ్టీ అప్‌గ్రేడ్ కోసమే ఈ భారీ రీకాల్ చేపట్టారు.

## అమెరికాతో టిక్‌టాక్ రూ.3,800 కోట్ల సెటిల్‌మెంట్




ప్రముఖ సోషల్ మీడియా వీడియో ప్లాట్‌ఫామ్ టిక్‌టాక్, అమెరికా న్యాయశాఖతో సెటిల్‌మెంట్ కుదుర్చుకుంది. పిల్లల ఆన్‌లైన్ ప్రైవసీ చట్టాలను ఉల్లంఘించిందంటూ 2024లో దాఖలైన దావాను ముగించేందుకు 400 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.3,800 కోట్లు) చెల్లింపు ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం ప్రకారం టిక్‌టాక్ తక్షణమే 300 మిలియన్ డాలర్లు చెల్లించనుంది. రెండో విడతగా టిక్‌టాక్ పూర్వ సంస్థ అయిన మ్యూజికల్.ఎల్‌వై పై గతంలో ఉన్న కన్సెంట్ డిక్రీ రద్దయిన తర్వాత మిగిలిన 100 మిలియన్ డాలర్లు చెల్లిస్తుంది. 'అమెరికాలో పిల్లలు, తల్లిదండ్రులకు ఈ సెటిల్‌మెంట్ గొప్ప విజయం. ఆన్‌లైన్‌లో పిల్లల భద్రతను కాపాడటం, వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించే సంస్థలు చట్టపరమైన బాధ్యతలను నెరవేర్చేలా చూడటమే మా ప్రాధాన్యత' అని అమెరికా అసోసియేట్ అటార్నీ జనరల్ స్టాన్లీ ఇ.ఉడ్‌వర్డ్ జూనియర్ పేర్కొన్నారు. అమెరికాలో చిల్డ్రన్స్ ఆన్‌లైన్ ప్రైవసీ ప్రొటెక్షన్ యాక్ట్ నిబంధనల ప్రకారం.. 13 ఏళ్లలోపు పిల్లల వ్యక్తిగత వివరాలను సేకరించే ముందు తల్లిదండ్రుల అనుమతి తీసుకోవడం తప్పనిసరి. టిక్‌టాక్, దాని చైనా మాతృసంస్థ బైట్‌డ్యాన్స్ సరైన సమ్మతి లేకుండా 13 ఏళ్లలోపు పిల్లల సమాచారాన్ని సేకరించాయని ఆరోపణలు వచ్చాయి. తల్లిదండ్రులు తమ పిల్లల ఖాతాలను డిలీట్ చేయాలని కోరినప్పటికీ వాటిని తొలగించకుండా కొనసాగించారని దావాలో పేర్కొన్నారు.

# ఇంధన భద్రతకు కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్‌లు




దేశంలో ఎల్‌పీజీ సరఫరా వ్యవస్థను కేంద్రం బలోపేతం చేస్తోంది. ఇందులో భాగంగా కొత్త ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ విస్తరణకు తాజాగా పచ్చజెండా ఊపింది. రూ.7,000 కోట్లతో సుమారు 1,800 కిలోమీటర్ల మేర 3 కొత్త పైప్‌లైన్‌లను నిర్మించేందుకు సిద్ధమైంది. ఇందుకు పెట్రోలియం, సహజ వాయువు నియంత్రణ బోర్డు (పీఎన్‌జీఆర్‌బీ) ఆమోదం తెలిపింది. గెయిల్ ఇండియా ఈ పైప్‌లైన్‌ల నిర్మాణ బాధ్యతలను చేపట్టనుంది. తెలంగాణతో పాటు మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, కర్ణాటక, గోవా రాష్ట్రాల మీదుగా ఈ ప్రాజెక్టులను కేంద్రం నిర్మించనుంది. తెలంగాణ నుంచి మహారాష్ట్ర వరకు..: తెలంగాణలోని చర్లపల్లి నుంచి మహారాష్ట్రలోని నాగ్‌పూర్ (556 కి.మీ.), ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఝాన్సీ నుంచి ఉత్తరాఖండ్‌లోని సితార్‌గంజ్ (611 కి.మీ.), మహారాష్ట్రలోని షిక్రాపూర్ నుంచి గోవా, కర్ణాటకలోని హుబ్లీ (663 కి.మీ.) వరకు ఈ ఎల్‌పీజీ పైప్‌లైన్‌లను విస్తరించనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే మన దేశంలోని ఎల్‌పీజీ పైప్‌లైన్ నెట్‌వర్క్ 7,700 కిలోమీటర్ల నుంచి 9,500 కిలోమీటర్లకు చేరుతుంది. ఈ ప్రాజెక్టుతో లాజిస్టిక్స్ వ్యయాలు, ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రమాదాలు కూడా తగ్గనున్నాయని కేంద్రం వెల్లడించింది. మారిషస్‌తో భారత్ ఇంధన భాగస్వామ్యం: భారత్, మారిషస్‌లు అయిదేళ్ల ఒప్పందంతో తమ ఇంధన భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం, మారిషస్‌కు అవసరమైన పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనం (ఏటీఎఫ్)ను ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) పూర్తిగా సరఫరా చేయనుంది. దీంతో హిందూ మహాసముద్రంలో కీలక ఇంధన భద్రతా భాగస్వామిగా భారత్ పాత్ర మరింత బలోపేతం కానుంది.




## రిటైర్మెంట్ ప్రకటించిన కర్ణ్ శర్మ



భారత సీనియర్ లెగ్ స్పిన్నర్ కర్ణ్ శర్మ అంతర్జాతీయ, భారత దేశవాళీ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్ల క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. 38 ఏళ్ల కర్ణ్ శర్మ భారత్ తరఫున ఒక టెస్టు మ్యాచ్, రెండు వన్డేలు, ఒక టీ20 ఆడాడు. ప్రస్తుతం యూపీ టీ20 లీగ్‌లో కాన్పూర్ సూపర్‌స్టార్స్‌కు ఆడుతున్న ఇతను.. ఆగస్టు 25న మీరట్ మావెరిక్స్‌తో ఆడే మ్యాచ్ తనకు చివరిదని పేర్కొన్నాడు. రిటైర్మెంట్ తర్వాత కోచింగ్, క్రికెట్‌కు సంబంధించిన ఇతర బాధ్యతలు చేపట్టడానికి అందుబాటులో ఉంటానన్నాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపాడు. కర్ణ్ శర్మకు అంతర్జాతీయ కెరీర్‌లో పెద్దగా అవకాశాలు రాకపోయినప్పటికీ ఐపీఎల్‌లో మంచి బౌలర్‌గా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ టోర్నీలో 90 మ్యాచ్‌లు ఆడి 83 వికెట్లు పడగొట్టాడు. అంతేకాదు మూడు వేర్వేరు జట్లతో వరుసగా మూడు ఐపీఎల్ టైటిళ్లను గెల్చుకున్న తొలి ఆటగాడిగా నిలిచాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ (2016), ముంబయి ఇండియన్స్ (2017), చెన్నై సూపర్ కింగ్స్ (2018) తరఫున ఐపీఎల్ టైటిళ్లను ముద్దాడాడు.

## దేవదత్ పడిక్కల్ (117) ఔట్.. భారత్ నాలుగో వికెట్

టీమ్‌ఇండియా 281 పరుగుల వద్ద నాలుగో వికెట్ కోల్పోయింది. వన్‌డౌన్ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (117; 193 బంతుల్లో) ఔటయ్యాడు. కేశర నువాంత బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. 77 ఓవర్లకు భారత్ స్కోరు 287/4. ధ్రువ్ జురెల్ (5), రవీంద్ర జడేజా (36) క్రీజులో ఉన్నారు. శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో భారత బ్యాటర్ దేవదత్ పడిక్కల్ (100; 168 బంతుల్లో) సెంచరీ బాదాడు. లంకతో తొలి టెస్టులోనూ పడిక్కల్ శతకం బాదిన సంగతి తెలిసిందే. 70 ఓవర్లకు భారత్ స్కోరు 259/3. రవీంద్ర జడేజా (30) పరుగులతో ఉన్నాడు. ఈ జోడీ ఇప్పటివరకు అర్ధ శతక భాగస్వామ్యం నెలకొల్పింది.

120 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఈ క్రమంలోనే తొలి రోజు ఆటలో టీ విరామం ప్రకటించారు. ప్రస్తుతం భారత్ స్కోరు 187/3. దేవదత్ పడిక్కల్ (63)తోపాటు రిషభ్ పంత్ క్రీజులో ఉన్నారు. శ్రీలంక, భారత్ మధ్య రెండో టెస్టులో తొలి రోజు ఆట కొనసాగుతోంది. ప్రస్తుతం రెండో సెషన్ జరుగుతుండగా భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ 99 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. గిల్ ఇప్పటివరకు ఆరు ఫోర్లు బాదాడు. 50 ఓవర్లకు టీమ్‌ఇండియా స్కోరు 184/2. దేవదత్ పడిక్కల్ (61), గిల్ (50) పరుగులతో ఉన్నారు. భారత ఆటగాడు దేవదత్ పడిక్కల్ (53★) హాఫ్ సెంచరీ సాధించాడు. తొలి టెస్టులో సెంచరీ బాదిన అతడు.. తన ఫామ్‌ను కొనసాగిస్తూ రాణిస్తున్నాడు. ప్రస్తుతం భారత్ స్కోరు 43 ఓవర్లకు 159/2. మరోవైపు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (40★) కూడా దూకుడుగా కొనసాగిస్తున్నాడు. భారత ఇన్నింగ్స్ నెమ్మదిగా పుంజుకొంటోంది. ఆరంభంలో ఆచితూచి ఆడిన దేవదత్ పడిక్కల్ (23★), శుభ్‌మన్ గిల్ (33★) క్రమంగా వేగం పెంచారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు అర్ధశతక భాగస్వామ్యం (55) నిర్మించారు. ప్రస్తుతం భారత్ స్కోరు 35 ఓవర్లకు 120/2. శ్రీలంక బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేస్తున్నారు. దీంతో భారత బ్యాటర్లు ఎలాంటి రిస్క్ తీసుకోకుండా ఆడుతున్నారు. లంచ్ బ్రేక్ తర్వాత ఐదు ఓవర్ల ఆట జరిగింది. ప్రస్తుతం భారత్ స్కోరు 30 ఓవర్లకు 105/2. శుభ్‌మన్ గిల్ (23★), దేవదత్ పడిక్కల్ (18★) మూడో వికెట్‌కు ఇప్పటికి 39 పరుగులు జోడించారు. రెండో టెస్టు తొలి రోజు మొదటి సెషన్ ఆట ముగిసింది. లంచ్ బ్రేక్ సమయానికి భారత్ స్కోరు 25 ఓవర్లకు 88/2. క్రీజ్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (11★), దేవదత్ పడిక్కల్ (13★) ఉన్నారు. అంతకుముందు ఓపెనర్లు యశస్వి జైస్వాల్ (45), కేఎల్ రాహుల్ (18) పెవిలియన్‌కు చేరారు. శ్రీలంక బౌలర్లు అసిత, లాహిరు చెరో వికెట్ తీశారు. యశస్వి జైస్వాల్ – అసిత ఫెర్నాండో మధ్య స్వల్ప వాగ్వాదం చోటు చేసుకుంది. అయితే, సహచరులు కలగజేసుకొని వెంటనే పరిస్థితిని చక్కదిద్దారు. తన బౌలింగ్‌లో ఔటై పెవిలియన్‌కు వెళ్తోన్న యశస్వి జైస్వాల్ (45)పై అసిత ఫెర్నాండో ఏదో వ్యాఖ్యలు చేశాడు.



భారత బ్యాటర్ రిషభ్ పంత్ (3) రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. లాహిరు కుమార బౌలింగ్‌లో (57.1 ఓవర్) షాట్ ఆడే ప్రయత్నంలో పంత్ ముంజేతికి గాయమైంది. ఫిజియో వచ్చి చికిత్స అందించినా నొప్పి ఎక్కువగా ఉండటంతో పంత్ మైదానాన్ని వీడాడు. రవీంద్ర జడేజా క్రీజులో వచ్చాడు. 58 ఓవర్లకు భారత్ స్కోరు 208/3. జడేజా (1), పడిక్కల్ (78) క్రీజులో ఉన్నారు. తొలి రోజు ఆటలో మూడో సెషన్ మొదలైంది. ఈ సెషన్ ప్రారంభమైన తర్వాత ఆరు ఓవర్లు జరగ్గా భారత్ 20 పరుగులు చేసింది. 57 ఓవర్లకు స్కోరు 207/3. దేవదత్ పడిక్కల్ (78), రిషభ్ పంత్ (3) పరుగులతో ఉన్నారు. శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో భారత్ మూడో వికెట్ కోల్పోయింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (50; 108 బంతుల్లో) పెవిలియన్ చేరాడు. అసిత ఫెర్నాండో వేసిన 52 ఓవర్‌లో నిరోషన్ డిక్వెల్లాకు క్యాచ్ ఇచ్చాడు. దీంతో పడిక్కల్, గిల్

## ప్రతీకారం తీర్చుకున్న ఆసీస్

గాయపడిన సింహంలా ఆస్ట్రేలియా ప్రత్యర్థిపై విరుచుకుపడింది. సొంతగడ్డపై జరిగిన ఘోర అవమానానికి ప్రతీకారం తీర్చుకుంది. తమతో వ్యవహారం ఆషామాషీగా ఉండదని మరోసారి నిరూపించింది. తొలి టెస్టులో సంచలన విజయం నమోదు చేసిన బంగ్లాదేశ్‌కు అసలైన సవాల్ ఎలా ఉంటుందో రుచి చూపించింది. రెండో మ్యాచ్‌లో ఏకంగా ఇన్నింగ్స్ తేడాతో బంగ్లాను మట్టికరిపించింది. స్వల్ప స్కోర్లు నమోదైన ఈ మ్యాచ్ కేవలం రెండో రోజు సెకండ్ సెషన్ తొలి ఓవర్‌లోనే ముగియడం గమనార్హం. బౌలర్లు ప్రభావం చూపించిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఆధిపత్యం ప్రదర్శించింది. తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాను 64 పరుగులకే ఆలౌట్ చేసిన ఆసీస్.. రెండో ఇన్నింగ్స్‌లోనూ పదునైన బౌలింగ్‌తో 95 పరుగులకే కుప్పకూల్చింది. స్టార్క్ మరోసారి విజృంభించి బంగ్లా పతనంలో కీలక పాత్ర పోషించాడు. అంతకుముందు మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 210 పరుగులు చేసింది. దీంతో బంగ్లాపై ఇన్నింగ్స్ 51 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. రెండు టెస్టుల సిరీస్‌ను 1–1తో సమం చేసింది. ఈ మ్యాచ్‌లో స్టార్క్ మొత్తం 10 వికెట్లు పడగొట్టాడు. కమిన్స్ ఆరు వికెట్లు తీశాడు. నాథన్ లయన్ 3, జోష్ హేజిల్‌వుడ్ ఒక వికెట్ పడగొట్టారు.



ఓవర్‌నైట్ 165/8 స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు కామెరూన్ గ్రీన్ (67), నాథన్ లయన్ (32★) విలువైన పరుగులు జోడించారు. తొమ్మిదో వికెట్‌కు 38 పరుగులు రాబట్టారు. గ్రీన్ ఔటైనా సరే.. జోష్ హేజిల్‌వుడ్‌తో (6) కలిసి లయన్ పదో వికెట్‌కు 24 పరుగుల భాగస్వామ్యం నిర్మించాడు. బంగ్లా బౌలర్లలో షోరిఫుల్ (7/48) ప్రభావం చూపించాడు. తస్కిన్, తైజుల్ ఇస్లామ్, మెహిదీ తలో వికెట్ తీశారు.

## వారిని రిలీజ్ చేసేందుకు అంగీకరించని గిల్ - గంభీర్!



దులీప్ ట్రోఫీ ఇవాళ్టి నుంచే మొదలుకానుంది. మరోవైపు శ్రీలంక – భారత్ జట్ల మధ్య టెస్టు కూడా సిద్ధమైంది. తొలి మ్యాచ్‌లో ఘన విజయం సాధించిన టీమ్‌ఇండియా సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయాలని చూస్తోంది. విన్నింగ్ కాంబినేషన్‌ని మార్చే అవకాశం దాదాపు లేనట్లే. ఈ క్రమంలో రిజర్వ్ ప్లేయర్లను రిలీజ్ చేస్తే దులీప్ ట్రోఫీలో ఆడేందుకు అవకాశం ఉంటుంది. కానీ, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ – కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మాత్రం అందుకు అంగీకరించలేదని సమాచారం. దీంతో శ్రీలంక పర్యటన ముగిసేవరకూ జట్టుతోపాటే రిజర్వ్ ప్లేయర్లూ ఉంటారు. పరిస్థితులు ఎప్పుడు ఎలా ఉంటాయో తెలియదు. తొలి టెస్టులో శ్రీలంక బ్యాటర్ చండిమాల్ గాయపడటంతో అతడికి బదులు సూరియాబండారా కంకషన్ సబ్‌స్టిట్యూట్‌గా వచ్చాడు. ఇదే పరిస్థితి టీమ్‌ఇండియాకూ వస్తే.. అప్పుడు సరైన ప్రత్యామ్నాయాలు లేకపోతే ఇబ్బంది అనేది మేనేజ్‌మెంట్ ఆలోచన. తొలి టెస్టులో గుర్నూర్ బ్రార్, అకిబ్ నబీకి ఛాన్స్ రాలేదు. రెండో మ్యాచ్‌లోనూ ఆడించే అవకాశం తక్కువే. వీరిద్దరూ దులీప్ ట్రోఫీ కోసం ప్రకటించిన నార్త్ జోన్ జట్టులో ఉన్నారు. తొలి రౌండ్ మ్యాచ్‌లకు మాత్రం అందుబాటులో ఉండరు. అయితే, దులీప్ ట్రోఫీ(Duleep Trophy)లో అందరి దృష్టి వైభవ్ సూర్యవంశీపైనే ఉంది. ఇందులో నాణ్యమైన ప్రదర్శన చేస్తే ఆస్ట్రేలియా Aతో ఆడే అవకాశం దక్కనుంది.

## ఆసీస్‌దే అగ్రస్థానం.. భారత్‌కు ప్రయోజనం

బంగ్లాదేశ్‌పై భారీ విక్టరీ సాధించిన ఆస్ట్రేలియా ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ పాయింట్ల పట్టికలోనూ అదరగొట్టేసింది. తన అగ్రస్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ పర్సంటేజీని పెంచుకుంది. ఈ మ్యాచ్ ముందు వరకూ ఆసీస్ ఖాతాలో 84 పాయింట్లు.. 77.78 శాతం ఉండేది. విజయం అనంతరం 96 పాయింట్లకు చేరుకుంది. పర్సంటేజీ కూడా 80 శాతం అయింది. మరోవైపు దారుణమైన పరాభవం చవిచూసిన బంగ్లాదేశ్ 66.67 శాతం నుంచి 55.56 శాతానికి పడిపోయింది. ప్రస్తుతం బంగ్లా ఖాతాలో 40 పాయింట్లు ఉన్నాయి. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో (WTC 2025–27) భారత్ 53.33 శాతంతో ఐదో స్థానంలో ఉంది. అంటే, బంగ్లా కంటే పర్సంటేజీ కాస్త మాత్రమే తక్కువ. ఇప్పుడు శ్రీలంకతో టీమ్‌ఇండియా రెండో టెస్టు ఆడుతోంది. ఇందులో గెలిస్తే నాలుగో ప్లేస్‌కు చేరుకొనేందుకు అవకాశం ఉంది. అలాగే న్యూజిలాండ్ (72.22 శాతం)కు చేరువగా రావచ్చు. డబ్ల్యూటీసీ ఫైనల్‌లో అడుగుపెట్టాలని భావిస్తోన్న భారత్‌కు బంగ్లా పరాజయం కలిసొచ్చింది. ఇక లంకను ఓడిస్తే ముందుకు రావడం ఖాయం.



# 'టాక్సిక్' ప్రీరిలీజ్ ఈవెంట్

దయం సినిమా: రాకింగ్ స్టార్ యశ్ మోస్ట్ ఎవైటెడ్ ూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'. గీతు హన్‌దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం లో నయన ర, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, మా ఖురేషి కీలక పాత్రల్లో నటించారు. కేవీఎన్ ప్రొడక్షన్స్,




న్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించారు. గ్లిష్, కన్నడ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కిన ఈ చిత్రం ందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్బింగ్ వెర్షన్స్‌లో రిలీజ్ కానుంది. ఆగస్టు 26, 2026న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా మేకర్స్ హైదరాబాద్ లో గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో రాకింగ్ స్టార్ యశ్ మాట్లాడుతూ: అందరికీ నమస్కారం. 'కేజీఎఫ్' తర్వాత మీకు థాంక్స్ చెప్పడానికి కూడా నేను ఇక్కడికి రాలేదు. పనిలో నిమగ్నమైపోయాను. ఈ సందర్భంగా తెలుగు ప్రేక్షకులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నిజాయితీ, సంకల్పంతో పని చేస్తే ప్రేక్షకులు ఎవరినైనా సపోర్ట్ చేస్తారని మీరు నిరూపించారు. సినిమాకు సరిహద్దులు లేవు. భాషను, సరిహద్దులను మించి మానవత్వం ఉంది, ప్రేమ ఉంది, నిజాయితీ ఉంది అని మీరు చూపించారు. అలాగే కర్ణాటకలో కూడా మేము తెలుగు ప్రజలను సినిమాలని ఎంతగానో ఇష్టపదతాం. మన ఇండియన్ సినిమా ప్రపంచ స్థాయిలో నిలబడాలి. మనందరం కలిసి ఇండియన్ సినిమాను గ్లోబల్ సినిమాలో ఒక ప్రత్యేక స్థానంలో నిలబెట్టాలి.

## వుదయం సినిమా

MOVIE TIME!

# 'జాంబీ రెడ్డి 2 నెక్స్ట్ లెవెల్' - టైటిల్ గ్లింప్స్ రిలీజ్



**వుదయం సినిమా:** 'హనుమాన్', 'మిరాయ్' వంటి రెండు సంచలనాత్మక బ్లాక్‌బస్టర్లను అందించిన సూపర్ హీరో తేజ సజ్జ మరోసారి జాంబీ ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారు. తేజ సజ్జా పుట్టినరోజు సందర్భంగా 'జాంబీ రెడ్డి' ఫ్రాంచైజీలో రెండో భాగాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'జాంబీ రెడ్డి'తో తెలుగు సినిమాకు జాంబీ జానర్‌ను పరిచయం చేసిన దర్శకుడు ప్రశాంత్ వర్మ ఈ సీక్వెల్‌కు క్రియేటర్‌గా వ్యవహరిస్తుండగా, సుపర్ణ్ ఎస్. వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.'హక్', 'రానా నాయుడు', 'ది ఫ్యామిలీ మ్యాన్ 2' వంటి ఓటీటీ ప్రాజెక్టులతో గుర్తింపు తెచ్చుకున్న సుపర్ణ్ ఎస్. వర్మ.. ఈ చిత్రాన్ని మరింత ఇంటెన్స్‌గా తెరకెక్కించబోతున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్, కృతి ప్రసాద్ భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. తేజ సజ్జా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్‌లో 'మిరాయ్' తర్వాత వస్తున్న చిత్రమిది. రియల్ స్టార్ ఉపేంద్ర కీలక పాత్రలో నటిస్తుండగా, బాలీవుడ్నటి షనాయా కపూర్ ఈ సినిమాతో తెలుగు తెరకు పరిచ యం అవుతున్నారు. మేకర్స్ విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ zస్కేల్ ఎలా ఉండబోతుందో చూపించింది.

# 'ఇరుముడి' ప్రెస్‌మీట్

**వుదయం సినిమా:** మాస్ మహారాజా రవితేజ హార్ట్ విన్నింగ్ బ్లాక్‌బస్టర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వంలో, మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం ఆగస్టు 21న విడుదలై



అద్భుతమైన రెస్పాన్స్‌తో, రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌తో ఘన విజయాన్ని అందుకుని సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ చెన్నైలో హార్ట్ విన్నింగ్ బ్లాక్‌బస్టర్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ప్రెస్‌మీట్ లో మాస్ మహారాజా రవితేజ మాట్లాడుతూ.. నాకు తమిళ్ సినిమాతో చాలా అనుబంధం ఉంది. నటుడిగా సినిమా పరిశ్రమలో నా ప్రయాణం ఇక్కడి నుంచే మొదలైంది. ముందుగా టెక్నీషియన్స్ అందరికీ థాంక్స్ చెప్పాలి. ప్రొడక్షన్ డిజైనర్ సురేష్, డీఓపీ విష్ణు, మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ అద్భుతమైన వర్క్ ఇచ్చారు. ఈ సినిమా థియేటర్లలో అద్భుతమైన రెస్పాన్స్ అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. క్లైమాక్స్‌లో జీవీ ప్రకాష్ ఇచ్చిన మ్యూజిక్ ప్రతి ఒక్కరినీ కదిలిస్తుంది. ఇది హార్ట్ విన్నింగ్ బ్లాక్‌బస్టర్. నక్షత్ర ఫ్యూచర్‌లో ఇంకా పెద్ద స్టార్ అవుతుంది. తనకి చాలా బ్రైట్ ఫ్యూచర్ ఉంటుంది. ప్రియా చాలా సహజంగా నటించింది. మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నేను మైత్రి మూవీ మేకర్స్‌తో తమిళ్‌లో 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమా చేశాను. అది చాలా పెద్ద విజయం సాధించింది. డైరెక్టర్ గారు 'ఇరుముడి' కథ చెప్పగానే కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందని నమ్మకం కలిగింది. ఇది ఒక పాత్ బ్రేకింగ్ సినిమా అవుతుందని చెప్పాను.దర్శకుడు శివ నిర్వాణ మాట్లాడుతూ.. తమిళ్ సినిమాలు అంటే నాకు చాలా ఇష్టం. మణిరత్నం గారు, భారతీ రాజా గారు, శంకర్ గారు సినిమా లన్నీ చూస్తూ పెరిగాను. డైరెక్టర్ అయిన తర్వాత నా సినిమా కూడా తమిళ్‌లో ఆడాలని కోరుకున్నాను. ఖుషి సినిమా నాకు చాలా మంచి గుర్తింపును తీసుకొచ్చింది. ప్రియా భవాని శంకర్ మాట్లాడుతూ.. నాకు సపోర్ట్ చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ కథ విన్నప్పుడే చాలా అద్భుతంగా అనిపించింది.

నక్షత్ర మాట్లాడుతూ.. 'ఇరుముడి' నాకు చాలా స్పెషల్ ఫిల్మ్. ఈ సినిమాలో భాగమవడం చాలా ఆనందంగా ఉంది. మాస్ మహారాజా మా నాన్న రవితేజ గారికి, అలాగే ఈ సినిమాలో మా అమ్మగా నటించిన ప్రియా మేడమ్ గారికి థాంక్యూ నన్ను ఈ పాత్రలో ఎంపిక చేసిన డైరెక్టర్‌కి థాంక్యూ. సినిమాలో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు.

# సెప్టెంబర్ 3న గ్రాండ్ రిలీజ్ "రోమాంచకం"




**వుదయం సినిమా:** బ్లాక్ బస్టర్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా సమర్పణలో భద్రకాళీ పిక్చర్స్ బ్యానర్ నిర్మిస్తున్న సినిమా "రోమాంచకం". సుమంత్ ప్రభాస్, అనంతిక సనిల్ కుమార్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ప్రణయ్ రెడ్డి వంగా నిర్మిస్తున్నారు. నూతన దర్శకుడు వేణుగోపాల్ రెడ్డి రూపొందిస్తున్నారు. ప్రేమ, హాస్యం, ఉత్కంఠ కలగలిపిన ఇంట్రెస్టింగ్ యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ గా ప్రేక్షకుల్ని ఉర్రూతలూగించేందుకు ఈ సినిమా సెప్టెంబర్ 3న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఏషియన్ సినిమాస్ ద్వారా ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్ ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకలో రిలీజ్ చేస్తున్నారు. ఈ రోజు ఈ చిత్ర ప్రెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించారు. డిస్ట్రిబ్యూటర్, ప్రొడ్యూసర్ సునీల్ నారంగ్ మాట్లాడుతూ – "రోమాంచకం" సక్సెస్ పై మాకు పూర్తి నమ్మకం ఉంది. ఈ సినిమా డెఫనెట్ గా హిట్ అవుతుంది. ఆ సక్సెస్ మీట్ లో ఈ సినిమా గురించి మాట్లాడుతాను. అన్నారు.నటి కీర్తన మాట్లాడుతూ – ఈ చిత్రంలో నటించే అవకాశం కల్పించిన డైరెక్టర్ వేణుగోపాల్ గారికి థ్యాంక్స్. నా స్నేహితులతో కలిసి ఈ చిత్రంలో నటించడం సంతోషంగా ఉంది. ఈ సినిమాలో నటించడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఇలాంటి మరిన్ని మూవీస్ నాకు రావాలని కోరుకుంటున్నా. అన్నారు.ప్రొడక్షన్ డిజైనర్ ఖుషి మాట్లాడుతూ – సినిమా మీద ప్యాషన్ ఉన్న టీమ్ ఈ చిత్రానికి వర్క్ చేసింది. ఆ టీమ్ తో కలిసి పనిచేయడం ఇన్స్ పైర్ చేసింది.

# 'రంభ ఊర్వశి మేనక' నుంచి సాంగ్



దయం సినిమా: కామెడీ సినిమాలతో ప్రేక్షకుల్లో త్యేక గుర్తింపు తెచ్చుకున్న అల్లరి నరేష్ మరోసారి కు బాగా కలిసొచ్చిన జానర్‌లో సందడి యబోతున్నారు. ఆయన హీరోగా స్తున్న ఫాంటసీ కామెడీ ంటర్‌టైనర్ 'రంభ ర్వశి మేనక'.

చంద్ర మోహన్ చింతాడ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్, హాస్య మూవీస్ బ్యానర్లపై రాజేష్ దండా, నిమ్మకాయల ప్రసాద్ నిర్మిస్తున్నారు.ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, చార్ట్‌బస్టర్‌గా నిలిచిన 'నా కంటి మీద కనులే', టీజర్ సినిమా పై అంచనాలు పెంచాయి. తాజాగా బ్యాడ్ టైం బ్యాండ్ బాజా సాంగ్ రిలీజ్ చేశారు. 'బ్యాడ్ టైం బ్యాండ్ బాజా' పేరుకు తగ్గట్టుగానే పాట ఆద్యంతం ఫుల్ ఎనర్జీ, ఫన్‌తో సాగుతుంది. హీరో జీవితంలో ఎదురయ్యే బ్యాడ్ టైమ్‌ను కామెడీగా ప్రజెంట్ చేస్తూ, క్యాచీ ట్యూన్‌తో పాటను ఆసక్తికరంగా తీర్చిదిద్దారు.చైతన్ భరద్వాజ్ కంపోజ్ చేసిన ఎనర్జిటిక్ ట్యూన్‌కు రామ్ మిరియాల తన ప్రత్యేకమైన వాయిస్‌తో మరింత జోష్ తీసుకొచ్చారు.భాస్కరభట్ల రవికుమార్ అందించిన లిరిక్స్ పాటలోని కామెడీ, ఫన్ ఎలిమెంట్‌ను మరింత ఎలివేట్


# "పనసపల్లి ఫ్యాన్స్ అసోసియేషన్" సినిమా ఫస్ట్ సింగిల్



**వుదయం సినిమా:** 'విరూపాక్ష' ఫేమ్ డైరెక్టర్ కార్తీక్ దండు సోదరుడు వివేక్ దండు హీరోగా పరిచయమవుతున్న సినిమా "పనసపల్లి ఫ్యాన్స్ అసోసియేషన్". ఈ చిత్రంలో సంగీర్తన విపిన్ హీరోయిన్ గా నటిస్తోంది. సప్తగిరి ఒక ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని క్యాండిడ్ ఫిలింస్ బ్యానర్ పై ప్రొడక్షన్ నెం.1 గా ప్రొడ్యూసర్ వివేకానంద్ వర్మ నిర్మిస్తున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ పీరియాడిక్ ఎంటర్ టైనర్ గా ఈ మూవీని దర్శకుడు సి.హెచ్. రవికిషోర్ రూపొందిస్తున్నారు. ఇటీవలే రిలీజ్ చేసిన ఈ సినిమా మోషన్ పోస్టర్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది. ఈ నెల 22న మెగాస్టార్ చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఆయనకు ట్రిబ్యూట్ గా "పనసపల్లి ఫ్యాన్స్ అసోసియేషన్" సినిమా మేకర్స్ తమ సినిమా ఫస్ట్ సింగిల్ 'మెగా సాంగ్' రిలీజ్ చేశారు. ఈ చిత్రంలో హీరో వివేక్ దండు మెగా కామ్రేడ్స్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పనసపల్లి రాజు పాత్రలో కనిపించనున్నారు.

# 'సంబరాల ఏటిగట్టు' నుంచి అర్జున్ గా డాలీ ధనంజయ్ స్పెషల్ పోస్టర్

**వుదయం సినిమా:** మెగా సుప్రీం హీరో సాయి దుర్గ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ పాన్-ఇండియా చిత్రం సంబరాల ఏటిగట్టు(SYG) షూటింగ్ మొత్తం విజయవంతంగా పూర్తయింది. నూతన దర్శకుడు రోహిత్ కేపీ దర్శకత్వంలో, ప్రతిష్టాత్మక మ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ ి, చైతన్య రెడ్డి నిర్మించిన ఈ అత్యంత ప్రతిష్టాత్మైన యాక్షన్ డ్రామా, ప్రస్తుతం పోస్ట్-ప్రొడక్షన్ కను వేగంగా పూర్తి చేసుకుంటోంది.'అసుర గమన' గ్లింప్స్, మిగతా ప్రమోషనల్ కంటెంట్ వచ్చిన అద్భుతమైన స్పందనతో ఈ చిత్రం ఇప్పకే భారీ అంచనాలను రేకెత్తించింది. ఈ చిత్రం ట్యాలెంటెడ్ యాక్టర్ డాలీ ధనంజయ్ కీలక త్ర పోషిస్తున్నారు. ధనంజయ్ పుట్టినరోజు ందర్భంగా అర్జున్ పాత్రలో ఆయన్ని పరిచయం స్తూ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేస్తూ త్రబృందం శుభాకాంక్షలు తెలిపింది.'అర్జున్'గా ంజయ్ లుక్ ఆసక్తిని రేకెత్తిస్తోంది.



# 'ప్రేమనే ఊరిలో' టీజర్ లాంచ్

**వుదయం సినిమా:** మహారత్న ప్రొడక్షన్స్, ఎస్‌కే పిక్చర్స్, వనిల్లా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్లపై చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'ప్రేమనే ఊరిలో'. ఈ సినిమాకి మనోజ్ కుమార్ కథ, కథనం, దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీరామ్, రమిక శివ, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తాజాగా ఈ మూవీ టీజర్‌ను తణికెళ్ల భరణి విడుదల చేశారు. ఈ మేరకుతణికెళ్ల భరణి మాట్లాడుతూ .. 'సురేష్ కొండేటి సామాన్య జర్నలిస్ట్ నుంచి పత్రికాధినేతగా ఎదగడం మామూలు విషయం కాదు. 'సంతోషం' అనే పేరులోనే ఓ పాజిటివిటీ ఉంది. 'ప్రేమనే ఊరిలో' చిత్రంతో తండ్రి గొప్పదనం చక్కగా చూపించారని పిస్తోంది. నేను గతంలో చెప్పిన నాన్న మీద కవిత ఎంతగానో ప్రాచుర్యం పొందింది. తండ్రే తల్లిలా పెంచిన కథతో 'ప్రేమనే ఊరిలో' సినిమాని తీశారు. ప్రేమతో దేన్నైనా సాధించగలం. అలాంటి ప్రేమతో తీసిన ఈ చిత్రాన్ని అందరూ చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను' అని అన్నారు. నిర్మాత చందు శ్రీనివాస్ మాట్లాడుతూ .. 'మంచి సినిమా ఇవ్వాలనే ఉద్దేశంతోనే 'ప్రేమనే ఊరిలో' సినిమాని తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నాం. మా టీజర్‌ను విడుదల చేసిన తణికెళ్ల భరణి గారికి థాంక్స్' అని అన్నారు.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at Sri Rama Avadutha Offset, 9-2-57, Mayuri Centre, Khammam - 507001 and Published from H. No. 10-6-77, Mamillagudem, Khammam - 507001, Telangana.
Editor : Sirikonda Maria, RNI No. APTEL/2013/53008. E-mail : voodayam2007@gmail.com, Cell : 9247698676.